సాహిత్య గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

గుంటూరు : fb.com/vaartha Digital


Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-12-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 306 పేజీలు: 12 వెల: 8.00

# శాంతి భద్రతలపై రాజీలేదు

## అమరావతి నిర్మాణం ముందుగానే పూర్తి

### పాఠశాలల్లో పేరెంట్, టీచర్ మీట్ సక్సెస్: సీఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.లా అండ్ ఆర్డర్‌కు భంగం కలిగించే వారెవ్వరైనా సహించేది లేదన్నారు.మాజీ సీఎం జగన్ మాటల్లో దేవుడంటే కుడా లెక్కలేని తనం, చులకన భావం వ్యక్తం కావడం దుర్మార్గమన్నారు. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్‌టీచర్ మీట్‌పైనా శనివారం ఇష్టాగోష్టి(చిట్‌చాట్)గా సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేశ్ చిన్నతనంలో పేరెంట్ టీచర్ మీటింగ్‌కి బిజీగా ఉండటం వల్ల వెళ్లలేకపోయాననే ఫీలింగ్ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రమంతటా నిన్న ఈ కార్యక్రమం ఘనంగా జరగటం చూసి లోకేశ్ విద్యార్థి దశను గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. పవన్ కల్యాణ్, మంత్రులు, కూటమి నేతలంతా కార్యక్రమంలో అన్ని చోట్లా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాల వల్ల ఎన్నో మార్పులు తీసుకురాగలుగుతున్నామని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధి నేటి అక్కడ పాలకులు గుర్తిస్తున్నారని తెలిపారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోందని చెప్పారు. ఏపీలో విధ్వంసాన్ని అధిగమించి వికాసం దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం అనుకున్నదానికన్నా ముందే పూర్తవుతుందన్నారు.ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగాను ఉన్నాయన్నారు.జగన్ చేతగాని తనానికి నిదర్శమన్నారు, పరకామణి అంశంలో ఆయన దిగజారి మాట్లాడుతున్నారన్నారు.శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయి. జగన్‌కు దేవుడన్నా ఆలయాల పవిత్రత అన్నా లెక్కలేదని చంద్రబాబు మండిపడ్డారు. బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందాం అని చూసిన వ్యక్తి జగన్ అన్నారు. తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం ఘోరం అన్నారు. దొంగతనాన్ని కూడా తప్పు కాదు అని చెప్పే వాళ్లను ఏమనాలి? అని ప్రశ్నించారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా? అని నిలదీశారు. నేరస్థులను వెనకేసుకొస్తాను అంటూ సమాజానికి ఏం చెప్తున్నారని ప్రశ్నించారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుందన్నారు. సున్నిత అంశాలను కూడా సెటిల్ చేశామని తేలిగ్గా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటన్నారు. పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల్లో తీవ్ర ఆవేదన కనిపిస్తోందని విమర్శించారు. ప్రాంతాలు,

>>2



# సంక్షోభంలోనే ఇండిగో

## 48 గంటల్లోగా ప్రయాణికులకు రిఫండ్ చేయాలని ఆదేశాలు

## తాజా పరిస్థితిపై అత్యవసర సమీక్ష జరిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశవ్యాప్తంగా సర్వీసులను నిలిపివేసి ప్రయాణీకుల తీవ్ర ఆగ్రహానికి కారణమైన ఇండిగో సంస్థపై చర్యలకు కేంద్రం ఉపక్రమించింది. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా జోక్యంచేసుకుని సంబంధిత మంత్రిత్వశాఖలు, అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడిని పిలిపించుకుని మొత్తం సమీక్షచేసారు. అదేవిధంగా ప్రధాని మోడీకి కూడా ఇండిగో అధికారులతోపాటు డిజిసిఎ, పౌరవిమానయాన మంత్రిత్వశాఖ మంత్రితోపాటు ఉన్నతాధికారులు మొత్తం పరిస్థితిని వివరించారు. పిఎంఒ ఇండిగో సిఇఒ పీటర్ ఎల్బర్స్‌తో నేరుగా సంప్రదింపులు జరిపి సత్వరమే సర్వీసులు పునరుద్ధరిం

>>2

# ఎకోటూరిజం అభివృద్ధికి చర్యలు



## గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం

### సినిమాలు, సీరియళ్ల షూటింగ్‌లను ప్రోత్సహించండి: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలని, వారి ఆదాయ మార్గాలు పెంచాలని ఉప ముఖ్యమంత్రి(పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ)పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకు తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజనయువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌లతో ఉప ముఖ్యమంత్రి మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి, ప్రస్తుతంచిత్తూరు కలెక్టర్‌గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి

>>2

# విశాఖ వన్డేలో భారత్ ఘన విజయం

## సౌతాఫ్రికాపై తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపు

## వన్డే సిరీస్ కైవసం చేసుకొన్న టీమిండియా



**విశాఖపట్టణం, డిసెంబరు 6:** టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 2-1తో సిరీస్ కైవసంచేసుకుంది. విశాఖ గడ్డపై ఓపెనర్ యశస్వీ జైస్వాల్(116 నాటౌట్) అజేయ శతకంతో కదంతొక్కాడు. రోహిత్ శర్మ(75), విరాట్ కోహ్లీ(65 నాటౌట్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ప్రత్యర్థి నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో టాపార్డర్ దంచి కొట్టడంతో టీమిండియా 9 వికెట్లతో సఫారీలను మట్టికరిపించింది. ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా స్వదేశంలో తొలి వన్డే సిరీస్ పట్టేసింది. టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ అయిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తడాఖా చూపించింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే వైజాగ్ వన్డేలో అత్యుత్తమ ఆటతో సఫారీలకు చెక్ పెట్టింది రాహుల్ సేన. ఈ ఫార్మాట్లో శతకంతో మెరిసిన యశస్వీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. రెండు సెంచరీలు, ఒక ఫిఫ్టీ బాదిన కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ తర్వాత తొలిసారి టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని 270కే కట్టడి చేసింది. ఛేదనలో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(116 నాటౌట్), రోహిత్ శర్మ(75) పవర్ ప్లేలో వికెట్ పడకుండా ఆడారు. యశస్వీ కాస్త ఆచితూచి ఆడగా రోహిత్ తనదైన ఫుల్‌షాట్లతో రెచ్చిపోయాడు. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో టీమిండియా ను గెలుపు దిశగా నడిపింది. 61వ హాఫ్ సెంచరీ తర్వాత శతకానికి చేరు వైన హిట్ మ్యాన్‌ను మహరాజ్ వెనక్కి పంపాడు. తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ 155 పరుగులకు తెరపడింది. పవర్‌ప్లే తర్వాత దంచేసిన రోహిత్ ఔట య్యేసరికి భారత్ స్కోర్ 155. అప్పటికి మ్యాచ్ టీమిండియా చేతుల్లోనే ఉంది. అనంతరం క్రీజులోకి వచ్చిన రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ(65 నాటౌట్) తనదైన స్టయిల్లో చెలరేగాడు.యాన్సెన్ ఓవర్లో బౌండరీతో తన విధ్వంసానికి తెర తీసిన విరాట్ సఫారీలకు చుక్కలు చూపిస్తూ 34 ఓవర్లో 4, 6 బాదాడు. కాసేపటికే సింగిల్‌తో యశస్వీ వన్డేల్లో తొలి సెంచరీ సంబురాలు చేసుకున్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన కోహ్లీ ఫోర్లతో హోరెత్తించాడు. పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన బార్ట్‌మన్‌ను టార్గెట్ చేసిన రన్ మెషీన్ అతడి ఓవర్లో బౌండరీతో 76వ అర్ధశతకం సాధించాడు. ఆ తర్వాత బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు లుంగీఎంగిడి వేసిన 40వ ఓవర్లో మూడు ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు.విరాట్,యశస్వీ అజేయంగా నిలవగా 9వికెట్లతో సఫారీలను ఓడించిన టీమిండియా2-1తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.

# 12 ఎంపిపి సీట్లకు 11న ఎన్నికలు

## నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 12 మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ),రెండు ఉపాధ్యక్షులు,ఆరు కో-ఆప్షన్ సభ్యులు,మరో 6 ఉప సర్పంచి స్థానాలకు ఈనెల 11న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేశారు. అవిశ్వాస తీర్మానాలు,ఆకస్మిక మరణం,రాజీనామా చేసిన కారణంగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసే క్రమంలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. కలిలేశ్వరపురం(అంబేద్కర్ కోనసీమ జిల్లా),విస్సన్నపేట(ఎన్టీఆర్), ముద్దనూరు(వైఎస్సార్ కడప) పెంటపాడు(పశ్చిమ గోదావరి),యలమంచిలి (అనకాపల్లి), మాచవరం(పల్నాడు),తంబళ్ళపల్లె(అన్నమయ్య), విజయపురం,నింద్ర(చిత్తూరు), ఏర్పేడు, వరదాయపాలెం(తిరుపతి),రామగిరి(సత్యసాయి) ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.ఇందుకు సంబంధించి ఈ నెల 7లోగా ఎంపీటీసీ సభ్యులకు సమాచారం అందించి 11న ఉదయం 11గంటలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లుచేయాలని కలెక్టర్లను ఎన్నికల కమిషనర్ ఆదేశించారు.

>>2



శనివారం రూఫ్ టాప్ సోలార్ సిస్టంపై మాట్లాడుతున్న కె విజయానంద్

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

## భూసేకరణ త్వరగా పూర్తవ్వాలి

## బిసిల కోసం 21 లక్షల సోలార్ సిస్టమ్స్

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48లక్షల ఎస్సీ,ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు తెలిపారు. **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి :**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు కే. విజయానంద్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఘోర ప్రమాదం రెండు కార్లు ఢీ

## విజయనగరం జిల్లాకు చెందిన నలుగురు అయ్యప్ప భక్తుల దుర్మరణం

### రామేశ్వరం నుంచి వస్తుండగా తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో దుర్ఘటన



రోడ్డు ప్రమాదంలో మృతుల ఫైల్ ఫొటోలు

**దత్తిరాజేరు (విజయనగరం జిల్లా), డిసెంబరు 6 ప్రభాతవార్త :** తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో విజయనగరం జిల్లాకు చెందిన అయ్యప్ప భక్తులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమిళనాడు రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. వివరాల్లోకి వెళ్తే ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం

>>2

## 'జమిలి'కి రాష్ట్రాల ఆమోదం అక్కర్లేదు..

2లో



7-12pg2exHMNWJQE 2_7-12pg2exHMNWJQE.qxd 07/Dec/25 12:38 AM Page 1






శనివారం న్యూఢిల్లీలో నేషనల్ కమ్యూనికేషన్స్ అకాడెమీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# సంక్షోభంలోనే ఇండిగో

>> చాలని ప్రధాని ఆదేశించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇండిగో సిఇఒ ఎల్బర్స్ ప్రభుత్వానికి పదిరోజులు గడువు కోరారు. కార్యలాపాలన్నీ సాధారణ స్థితికి తెస్తామని హామీ ఇచ్చారు. నిర్వహణ సవాళ్లతోపాటు, సిబ్బంది కొరత, ఫ్లైట్‌డ్యూటీ టైమింగ్స్ వంటి ఆంక్షలవల్లనే ఈపరిస్థితి ఎదురయిందని చెప్పిన సిఇఒ పదిరోజుల్లోనే పరిస్థితులు మొత్తం పునరుద్ధరిస్తామని తెలిపారు. ఇండిగోకు ప్రస్తుతం ఎదురయిన సమస్యలతో స్టాక్ మార్కెట్లలోకూడా షేర్లు ఒక్కదుటున కుదుపునకు లోనయ్యాయి. మరోవైపు డిజిసిఎ కూడా తమ ఎఫ్‌డిటిఎల్ నిబంధనలను సడలించింది. ఫిబ్రవరి పదవ తేదీవరకూ సడలింపులు అమలులో ఉంటాయనిప్రకటించింది. అంతేకాకుండా ఈ పరిస్థితిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా టికెట్ల రేట్లను విపరీతంగాపెంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. తక్షణమే సవరించుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కూడా మంత్రి హెచ్చరికలు జారీచేసారు. విమానయానరంగ చరిత్రలో ఎన్నడూలేనంతగా సంక్షోభానికి తెరలేపిన ఇండిగో సిఇఒపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం యోచిస్తోంది. ఒక్క ఇండిగోకే ఈపరిస్థితి ఎందుకు వచ్చిందని, అందులోనూ దేశీయ సర్వీసుల్లో మాత్రమే ఈసమస్యలు రావడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహంతో ఉంది.

**టికెట్లకు పరిమితులు విధించిన కేంద్రం:** ఇండిగోపరిస్థితితో రెక్కలు విచ్చుకున్న టికెట్లకు పరిమితులు విధించింది. 500 కిలోమీటర్లవరకూ రూ.7500, 500 నుంచి 1000 కిలోమీటర్లవరకూ 12 వేలు, 1000 నుంచి 1500 కిలోమీటర్లవరకూ రూ.15వేలు, 1500 కిలోమీటర్లు దాటితో రూ.18వేల రూపాయలకు మించకూడదని కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. ఫైలట్ అంతరాయాల వేళల్లో అసాధారణ ఛార్జీలపెంపును తీవ్రంగా పరిగణించింది. అవకాశవాద తీరును ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదని, మంత్రిత్వశాఖ నియంత్రణ అధికారాలు ప్రయోగిస్తుందని కూడా స్పష్టంచేసింది. ప్రస్తుతం కొత్తగా నిర్దేశించిన ధరలను విధిగా పాటించాలని, సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వైద్యసహాయం అందాల్సిన ప్రయాణీకులు సీట్లు దొరక్క ఇబ్బందిపడుతున్నారు. ఈపరిస్థితుల్లో ధరలపై నియంత్రణతో దోపిడీని నిరోధించాల్సిన అవసరం ఉందని మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆర్సీఎస్, ఉడాన్, బిజినెస్‌క్లాస్‌లకు ఈ ధారఋజ్ఞలు వర్తించవని కేంద్రం తెలిపింది. తదుపరి సమీక్షలవరకూ ఈ ధరలే అమలులో ఉంటాయని తెలిపింది.


**48 గంటల్లోపు రీఫండ్‌లు పూర్తిచేయాలి:** అలాగే సుమారు 1000కిపైగా విమాన సర్వీసులు రద్దుకావడంతో ప్రయాణీకులకు రీఫండ్ వెంటనే పూర్తిచేయాలని, 48 గంటల్లోపు పూర్తిచేసి తమకు నివేదిక ఇవ్వాలని పౌరవిమాన యానశాఖ ఆదేశించింది. ఆదివారం రాత్రి 8 గంటలకల్లాపూర్తిచేయాలని స్పష్టంచేసింది. ప్రయాణీకులపై రీషెడ్యూలింగ్ ఛార్జీలు విధించకూడదని స్పష్టంచేసింది. దూరం అయిన ప్రయాణీకుల లగేజిలను కూడా 48 గంటల్లో వారి చిరునామాలకు అందచేయాలనిసూచించింది. ఈ రీఫండ్‌ప్రక్రియలో జాప్యంచేసినా, ఆదేశాలను బేఖాతరుచేసినా చర్యలు తప్పవని హెచ్చరించింది. వెయ్యివిమాన సర్వీసులవరకూ రద్దయిన ఇండిగో సేవలు శనివారం 850కి దిగివచ్చాయి. రానున్న కాలంలో మరింతగా తగ్గిస్తామని, సిబ్బంది కొరత, పైలట్లతో సంప్రదింపులు జరిపి చక్కదిద్దుతున్నట్లు ఎయిర్‌లైన్స్ సిఇఒ ఎల్బర్స్ వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇండిగో సంక్షోభం పరిష్కరించేందుకు రైల్వేశాఖ రంగంలోకి దిగింది. కొన్ని రైళ్లకు అదనపు బోగీలను జోడించడం, ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. సుమారుగా 110 బోగీలు అదనంగా చేరుస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది.

# 11న ఎన్నికలు

>> తగిన కోరం లేకపోవడం, ఇతర కారణాలతో ఎన్నికలు నిర్వహిం చలేనప్పుడు మరుసటి రోజు 12న చేపట్టాలని సూచించారు. అనకాపల్లి జిల్లా మునగపాక, అన్నమయ్య జిల్లా వైపీపల్లి ఉప సర్పంచి స్థానాలకు ఇది వరకు రెండుసార్లు నిర్వహించిన ఎన్నికలు వాయిదా పడినందున, ఈ సారి ముగ్గురు సభ్యులు హాజరైన ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్లను ఎన్నికల కమిషన్ ఆదేశించారు.

# ఎకోటూరిజం అభివృద్ధికి చర్యలు

>> ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్‌లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. ఈ సందర్భంగా డి.సిఎం పవన్ మాట్లాడుతూ ‘ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోందని, దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయని దీన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. **ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం:** ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలన్నార. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదామన్నారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.



మాజీ ప్రధాని దేవెగౌడ శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో భేటీ దృశ్యం

# శాంతి భద్రతలపై రాజీలేదు

>> పార్టీలకు అతీతంగా జగన్ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారని తెలిపారు. దేవుడి హుండీలో చోరీని సెటిల్ చేయటానికి జగన్ ఎవరని నిలదీశారు. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతత ఉన్న జిల్లాలుగా ఉండేవని వైఎస్సార్సీపీ హయాంలో నెల్లూరులో కూడా చాప కింద నీరులా మాఫియాను విస్తరింపచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేడీడాన్స్ తయారు కావటం చూసి నాకే ఆశ్చర్యం కలిగిందన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలు అన్నీ అదుపులో పెడుతున్నామని తెలిపారు. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చిందన్నారు. మేము ప్రతి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, మంత్రులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. వారి పరిధిలో సమస్యల పరిష్కారానికి తాము వారినే ప్రోత్సహిస్తున్నామన్నారు. పార్టీ కార్యాలయానికి మంత్రులు, ఎమ్మెల్యేల తాకిడి పెరగటంతో మరింత చురుగ్గా పని జరుగుతోందన్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో క్షేత్ర స్థాయిలో నేతలు చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. గ్రీవెన్స్, ఫించన్ల పంపిణీ, రైతన్నా మీకోసం, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ వంటి కార్యక్రమాల్లో అందరూ పాల్గొన్నారన్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక విద్యను తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని ఆ దిశగా టీచర్లలో నైపుణ్యాలు పెంపొందించేందుకు విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని సీఎం అన్నారు. దశలవారీగా టీచర్లందరికీ ప్రపంచస్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురిచేశారని కాని కూటమి ప్రభుత్వం టీచర్లను గౌరవించడం ప్రథమ కర్తవ్యంగా పెట్టుకుందని వివరించారు. టీచర్లను గౌరవించడంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గతంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు ఇప్పుడు ఆ పరిస్థితిని చక్కదిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళ్తోందని తెలిపారు.

కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకొస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర నినాదంతో ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి చేరతారని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అలానే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. పిల్లలు వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని సీఎం కొనియాడారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమిట్ నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే విద్యాశాఖలో 29 సంస్కరణలు తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు తెస్తామని సీఎం అన్నారు.

# రైతుసేవా కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ

## మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు బృహత్తరప్రణాళిక

### భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు: సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబర్6, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగం రాష్ట్రానికి పెద్ద ఆదాయ వనరు ఈ రంగంలో మరింతగా అభివృద్ధి చెందాలన్నారు, రైతులకు మార్కెటింగ్‌పై పూర్తి స్దాయి అవగాహన ఉండాలన్నారు. గిట్టుబాటు ధర, విపణి అవసరతలను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు జరగాలన్నారు. డిమాండ్‌ను అనుసరించి వ్యవసాయ ఉత్పత్తులు జరగాలన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు, అభిరుచులను గమనించి పంటల సాగు జరగాలన్నారు. చిరు ధాన్యాల ఉత్పత్తిపైన, ఉద్యాన పంటలపైన రైతులు దృష్టిపెట్టాలన్నారు. వ్యవసాయంలో ప్రత్యామ్న పంటలపైన రైతులకు అవగాహన అవసరమన్నారు. ఏ ఒక్క రైతు వ్యవసాయంలో నష్టపోయామనే మాట రాకూడదన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బృహత్తర ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగ పరిస్థితులు . ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు తో చర్చించారు. వ్యవసాయ శాఖలో అనుసరిస్తున్న విధానాలు, ప్రయోజనాలపై అధికారులతో సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి అప్డేట్ సమాచారం పై నివేదికలను సమర్పించాలనిఆదేశించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ రంగంలో లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. ఎందుకు ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర తగ్గింది. అటువంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని ఉద్యాన పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు ఎందుకు ఉద్యాన బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి.” అని సీఎం ఆదేశించారు. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి.” అని సీఎం అన్నారు. రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి.” అని చంద్రబాబు చెప్పారు.

**ధనధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం:** హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెచ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధనధాన్య కృషీ యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి.. రైతులకు ఎంత వరకు లబ్ది చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీ కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం ఏపీ కంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్‌ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీ మీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో అగ్రిటెక్ పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంటఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీఓరియంటేషన్ జరగాలి అని ముఖ్యమంత్రి సూచించారు.

# హోమియో మందుల టెండర్ ధర 17శాతం తగ్గింపు

## ఈయేడాది కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా..

### రెండు సార్లు టెండర్లు పిలిచినా ఒక్క కేరళ సంస్థే బిడ్ దాఖలు

### ధర విషయంలో అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయ వైద్యవిధానాల విభాగం ఆయుష్ పరిధిలో ప్రభుత్వం హోమియో ఆస్పత్రులను నిర్వహిస్తుంది. ఈ ఆస్పత్రుల్లో మందుల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 14 కోట్ల మేరకు హోమియో మందులు కొనడానికి ఆయుష్ విభాగం ప్రతిపాదించింది. రెండు సార్లు టెండర్లు పిలిచినా కేరళ ప్రభుత్వ సంస్థ ఒక్కటే స్పందించిందని, మందుల అవసరాల దృష్ట్యా కొనుగోలుకు అనుమతించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను ఆయుష్ విభాగం కోరింది. అనుమతిని మంజూరు చేస్తూ....ఒకటే బిడ్ వచ్చినందున కోట్ చేసిన ధర సరసమైనదా లేదా అని పరిశీలించి బిడ్‌ను ఆమోదించాలని మంత్రి ఆదేశించారు. మంత్రి ఉత్తర్వుల మేరకు సరఫరాదారునితో చర్చించి కోట్ చేసిన ధర కంటే 16.88 శాతానికి తక్కువతో ఆయుష్ విభాగం ధరను నిర్ణయించింది. దీనివల్ల మొత్తం కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా అవుతుంది.

**టెండర్ ప్రక్రియధరల నేపథ్యం:** రూ.4 కోట్ల విలువ చేసే హోమియో మందుల కొనుగోలుకు ఆయుష్ విభాగం రెండు సార్లు టెండర్లు పిలవగా ప్రభుత్వరంగ సంస్థ ఖికేరళ హోమియోపతిక్ కోపరేటివ్ ఆర్గనైజేషన్ (బీవీలీదివీ)ఖి మాత్రమే స్పందించింది. రెండవసారి వచ్చిన టెండర్ ధర సమంజసంగా ఉందా లేదా అని పరిశీలించాలని ఆదేశిస్తూ కొనుగోలుకు మంత్రి ఆమోదం తెలిపారు.

ఫైనాన్షియల్ బిడ్ తెరచి చూసిన అధికారులు సింగిల్ బిడ్డర్ కోట్ చేసిన ధరపై విస్తృతంగా చర్చించారు. ఇదే కంపెనీ గతంలో కర్నాటకు, ఆంధ్రప్రదేశ్‌కు హోమియో మందులు సరఫరా చేసిన ధరను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే కంపెనీ కర్నాటకు సరఫరా చేసిన ధర కంటే 13 శాతం అధిక ధరకు మన రాష్ట్రానికి సరఫరా చేసిందని గుర్తించారు.

సరఫరాదారునితో విస్తృత చర్చలు చేసిన అనంతరం కోట్ చేసిన ధర కంటే 16.88 శాతం తక్కువకు హోమియో మందుల సరఫరాకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఇది కర్నాటక ధర కంటే 6.04 శాతం తక్కువ. 202324 లో రాష్ట్రానికి సరఫరా చేసిర ధర కంటే కూడా 6 శాతం తక్కువ. వెరశి ఈ చర్యల ద్వారా రాష్ట్రానికి రూ.2.21 కోట్లు ఆదా అవుతుందని ఆయుష్ అధికారులు వివరించారు.


సంవత్సరం పాటు అమలులో ఉండే ఈ కాంట్రాక్ట్ ధరతో రూ.14 కోట్ల విలువచేసే మందుల్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేస్తారు

**మంత్రి అభినందనలు:** తన ఆదేశం మేరకు సరఫరాదారునితో చర్చలు జరిపి ఈ ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేయనున్న హోమియో మందుల ధరలను భారీగా తగ్గించినందుకు ఆయుష్ విభాగం డైరెక్టర్ శ్రీ కొత్తమాసు దినేష్, ఇతర అధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. రూ.14 కోట్ల విలువ చేసే 162 రకాల హోమియో మందుల్ని 207 హోమియో వైద్య శాలలకు, 3 బోధానాసుపత్రులకు ఆయుష్ విభాగం అందజేస్తుంది.

# ‘జమిలి’కి రాష్ట్రాల ఆమోదం అక్కర్లేదు..

## జెపిసికి లాకమిషన్ నివేదిక

### రాజ్యాంగ నిబంధనల్లో మార్పురాదని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఒక దేశం ఒకేసారి ఎన్నికలు( వన్‌నేషన్ వన్ ఎలక్షన్)లక్ష్యంతో దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రవేశపెడుతున్న బిల్లులకు రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరం లేదని లా కమిషన్, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి తెలిపింది. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగంలోని మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు ఏమీ ప్రయత్నించడం లేదని పేర్కొంది. సమాఖ్య నిర్మాణానికి భంగకరమయ్యేలా రాజ్యాంగ నిబంధనల్నీ మార్చడం లేదని స్పష్టం చేసింది. ఈ బిల్లులకు సంబంధించి ఇప్పటికే పలు వర్గాలతో చర్చించిన జేపీసీ లా కమిషన్‌తో కూడా విస్తృత చర్చలు జరిపింది. మరో రెండు నెలల్లో మరింత మంది నిపుణులు, సంస్థలతో చర్చలు జరిపిన తర్వాత నివేదికను రూపొందించి వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు సమర్పించనుంది. ఈ నివేదికను బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. కాగా, రాజ్యాంగంలోని 368వ అధికరణ కింద జమిలి ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదని 23వ లా కమిషన్ చైర్మన్ జస్టిస్ దినేశ్ మహేశ్వరి జేపీసీ సభ్యులకు వివరించారు. ఈ రాజ్యాంగ సవరణకు కనీసం 50 శాతం అసెంబ్లీలు ఆమోదించాల్సిన అవసరమేదీ లేదన్నారు. జమిలి ఎన్నికల కోసం ప్రవేశపెట్టే ప్రతిపాదనలన్నీ రాజ్యాంగ పరిమితుల్లోనే ఉన్నాయని, లోక్‌సభ, శాసనసభల ఎన్నికల షెడ్యూలును ఒకే తేదీల్లో నిర్ణయించడం వల్ల ప్రజల ఓటు హక్కుకేమీ నష్టం వాటిల్లదన్నారు. లోక్‌సభ, శాసనసభల కాలపరిమితికి సంబంధించి ఆందోళన కూడా అవసరం లేదని జేపీసీ సభ్యులకు లా కమిషన్ తెలిపింది. రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించి కూడా చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకే ఉందని తెలిపింది. అందువల్ల ఈ మేరకు బిల్లులు చేసే అధికారం పార్లమెంట్‌కే ఉంటుందని స్పష్టం చేసింది. 82ఏ(3), 82ఏ(5) క్లాజుల కింద ఎన్నికల కమిషన్‌కు విస్తృత అధికారాలు కల్పించడంపై వచ్చిన సందేహాలను కమిషన్ నివృత్తి చేసింది. రాజ్యాంగంలోని 324 అధికరణ కింద ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు విస్తృత అధికారాలున్నాయని, ఇప్పటికే ఉన్న కమిషన్ అధికారాలను సంబంధిత క్లాజులు మరింత స్పష్టతనిస్తాయని వివరించింది. అయితే తమ ప్రశ్నలకు లా కమిషన్ సభ్యులు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయారని ప్రతిపక్ష సభ్యుడొకరు అన్నారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరుగా ఓటు వేసే అవకాశాలు ఉండకపోవచ్చునని, దీంతో ఓటు వేసిన తర్వాత సమీక్షించుకునే అవకాశం ఉండదని తాము చెప్పినట్లు తెలిపారు.

# ఇండిగో విమానాల రద్దు.. అందుబాటులో ప్రత్యేక రైళ్లు

**విజయవాడ, డిసెంబరు6:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దు కొనసాగుతోంది. దీంతో ప్రయా ణీకులు ఇబ్బంది పడుతున్నారు. వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు భాం ˊతీయ రైల్వే ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేసింది. సికింద్రాబాద్- చెన్నై, చర్లపల్లి-కోల్‌కతా, హైదరాబాద్-ముంబయికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్ళు నడుపుతోంది. వీటిలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని అధికా రులు తెలిపారు. మరోవైపు 37 రైళ్ళకు 116 కోచ్‌లు అదనంగా జోడిం చాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, అదనపు భోగీలతో నడుస్తున్నాయి.

**ప్రయాణీకులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం -కేంద్ర మంత్రి పెమ్మసాని**

ఇండిగో విమానాల రద్దుపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారని, ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసారి చంద్రశేఖర్ తెలిపారు. పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. విమానాల రద్దు కారణాలపై దర్యాప్తు చేస్తామన్నారు. భాధిత ప్రయాణీకులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# అధికధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హెచ్చరిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను ఇబ్బంది పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విమాన టికెట్ల ధరలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేటా ద్వారా నిశితంగా గమనిస్తామని, ఇందుకోసం ఎయిర్‌లైన్స్ మరియు ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం కొన్ని ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న కార్యాచరణ అంతరాయాలను ఆసరాగా చేసుకుని, మరికొన్ని విమానయాన సంస్థలు టికెట్ ధరలను అసాధారణంగా పెంచినట్లు వచ్చిన ఫిర్యాదులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులను ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకు తన నియంత్రణ అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది.

## వారం - వర్జ్యం

07-12-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
తదియ సా.6.21
పునర్వసు తె.4.13, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.47-1.18
దు.సా.4.02-సా.4.47
శుభసమయం : ఉ.10.00-11.00,సా.6.30-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. భూవివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చేపట్టే పనులు నెమ్మదిగా పూర్తి కాగలవు. బంధువుల కలయిక.

**మిథునం:** ఆత్మీయుల సహకారంతో సమస్యలు కొంతవరకు తీరుతాయి. లక్ష్యసాధనలో ప్రతిబంధకాలు తప్పవు.

**కర్కాటకం:** ప్రయాణాలలో పాత స్నేహితులను కలుసుకొని సహాయం ఆర్థిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** భూ వివాదాలు కోర్టుకేసులు చికాకు పరుస్తాయి. గృహనిర్మాణ యత్నాలలో తొందరపాటు వద్దు. వస్త్రా లాభం.

**కన్య :** క్రయ విక్రయాలలో లాభాలు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల కలయిక. ఉద్యోగులకు పదోన్నతులు.

**తుల :** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. ధన లాభం.

**వృశ్చికం:** నిర్మొహమాటంగా మాట్లాడి కొందరి వ్యక్తులను దూరం చేసుకుంటారు. బంధువులను కలుస్తారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**ధనుస్సు:** నూతన రచనా వ్యాసంగాల పట్ల అభిరుచి కనపరుస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం:** ఆర్థిక వ్యవహారాలలో ఆటుపోట్లు తప్పవు. మాటపట్టింపులు రావచ్చు. వస్తువులు కొనుగోలు. సమస్యలు పరిష్కారాన్ని కాలానికి వదిలివేస్తారు.

**కుంభం:** స్థిరాస్థి విషయాలలో నిదానం అవసరం. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. స్వల్ప ధనలాభం. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం :** కుటుంబసభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. ప్రేమ విషయాలలో పురోగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రెండు కార్లు ఢీ

>> జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహ నాన్ని మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం కారులో ఐదుగురు భక్తులు ఉండగా నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులు విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు. ఈసంఘటన మృతుల కుటుంబాలతో పాటు ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది.

**మంత్రి కొండపల్లి దిగ్భ్రాంతి, మృతుల కుటుంబాలకు సంతాపం:** తమిళనాడు రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. దైవ దర్శనం కోసం బయలుదేరిన భక్తులు మృత్యువుకు గురవ్వడం మనసును కలచి వేసిందని ఆయన పేర్కొన్నారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ఆయన తమిళనాడు అధికారులను కోరారు. యాత్రల సమయంలో రాత్రిప్రయాణాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఆల్‌టైమ్ కనిష్టానికి దిగివచ్చిన ద్రవ్యోల్బణం

**ముంబయి, డిసెంబరు 6:** భారత్‌లో ద్రవ్యోల్బణం గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి దిగివచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది 2 శాతం స్థాయికి చేరుకుంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేస్తోంది. ఇది ఇటీవలి సంవత్సరాల సగటు 6 శాతం కంటే చాలా తక్కువ. అమెరికాలోనూ 2021లో 7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, టారిఫ్‌లు పెంచినప్పటికీ ఈ ఏడాది 3 శాతానికి తగ్గింది. ఈ తగ్గుదలకు అసలు కారణం ప్రభుత్వాల బడ్జెట్ లోటును నియంత్రించడమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ద్రవ్యోల్బణానికి ఒకే ఒక్క ప్రధాన కారణం ఉంటుంది. మార్కెట్‌లో వస్తువుల ఉత్పత్తికి మించి ద్రవ్య సరఫరా (మనీ సప్లై) పెరగడమే అది. ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటును భర్తీ చేయడానికి బాండ్లను జారీ చేస్తాయి. సెంట్రల్ బ్యాంకులు వాటిని కొనుగోలు చేసినప్పుడు కొత్త ద్రవ్యంమార్కెట్లోకి వస్తుంది. తద్వారా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. భారత ప్రభుత్వ బడ్జెట్ లోటు గతఐదేళ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తోంది. 2020లో జీడీపీలో 9.1 శాతంగా ఉన్న లోటు, 2024 నాటికి 4.8 శాతానికి తగ్గింది. లోటు తగ్గడంతో కొత్త ద్రవ్యం మార్కెట్లోకి రావడం తగ్గి, ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది.

07-12Pg3exHMNWJQET 3 O G_07-12Pg3exHMNWJQET.qxd 06/Dec/25 11:56 PM Page 1



# అద్భుత సంగీత ప్రపంచానికి చిరునామా ఆంధ్రప్రదేశ్

## - సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ.డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** అద్భుత సంగీత ప్రపంచానికి నీరాజనం అందిద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.సంగీతం మానసికంగాను,ఆరోగ్యపరంగా మంచి ఉత్తేజాన్ని అందిస్తోందన్నారు. ప్రకృతిని సైతం పులకరింతకు గురిచేస్తోందన్నారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు (సంగీత నాటక అకాడమీ), రాష్ట్ర సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీద ఘనంగా ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలననంతరం మంత్రి మాట్లాడుతూ మూడోసారి కృష్ణా నది తీరాన జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. ఇదొక అద్భుతమైన ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమం అని అభివర్ణించారు. కృష్ణవేణి తరంగాల మధ్య జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం సంగీత ధ్వని అని, సంగీత ఝురి అని పేర్కొన్నారు. అజరామరమైన సంగీత ప్రవాహానికి, కళా సంస్కృతిక వైభవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామ అన్నారు. శాస్త్రీయ,సంప్రదాయక సంగీతంతో పాటు, జనపద రాగాలకు మన రాష్ట్రం ప్రసిద్ధి అన్నారు.త్యాగరాజస్వామి, అన్నమయ్య, మంగళంపల్లి బాలమురళీకృష్ణ వంటి సంగీత విద్వాంసులు మన రాష్ట్ర ప్రతిష్టను అజరామరం చేసారన్నారు. సంగీతం, నాట్యం, నటన తదితర కళారూపాల్లో నిష్ణాతులైన కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఉన్నారని గుర్తు చేసారు.సంగీత ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లటానికి మేము సైతం అంటూ అనునిత్యం కళారూపాలని ప్రదర్శించేటువంటి కళాకారులకు, పాల్గొని విజయవంతం చేసే సంగీత ప్రియులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కళలను ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సీఎం చంద్రబాబు నాయుడు, స్వయాన కళాకారుడైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సంగీత విధానాలు, కళా సాంస్కృతిక రూపాలు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. వివిధ రంగాల్లో మారుతున్న విలువలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక పరంపరలో కొట్టుకుపోతున్న నేటి యువతరానికి కళారూపాల ప్రాశస్త్యాన్ని తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి కళా, సంస్కృతిక రంగాల్లో మూలాలను వివరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నిత్యం విమర్శ, ప్రతి విమర్శలతో రగిలే రాజకీయ నాయకులకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజాసేవకి పునరంకితమయ్యేందుకు ప్రేరణగా ఉంటాయన్నారు. కుల, మతాలు లేని సంగీతానికి, కళారూపాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

ప్రభుత్వం పరంగా తెలుగు జానపద కళారూపాలైన తోలుబొమ్మలాట, హరికథ, బుర్రకథ తదితర కళారూపాలను నేటి తరానికి అందిస్తామన్నారు. ఆయా కళారూపాల మాధుర్యాన్ని నేటి తరానికి తెలియచెప్పితే ప్రపంచం చెంతకు రాయబారులుగా తీసుకెళ్తారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇది రెండు రోజులు కార్యక్రమం అయినప్పటికీ కూడా దీన్ని మనం నిరంతరాయంగా కొనసాగించుకునే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు. ఏ రంగాల్లో ఉన్నప్పటికీ మన ఆచారాలు, సంప్రదాయాలు, కళా రీతుల్ని పిల్లలకు నేర్పించటాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కేవలం విజయవాడలోనే కాకుండా గోదావరి తీరం రాజమండ్రి, శ్రీశైలం, మంగళగిరి, శ్రీకాళహస్తి మొవ్వ తదితర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించండి

### - కేంద్రానికి టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** టెట్ నుంచి ఇన్‌సర్వీస్‌లో ఉండే టీచర్లకు మినహాయింపు ఇస్తూ విద్యాహక్కు చట్టం,ఎన్‌సీటీఈ చట్టాలను సవరించాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం లోక్‌సభ జీరో అవర్‌లో దీనిపై మాట్లాడారు. 'మా కుటుంబం విద్యాసంస్థలు నడుపుతుంది. నేను చిన్నప్పుడు టీచర్ ఇంట్లో పెరిగాను. దేశ నిర్మాణం కోసం టీచర్లు పడే కష్టం గురించి నాకు బాగా తెలుసనన్నారు.2010 ఆగస్టు 23 ముందు నియమితులైన టీచర్లంతా రెండేళ్ళలోపు టీచర్ అర్హత పరీక్ష పాస్ కావాలని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా లక్షల మంది ఉపాధ్యాయుల్లో భయాందోళనలు రేపిందతి. విద్యాహక్కు చట్టం నిబంధనల్లో ఈ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఇందులో చాలామంది ఇప్పటి వరకు 15-30 ఏళ్ళ సర్వీస్ పూర్తి చేసుకొని గ్రామీణ,గిరిజన ప్రాంత పాఠశాల వ్యవస్థకు వెన్నెముకగా నిలిచారు. ఎప్పుడో ముగిసిపోయిన ఈ సమస్యను సుప్రీంకోర్టు ఇప్పుడు మళ్ళీ తెరవడం వల్ల సర్వీసులో ఉన్న టీచర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఉద్యోగ జీవితం చివరిదశలో ఉన్నవారిని మళ్ళీ ప్రవేశపరీక్ష రాయాలని చెప్పడం వారికి భాధాకరంగా ఉంది. గడువులోగా వారు పరీక్ష పాసవ్వకపోతే ఉద్యోగాలు కోల్పోతారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత పాఠశాలలు ఖాళీ అవుతాయి. అందువల్ల కేంద్రం ఆర్‌టీఈ చట్టానికి,ఎన్‌సిటీఈ చట్టానికి సవరణలు చేసి 2010 ఆగస్టుకు ముందు నియమితులైన టీచర్ల ప్రయోజనాలు కాపాడాలి. ఉపాధ్యాయులకు గౌరవం,స్థిరత్వం,భద్రత కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వానిదే' అని చెప్పారు.

## న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఓ విధానంతో రండి - హైకోర్టు కీలకాదేశాలు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు 1/3 వంతు రిజర్వేషన్ కల్పించేందుకు ఓ విధానంతో రావాలని హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, కార్యదర్శిని రాష్ట్ర ఉన్నత న్యాయస్ధానం ఆదేశించింది. రిజర్వేషన్ కల్పించాలంటూ దాఖలైన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది.విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఉత్తర్వులిచ్చినట్లు విమెన్ అడ్వోకేట్స్ తెలిపారు. ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు 1/3 వంతు రిజర్వేషన్ కల్పించేలా ఆదేశాలివ్వాలంటూ న్యాయవాది తోట సునీత హైకోర్టులో (పార్టీ ఇన్ పర్సన్ పిటీషన్)వ్యాజ్యం దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంఘాల ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయంలో తీర్మానం చేసి,బైలాను సవరించేలా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘాన్ని ఆదేశించాలని కోరారు.ఈ అంశంపై జరిగిన విచారణలో న్యాయవాదుల సంఘం తరపున సీనియర్ న్యాయవాది చిదంబరం వాదనలు వినిపిస్తూ...రిజర్వేషన్ కల్పించేందుకు సిద్ధమేనన్నారు. బైలాను సవరించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి రిజర్వేషన్ కల్పనకు ఓ విధానంతో రావాలంటూ విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేశారు.

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగిక వేధింపులు

**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ తన విజ్ఞతను వదలి ఓ విద్యార్థినిపట్ల లైంగికంగా వేధించడమేగాక ఏకంగా గర్భిణీని చేయడం సంచలనం కలిగించింది. ఆ విద్యార్థినితో ఏకాంతంగా గడిపిన అ కీచక ప్రొఫెసర్ వికృతచేష్టలను మరో ప్రొఫెసర్ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడం మరింత దుమారం రేపింది. జాతీయసంస్కృత విశ్వవిద్యాలయంలో సభ్యత సంస్కారం గురించి నేర్పాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ మొదటి సంవత్సరం విద్యార్థినిని లైంగికంగా వేధింపులకు గురిచేశాడని, ఆపై విద్యార్థిని గర్భిణీకూడా చేయడం దుమారంరేపుతోంది. బాధిత విద్యార్థిని ఒరిస్సాకు చెందడంతో ఈ ఘటనతో విస్తుబోయి ఇంటికెళ్ళిందని విశ్వవిద్యాలయం వర్గాల సమాచారం. దీనిపై విశ్వవిద్యాలయం ఉపకులపతికి బాధిత విద్యార్థిని ఫిర్యాదు చేయడంతో అతనిని సస్పెండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాధితవిద్యార్థిని ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. మొత్తం మీద జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయా అనే కోణంలో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి కేంద్రంగా రాష్ట్రం

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం త్వరగా అందేట్లు చూస్తా : మంత్రి కొల్లురవీంద్ర



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అభివృద్ధి కేంద్రంగా మలచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుని పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాణం ద్వారా ప్రజలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ స్ఫూర్తిని కాపాడుకునేలా పని చేసినపుడు మాత్రమే అసలైన నివాళి అన్నారు. గ్రీవెన్స్ కు వచ్చిన పలువురి నుండి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటుగా వాటిని సకాలంలో పరిష్కరించడం కూటమి ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం. గత ఏడాది కాలంలో మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు 2264 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 90 శాతం పరిష్కరించామన్నారు. ఎక్కువగా ఇళ్ల నిర్మాణాలు, టిడ్కో ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులే వస్తున్నాయని, త్వరగా ఇళ్ల నిర్మాణం ద్వారా సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఇళ్ల నిర్మాణాలను గాలికి వదిలేయడంతోనే ఇప్పుడు ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోందన్నారు. నియోజకవర్గంలో 6000 ఇళ్ల నిర్మాణానికి హామీ ఇచ్చామని, వాటిని సాకారం చేసి చూపిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు ముప్పుతిప్పలు పడేవారు. సచివాలయంలో ఫిర్యాదు చేస్తే వాటిని స్థానిక వైసీపీ నేతలకు పంపించి వేదింపులకు పాల్పడ్డారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా.. ఎమ్మెల్యేలు, మంత్రులు అంతా ప్రజల్లోనే తిరుగుతున్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించి సమస్యల్ని పరిష్కరిస్తున్నారు. సమస్యతో వచ్చిన ప్రతి ఒక్కరికి పరిష్కారం చూపించి పంపిస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల స్థితిగతుల్ని తల్లిదండ్రులకు వివరిస్తున్నాం. తల్లికి వందనం ప్రతి బిడ్డకీ అమలు చేశాం. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా నిలుస్తున్నాం. రైతులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాం. వర్షాల కారణంగా ఇబ్బందులు పడిన రైతులను కూడా ఆదుకున్నాం. భవిష్యత్తులో రైతులకు డ్రైయర్లు అందుబాటులో ఉంచబోతున్నాం.

# పాట్నావాసుల చెంతకు వేంకటేశ్వరుడు!

### -10.11 ఎకరాల స్థలం కేటాయింపు - ఆలయ నిర్మాణానికి టిటిడి కార్యాచరణ



**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అందరిదేవుడుగా ఖ్యాతిచెందాడు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించాలనే భావంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం అందుకు తగిన ప్రణాళికలు రూపొందించింది. ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రికి,గవర్నర్‌లకు లేఖలు కూడా రాసింది. టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీవారి ఆలయాల నిర్మాణంపై కసరత్తుచేపట్టారు. ప్రతిరాష్ట్ర రాజధానిలో దేవదేవుని ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కన్యాకుమారి, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ,నవీముంబై,అమరావతి,విశాఖపట్నం, బెంగుళూరు, చెన్నై,ఒడిస్సా, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాల్లో గోవిందుని ఆలయాల నిర్మాణం చేపట్టింది. ఇప్పుడు తాజాగా బీహార్‌రాష్ట్ర రాజధాని పాట్నాలో టిటిడి శ్రీవారి ఆలయం నిర్మాణానికి అసవరమైన 10.11 ఎకరాల స్థలాన్ని పాట్నాలోని మోకామోఖాస్ ప్రాంతంలో కేటాయించింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతయఅమృత్ నుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు లేఖ అందింది. ఆ స్థలంలో టిటిడి ఆలయాన్ని నిర్మించేందుకు బీహార్ రాష్ట్రప్రభుత్వం ఆమోదం తెలిపింది. పాట్నాలో దేవుని ఆలయం నిర్మాణానికి సానుకూలంగా ప్రభుత్వంస్పందించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మానవనరులు,విద్యాశాఖ, ఐటిశాఖల మంత్రి నారాలోకేశ్ అభినందనలు తెలిపారు. ఆ భూమిని 99సంవత్సరాలపాటు ఒకరూపాయి(1)టోకెన్ లీజు అద్దెతో ఇవ్వాలని బీహార్ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మహత్తరమైన నిర్ణయంతో బీహార్ రాష్ట్రంలో టిటిడి ధార్మిక కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడిందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఎంఒయు చేసుకునేందుకు ఆ రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించడం జరిగిందన్నారు. త్వరలోనే టిటిడి అధికారులు సంప్రదింపులు జరిపి ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఛైర్మన్ తెలిపారు.

## నెల్లూరు టౌన్ లో మూడు స్పా సెంటర్ల మీద రైడ్

### ముగ్గురిపై కేసులు నమోదు

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు టౌన్ లో మూడు స్పా సెంటర్ల మీద రైడ్ చేసి, పదిమంది మహిళలు, ఒక విటుడుని అదుపులోకి తీసుకొని, మూడు కేసులు నమోదు టౌన్ ఇన్చార్జి డిఎస్పి గిరిధర్, జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల ఐపీఎస్, ఆదేశాల మేరకు టౌన్ డిఎస్పి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, నెల్లూరు టౌన్ లోని మూడు స్పా సెంటర్ల మీద రైడ్ చేసి అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తింపు. వేదాయపాలెం పరిధిలోని నిప్పో సెంటర్లోని ఓ స్పా సెంటర్ మీద రైడ్ చేసి, ఐదు మంది మహిళలు అదుపులోకి తీసుకొని ఒక కేసు నమోదు చేయడం జరిగింది.

# తిరుమల సమాచారం

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం చేపడుతున్న అనేక పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. శనివారం తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన ఏబిఆర్ కేఫ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబూరావు అనుముల,

శశాంక్ అనుముల బర్డ్ ట్రస్ట్‌కు 10లక్షలు విరాళం అందించారు. హైదరాబాద్‌లోని టిటిడి ఛైర్మన్ కార్యాలయంలో ఈ విరాళాల చెక్‌ను దాతలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## వారాంతంతో పెరిగిన రద్దీ

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సెలవులు రావడంతో కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శనివారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1,2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. సాధారణ సర్వదర్శనానికి 14గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. లడ్డూవితరణశాలవద్ద భక్తులు బారులుతీరి నిలబడ్డారు. రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ పంపిణీ చేస్తున్నారు. భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు సేవాభావంతో భక్తులకు సేవలందిస్తున్నారు.

తిరుగుప్రయాణానికి భక్తులు బస్సులకోసం పడిగాపులు కాసి వచ్చిన బస్సుల్లో సీటుకోసం తంటాలు పడుతున్నారు. శనివారం సాయంత్రానికి 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## అఖిలాండం వద్ద భక్తుల క్రమబద్ధీకరణ

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తులు దేవదేవుని దర్శనానంతరం ఆలయానికి ఎదురుగా అఖిలాండం వద్ద కర్పూరం వెలిగించి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఇక్కడ భక్తులు పెద్దసంఖ్యలో గుమికూడినపుడు తోపులాట జరుగుతోంది. మరీ ముఖ్యంగా అఖిలాండం వద్ద కర్పూరం వెలిగించే సమయంలోనూ భక్తులు గుంపులుగుంపులుగా చేరుతారు. ఆ సమయంలో అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయం. ఈ విషయంపై "అఖిలాండం వద్ద నియంత్రణ ఏదీ"అనే కథనం గతనెలలో "వార్త"ప్రధానంగా ప్రచురించింది. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో అఖిలాండం ముందువైపు భక్తులు గుంపులు గుంపులుగా అక్కడకు చేరుకోలేకుండా స్టీల్ గ్రిల్స్ గేట్ ఏర్పాటుచేశారు.

దీంతో భక్తులు తోపులాట లేకుండా సాఫీగా వరుసక్రమంలో అక్కడకు చేరుకుని ప్రశాంతంగా మొక్కులు తీర్చుకుని తిరిగి వెనక్కువచ్చేలా విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. గత ఈ నూతన విధానం అమలుతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తప్పుచేయడంతోనే పశ్చాత్తాపంతో శ్రీవారికి గిఫ్ట్‌డీడ్ ఇచ్చా

### - ఆస్తుల్లో ఎవ్వరికీ వాటాలు ఇవ్వలేదు
### - పరకామణి చోరీకేసులో ముద్దాయి రవికుమార్



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో, పరకామణిలో గుమస్తాగా పనిచేసిన తాను 2023 ఏప్రిల్ 29న చోరీచేశానని, ఆ తరువాత దేవుని సొమ్మును దొంగతనం చేయడం తప్పుగా భావించి తన ఆస్తిలో 90శాతం టిటిడికి(శ్రీవారికి)గిఫ్ట్‌డీడ్‌గా ఇచ్చానని ముద్దాయి రవికుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో తన కుటుంబసభ్యులు కూడా దేవుని సొమ్ము చోరీ పాపంలో తప్పులతో ఇలా చేశానన్నారు. పరకామణిలో చేసిన తప్పును మహాపాపంగా భావించాను. ప్రాయశ్చిత్తంగా ఆ ఆస్తిలో 14కోట్లు రూపాయలు శ్రీవారికి కానుకగా ఇచ్చేశానన్నారు. ఈ వ్యవహారంలో ఎవరికీ వాటాలు ఇవ్వలేదని సంచలన వీడియోను శనివారం విడుదల చేశారు. చోరీచేసిన తొలుత కొందరు తనను బ్లాక్‌మెయిల్ చేశారని, వారిపై కేసులు కూడా నమోదు చేయించానన్నారు. అయితే ఇతరులకు నా ఆస్తినిగానీ, డబ్బులు గానీ ఎందుకు ఇస్తానని రవికుమార్ విడుదల చేసిన వీడియోలో వ్యాఖ్యలు. కొందరు ఒత్తిళ్లకు లోనయ్యానని ప్రచారం చేస్తున్నారని, ఇంకా తన శరీరంలో శస్త్రచికిత్స చేసుకున్నానని దుష్ప్రచారాలు చేయడం బాధకలిగించిందన్నారు. దీనిపై కొందరు డిబేట్లు పెట్టడం మా కుటుంబాన్ని చాలా క్షోభకు గురిచేస్తోందిన తెలిపారు. న్యాయస్థానం ఆదేశిస్తే తాను ఎలాంటి వైద్యపరీక్షలకు అయినా సిద్ధమేనని అన్నారు. ఎలాంటి శస్త్రచికిత్స చేసుకోలేదని తెలిపారు. గత నెలరోజులుగా ఎప్పుడూ ఎక్కడా సిఐడి విచారణ తరువాత నోరుమెదపని రవికుమార్ శనివారం వీడియోను విడుదల చేయడం మాత్రం హాట్‌టాఫిక్‌గా మారింది. మరీ న్యాయస్థానంలో విచారణలో ఉన్నపుడు జరిగిన వ్యవహారంపై న్యాయస్థానం ఎలాంటి తీర్పువెలువడిస్తుందోననేనా చూస్తున్నారు.

# 15 నుంచే నరసాపురం - చెన్నై వందేభారత్

## నెల ముందే అందుబాటులోకి : కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**భీమవరం, డిసెంబర్ 6: ప్రభాత వార్త** ఈనెల 15 నుండి నరసాపురం చెన్నై వందే భారత్ రైలు సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రకటించారు. రైల్వే శాఖ అడ్వాన్స్ రిజర్వేషన్ పిరియడ్ వల్ల జనవరి 12న ప్రారంభించాలని మొదట ప్రకటించినప్పటికీ ప్రజల విజ్ఞప్తి మేరకు పండగ కంటే ముందే రైలు సర్వీస్ ప్రారంభించాలని తాను చేసిన విజ్ఞప్తికి రైల్వేశాఖమంత్రి తోపాటు అధికారులు అంగీకరించారని ఆయన అన్నారు. శనివారం భీమవరంలోని బిజెపి నర్సాపురం పార్లమెంట్ కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జిల్లాకు రైల్వేలు అత్యంత ముఖ్యమైన రవాణా మార్గాలలో ఒకటి అని, రైల్వేలలో అనేక సమస్యలను పరిష్కరించడం, ముఖ్యంగా నర్సాపురం పార్లమెంట్‌కు వందే భారత్‌ను తీసుకురావడం తన ఎన్నికల హామీలలో ముఖ్యమైనది అన్నారు. నర్సాపురంచెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20677/20678) ఈ నెల 15న ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పండుగకు కంటే ముందే వందే భారత్ రైలు సర్వీస్ సేవల కోసం ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ మంత్రికి, రైల్వే అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైలు సంఖ్య 20677 (చెన్నై నుండి నరసాపురం) డా. ఎం.జీ.ఆర్ చెన్నై సెంట్రల్ నుండి ఉదయం 05.30 గంటలకు బయలుదేరి, రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్ స్టేషన్లలో ఆగి, మధ్యాహ్నం 14.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది అని, రైలు సంఖ్య 20678 (నరసాపురం నుండి చెన్నై) నరసాపురం నుండి మధ్యాహ్నం 14.50 గంటలకు బయలుదేరి, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగి, రాత్రి 23.45 గంటలకు డా. ఎం.జీ.ఆర్ చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది అన్నారు. జిల్లా ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యం, వేగవంతమైన రైలు సర్వీసు అందించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలిపారు. బెంగళూరు నుండి విజయవాడ వరకు నడుస్తుందన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి : రచయిత తంగిరాల సోని

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** కంచికచర్లలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం బహుజన రచయితలు వేదిక , బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కవి , రచయిత తంగిరాల సోని అధ్యక్షతన జరిగింది .ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహమునకు రిక్షా యూనియన్ కార్యదర్శి డోలు చిట్టి, బుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ సలహాదారు పిల్లి స్వామి దాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సోని మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళిని, ఈ దేశం ప్రజాస్వామ్యంగా, దృఢంగా ఉందంటే ఆయన వలనే అని, ఎన్నో కష్టాలు నష్టాలు కోర్చుకొని చదువుకొని ప్రపంచంలోనే మహా మేధావిగా అంబేద్కర్ కొన్ని ఆడుతున్నారని, అస్పృశ్యత జీవితాన్ని ఎదుర్కొనే దానిపై ఎనలేని పోరాటం జరిపి, చదువు ద్వారా ఏదైనా సాధించని ఆయన జీవితమే ఒక నిదర్శనమని , భారత రాజ్యాంగ నిర్మాతగా భారత ప్రజల హృదయాల్లో వున్నారని పేర్కొన్నారు.

# విత్తన చట్టం ఎవరి కోసం?

**సిహెచ్ వి వి రఘుబాబు**

పది వేల ఏండ్ల కిందటనే మన దేశంలో వ్యవసాయం ప్రారంభమైందని చరిత్ర చెప్పున్నది. నాటి నుంచి నేటి వరకు వ్యవసాయ విత్తనాలు ఉత్పత్తి చేసిందే కానీ ఎన్నడూ విత్తనాలు కొనుగోలు చేయలేదు. హరిత విప్లవం తర్వాత హైబ్రిడ్ విత్తనాల పేర్లతో దేశంలో విత్తనాల అమ్మకం, దిగుమతి పెరిగింది. గత ఇరవై, ఇరవైఐదు ఏండ్ల కిందట ప్రతి రైతు ఇల్లు ఒక విత్తన భాండాగారమే. అప్పుడు రైతులు పండించిన పంటలో కొంత మంచి భాగాన్ని విత్తనాలుగా నిల్వ చేసుకొని అవే విత్తనాలను మళ్లీ పెట్టుకొని పెట్టుబడి లేని వ్యవసాయం చేసేవారు. కానీ కొన్నేళ్ల నుండి ప్రభుత్వం, కార్పొరేట్ విత్తన కంపెనీలు క్రమంగా రైతుల దగ్గరి నుంచివిత్తనాలను దూరం చేశాయి. ఇప్పుడు ఏ చిన్న పంట పెట్టుకోవాలన్నా రైతులు కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడవలసి వస్తున్నది. తాజాగా కేంద్రం తీసుకొస్తున్న కొత్త విత్తన చట్టం బిల్లు ముసాయిదా మాత్రం రైతాంగానికి భరోసా ఇవ్వలేకపోయింది. ఈ దేశపు రైతులు, రైతు సంఘాల దశాబ్దాల డిమాండ్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తాజాగా తలపెట్టిన విత్తన చట్టం తాలూకు బిల్లు ముసాయిదా మూడు వారాల కింద విడుదలైంది. ఏమైనా మార్పులు,సూచనలు,సలహాలుంటే డిసెంబర్ 11 వరకు తెలియపర్చవచ్చని ముసాయిదా ప్రతిని ప్రజాక్షేత్రంలో ఉంచింది.రైతులప్రయోజనం అన్న ఆత్మలేకుండా ఉన్న ఈ బిల్లు ముసాయిదాలో ముఖ్యమైన మార్పులు తీసుకురాకుండా ఇదే రూపంలో బిల్లు ఆమోదం పొంది చట్టరూపుసంతరించుకుంటే ప్రమాదమని రైతులు, రైతు నాయకులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి, రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రజాబితాలోని అంశం. రాష్ట్రంలో జరిగే విత్తన పరిశోధనలు, పరిశోధనా కేంద్రాలు, విత్తనోత్పత్తి, పరీక్షలు, క్రయ విక్రయాలు, నాణ్యత, ధరల నిర్ణయం వంటి విషయాలపైనా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలి.

విత్తన చట్టం తీసుకువస్తున్నది విత్తనాన్ని ఉత్పత్తి చేసి, విత్తనాన్ని వినియోగించే రైతుల కోసమా? విత్తనంతో వ్యాపారం చేసే కంపెనీల కోసమా? అన్నది ప్రశ్న. దేశంలో ఎక్కడో ఒక దగ్గర నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను ఏటా చూస్తూనే ఉన్నాం. తాజాగా మెదక్ జిల్లాలోని చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఒక విత్తన కంపెనీ 45 మంది రైతులకు నకిలీ వరి విత్తనాలు విక్రయించింది. వారు సుమారు 100 ఎకరాలలో వరి పంట వేశారు. ఎకరానికి 30 క్వింటాళ్ల చొప్పున దిగుబడి రావాల్సి ఉండగా, 6,7 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. దీంతో ఆ రైతులు ఆత్మహత్యే శరణ్యమని లబోదిబోమంటున్నారు. ఈ నకిలీ విత్తనాలతో పంట దిగుబడి సరిగా రాలేదని, ఆ నకిలీ కంపెనీపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని వారు వాపోవడం గమనార్హం. నకిలీ విత్తనాల కంపెనీలను అరికట్టే సరైన వ్యవస్థ లేకనే రైతులు నష్టపోతున్నారనేది నిర్వివాదాంశం. విత్తనాల ధర భారం అవుతుండటంతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్టు ఒక అంచనా. దేశవ్యాప్తంగా 540 విత్తన కంపెనీలున్నాయి. అవి ఏటా దాదాపు రూ.65 నుంచి రూ.70 వేల కోట్ల విత్తన వ్యాపారం చేస్తున్నాయని ఒక అంచనా! వ్యవ సాయానికి భూమి ఎంత ముఖ్యమైనదో విత్తనం కూడా అంతే ముఖ్యమైనది. ఇది గమనించిన విత్తన కంపెనీలు ఏటా రూ.5 వేల కోట్ల నకిలీ విత్తనాలు అమ్ముతున్నాయని తెలుస్తున్నది. ఇక కేంద్ర వ్యవసాయశాఖ విత్తన బిల్లు 2025ను ప్రవేశపెట్టనున్నది. ఇందుకోసం డిసెంబర్ 11 వరకు సూచనలు చేయవలసిందిగా రైతులు, రైతు సంఘాలను కోరుతూ కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. ఈ బిల్లు సాగుదారుల కోసమా? కార్పొరేట్ల కోసమా? అని రైతులు, రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికడుతుందని చెప్తూనే కార్పొరేట్ పక్షపాతం వహిస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విత్తన రంగాన్ని నియంత్రించే నిబంధనలను సమూలంగా మార్చడానికి భారత ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విత్తనాల బిల్లు 2025 ద్వారా 1966 విత్తనాల చట్టం, 1983 విత్తన నియంత్రణ ఉత్తర్వులను భర్తీచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నది. కొత్త చట్టం నాణ్యమైన విత్తనాల సరఫరాను మెరుగుపరుస్తుందని, నకిలీలను అరికడుతుందని, రైతులకు ఎక్కువ రక్షణ కల్పిస్తుందని అధికారులు చెప్తున్నారు. ఆనాటి పరిస్థితుల్ని బట్టి 1966లో వచ్చిన విత్తన చట్టం 1983లో వచ్చిన విత్తన నియంత్రణ చట్టం అమలవుతున్న క్రమంలో వ్యవసాయంలో ఎన్నో మార్పులు వచ్చాయి. వ్యవసాయ స్వరూపమే




సమగ్రంగా మారింది. మారిన పరిస్థితుల్ని బట్టి పలు విదేశీ, స్వదేశీ విత్తన కంపెనీలు మొత్తం వ్యవస్థను గుప్పెట్లోకి తీసుకున్నాయి. 1990ల నుంచి జరుగుతున్న పరిణామంలో 2004లో, 2010లో, 2017లో, 2019లో ఇలా పలుమార్లు కొత్త చట్టం తెచ్చేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. 2017లో తెలంగాణ ప్రభుత్వం చట్టం తెచ్చేందుకు చేసిన యత్నమూ విఫలమైంది. దశాబ్దాల కార్పొరేట్ శక్తుల ఒత్తిళ్లను అధిగమించి ఇప్పుడొక కొత్త చట్టం అంటూ వస్తే అది వారికి ప్రయోజనకరంగా కాకుండా రైతులకు మేలు చేసేదిగా ఉండాలి. రైతు హక్కుల్ని కాపాడి వ్యవసాయాన్ని గట్టెక్కిచ్చేదిగా ఉండాలని సమాజం కోరుకుంటోంది. కానీ, 2004, 2019లో మునుపటి ప్రయత్నాల మాదిరిగానే, ఈ బిల్లు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నది. రైతు సంఘాలు, విత్తన నిపుణులు, పౌర సమాజ సంస్థలు సాధారణ సాగుదారుల కంటే, ముఖ్యంగా సంప్రదాయ, రసాయన రహిత వ్యవసాయంపై ఆధారపడే వారి కంటే విత్తన కంపెనీలు, వ్యవసాయ వ్యాపారాలకే ఈ చట్టం మేలు చేస్తుందంటున్నారు.అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు మాత్రమే విత్తనాల ధరల నియంత్రణకు అవకాశం (సెక్షన్ 22) ప్రతిపాదించారు. విత్తనాల విక్రయ ప్రక్రియలో మాధ్యమికంగా ఉండే డీలరు, డిస్ట్రిబ్యూటర్, సెల్లర్ వంటి వారిని జాగ్రత్తగా ప్రస్తావించిన బిల్లు ముసాయిదా విత్తన ఉత్పత్తి రైతును, పంటల్ని వాణిజ్యస్థాయిలో పండించే రైతును సదరు విత్తన కొనుగోలుదారులుగా మాత్రం ప్రస్తావించలేదు. వారి హక్కుల గురించిగాని, తగు భద్రత గురించిగాని ముసాయిదాలో ఎక్కడా లేదు. కేంద్ర వ్యవసాయోత్పత్తుల ఖర్చుల ధరల నియంత్రణ కమిషన్ తాజా ధరల నివేదిక ప్రకారం రాష్ట్రంలో, దేశంలో విత్తన ధరలు ప్రతి ఏటా వ్యవసాయ ఇతర ఖర్చులకన్నా వేగంగా పెరుగుతున్నాయి. బ్రాండెడ్ కంపెనీలకు విత్తనాలు ఉత్పత్తి చేసిచ్చే రైతులకు చెల్లించే ధరలకు, వాటిని అంతిమంగా వినియోగ రైతులకు అమ్మే ధరలకు పొంతనే ఉండడం లేదు. ఈ అంశాన్ని సంబంధాన్ని బిల్లులో నిర్దేశించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఇది లేకపోవడం వల్లే ఒకవైపు విత్తనోత్పత్తి రైతులు, మరొకవైపు విత్తనాలు కొనుగోలుచేసి వాణిజ్య స్థాయిలో పంటలు పండించే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారు. పరిస్థితులు వికటించినప్పుడు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అత్యవసరాల్లోనే కాకుండా సాధారణ సమయాల్లో కూడా ఈ ధరలపైన నిఘా, నియంత్రణ ఉండేలా ముసాయిదాను మార్చాలనే సూచన వస్తోంది. విత్తన లోపంవల్ల పంట నష్టపోయినప్పుడు రైతుకు నష్టపరిహారం అంశాన్ని కూడా చట్టబద్ధం చేయాలనేది గట్టి ప్రతిపాదనగా ఉంది. పరిశోధనలు, పలు ధ్రువీకరణాల తర్వాత వివిధ రకాల విత్తనాలతో పంటలు పండించే ప్రక్రియలో పాల్గొనే ఇతరేతరులే కాకుండా మౌలికమైన రైతులు వారి ప్రయోజనాల పరిరక్షణ అంశాలన్నీ చట్టంలో పొందుపర్చాలి. నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసి సరఫరా చేసిన వ్యక్తులకులేదా కంపెనీలకు కఠినమైన శిక్షలను తక్షణమే అమలు చేయాలి. పంట నష్టపోయిన రైతులకు పరిహారం పొందడానికి సులభమైన మార్గం ఉండాలి. స్థానిక మండల వ్యవసాయాధికారి నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఒక నెలలోపు అందించే విధంగా చట్టం ఉండాలి. విత్తనాల ధరలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. విత్తనాల ఉత్పత్తిపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలి. విత్తనాలపై కృత్రిమ కొరత సృష్టిస్తే భవిష్యత్తులో ఆ కంపెనీకి అనుమతులు ఇవ్వకూడదు. దేశీయ లేదా సంప్రదాయ విత్తనాలను కాపాడుకొని భద్రపరిచే విధానం చట్టంలో ఉండాలి. రైతులు పాత పద్ధతుల్లో విత్తనాలను కాపాడుకునే పద్ధతిని ప్రోత్సహించాలి. 60 శాతంపైగా జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడ్డ దేశం మనది. అలాంటి మన దేశంలో ప్రధానమైన విత్తన చట్టాన్ని సవరణ చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో చర్చలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రైతులు, సంఘాలు, మేధావుల నుండి అభిప్రాయాలు తీసుకొని చట్ట సవరణ చేయాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ●

# ‘టిఫిన్’ అరిగిందా!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

ముఖ్యమంత్రి సీటు వదలనంటున్నవారొకరు, ఆ సీటే కావాలనుకొంటున్నవారొకరు.. వారిద్దరూ కలిసి రెండు సార్లు ప్రశాంతంగా ‘టిఫిన్’ చేశారు. అయిపోయి బయటకు వచ్చాక ‘అబ్బే! మామధ్య విభేదాలేం ఉన్నాయి! అంతా బాగు బాగు’ అంటూ మీడియా ముందు నవ్వు ముఖాలతో కనిపించి వెళ్లిపోయారు. అయితే ‘అసలు’ సమస్య పరిష్కారమైందా! అన్నదే అందరిలోను వదలని సందేహం. దానికి ముందు రెండు శిబిరాలలోను అనుచరగణం వాదోపవాదాలు, ఎత్తులు పై ఎత్తులతో వేడెక్కిపోయారు. ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద ఎవరి ప్రయత్నాలు వారుచేశారు.నాయకులిద్దరూ కూడా అధిష్ఠాన పెద్దలతోరెండు మూడు దఫాలుగా ప్రత్యక్ష చర్చలే జరిపారు. అలాంటి భేటీల సమయంలో రెండుసార్లు ఒక రికొకరు ఎదురు పడినా కనీసం పలుకరించుకో కుండానే ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. అప్పుడే అంతా అనుకున్నారు ఈసారి కచ్చితంగా ఏదో జరుగబోతోందని. మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్ ఏం హామీలిచ్చారో తెలియదు కానీ ఒక్కసారిగా ఇద్దరూ ‘గప్ చుప్’ అయినట్లుగా కనిపించారు. దానికి నిదర్శనంగా నవంబరు 29న ఉదయం డికె ముఖ్యమంత్రిసిద్దరామయ్య నివాసానికి వెళ్లి ‘సంతృప్తి’గా ‘టిఫిన్’ చేసి వచ్చారు. ఆ సందర్భంగా వారిద్దరూ 40 నిమిషాల పాటు చర్చించుకొన్నట్లు సమాచారం. ఇద్దరూ కలిసి తర్వాత మీడియాతో కూడా మాట్లాడారు. తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవనీ, ఇక ముందు రావనీ సిద్దరామయ్య స్పష్టం చేశారు. దానిపై ఆశ్చర్యపోవడం మీడియా ప్రతినిధులవంతయింది. ఏదో సంచలన ప్రకటన చేస్తారను కొంటే చాలా సాదాసీదాగా నవ్వుతూ వారిద్దరూ కనిపించడంతో ఇన్ని రోజులూ జరిగిన వివాద ప్రచారమంతా నిజమా, కాదా అనే సందేహం కూడా చాలా మందిలో కలిగింది. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామనీ, టిఫిన్ తింటూ అదే మాట్లాడుకొన్నామనీ మీడియా వారి ప్రశ్నలకు సమాధానంగా వారుచెప్పారు. అంతవరకు బాగానేఉంది. ఈ ‘టిఫిన్’ రాజకీయం వెనుక..డికె విధేయులకు మరిన్ని మంత్రి పదవులు లభిస్తాయనీ, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షునిగా డికె కొనసాగడానికి హామీ లభించిందనే ప్రచారం జరిగింది. అయితే రెండో దఫా అధిష్ఠాన చర్చలలో బుజ్జగింపులతో పాటు హెచ్చరికలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో ఏమనుకున్నారో ఏమో! తర్వాత నాలుగు రోజులకు డిసెంబరు 2న డికె, సిద్దరామయ్య ఇద్దరూ మళ్లీ ‘టిఫిన్’ సమావేశం జరిపారు. ‘సంతృప్తికరం’ గానే టిఫిన్ చేసినట్లు ఇద్దరూ మీడియాతో చెప్పారు. రెండోసారి టిఫిన్ కోసం డికె నివాసానికి సిద్దరామయ్య వచ్చారు. టిఫిన్ తిన్నాక ఇద్దరూ మీడియాతో మాట్లాడుతూ‘మేమిద్దరం ఒక్కటే. అధిష్ఠానం చెప్పినట్లే నడుచుకొంటాం. ఎటువంటి గందరగోళానికి ఇక తావు లేదు. మీరు కూడా ఏవేవో ఆలోచించకండి’ అని చెప్పి



సిద్దరామయ్య, శివకుమార్


నిష్క్రమించారు. అక్కడితో కథకంచికి చేరిందా, లేక ‘కావేరి’ (సిఎం అధికార నివాసం)లో మరుగుతోందా? అన్నదే తేలకుండా ఉంది. తర్వాత రెండు రోజులకు మంగుళూరులో జరిగిన ఓ సమావేశం తర్వాత అధిష్ఠాన నేత వేణుగోపాల్‌తో సిద్దరామయ్య సుదీర్ఘ భేటీ యే జరిపారు. ఆయన మరికొన్ని సూచనలేవో చేశారనీ, ఇప్పుడు వాటిపై ఉభయ నేతల అనుచరుల మధ్య వాడివేడిగా చర్చలు జరుగుతున్నాయనీ తెలుస్తోంది. అయితే ఒకటి మాత్రం వాస్తవం. డికె తన అనుచరగణంతో చేసిన ‘బల ప్రదర్శన’ కంటే సిద్దరామయ్య చేసిన ‘కుల ప్రదర్శన’ ప్రభావమే అధిష్ఠానంపై ఎక్కువ కనిపించినట్లుగా తెలుస్తోంది. డికెకు ఆర్థికంగా సంపన్నమైన అనుచరగణం గణనీయంగానే ఉంది. కానీ సిద్దరామయ్యకు ‘అహిందా’బలం అధికంగాఉంది. అంటే మైనారిటీలు, బిసిలు, దళితుల గణం. సీట్లు గెలవాలంటే వారి ఓట్లే ప్రధానం. డికెకు ముఖ్యమంత్రి సింహాసనం అప్పగిస్తే మరో రెండే ళ్లలో జరిగే ఎన్నికల్లో ఫలితాలు వికటిస్తే పార్టీ పెద్ద ప్రమాదంలో పడుతుందనే ఆలోచనతోనో, లేక సిదరామయ్య మరో పార్టీలోకి వెళ్తే కాంగ్రెస్ మళ్లీ బలహీనమవుతుందనో.. మొత్తానికివారిద్దరి చేత ఒకే టేబుల్‌పై టిఫిన్ తినిపించింది. రెండున్నరేళ్ల క్రితం అధిష్ఠానం తమకు హామీఇచ్చిందనీ, దాని ప్రకారం డికెను సిఎం చేయకపోతే తాము నిద్రపోమనీ అనుచరులు అంటూనే ఉన్నారు. డికె కూడా చాలా సార్లు ఆరకమైన ధోరణితోనే మాట్లాడారు. ‘భగవంతుడు ఏమను కుంటున్నాడో ఎవరికి తెలుసు!’ అనికూడా చాలాసార్లు ఆయన వ్యాఖ్యానించారు. దాని అంతరార్థం తేలికగానే అర్థమవుతుంది. సామాజికంగా వొక్కళిగల మద్దతు డికెకు ఎక్కువగా ఉంటే, ‘అహిందా’ బలం సిద్దరామయ్యకు ఉంది. ఆమధ్య జరిగిన కుల గణన ప్రకారం వొక్కళిగల జనాభా దాదాపు 9 శాతంగా తేలింది. కానీ‘అహిందా’లు 24 శాతం వరకు ఉన్నారు.అంటే అధికార పంపకం జరిగితే సమీకరణాలు మారిపోయే అవకాశం ఉంటుంది. మరో రెండు సంవత్సరాలు ‘యథాతథ స్థితి’ కొనసాగిస్తే, మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈసారి డికెకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామనీ, అప్పుడు సిద్దరామయ్య కూడా బేషరతుగామద్దతు ఇస్తారనీ అధిష్ఠానం ‘గట్టిగా’ చెప్పడం వల్లనే ‘టిఫిన్’ భేటీకి డికె వచ్చారనీ, సిద్దరామయ్య కూడా అభ్యంతరం చెప్పలేదనీ అంటున్నారు. ఇద్దరి మధ్య ‘తాత్కాలిక సంధి’ కుదిరినా, అది ఎన్నికల సమయానికి ఎటువంటి ప్రభావం చూపుతుందో ఇప్పుడే చెప్పలేం. ఈలోగా అధిష్ఠానం వైఖరి ఎలా మారుతుందో కూడా చెప్పలేం. కాంగ్రెస్ ఇప్పటికే చాలా కష్టకాలంలో ఉంది. బీహార్ దెబ్బ నుంచి బయటపడలేకపోతోంది. ఈ దశలో కర్ణాటక కూడా తలనొప్పి అయితే తట్టుకోవడం కష్టమే. అందుకే అధినాయకులిద్దరినీ ‘టిఫిన్’ కు ఒప్పించి ఉంటుంది. అయితే వారిద్దరూ తిన్న ‘టిఫిన్’ అరిగిందో, లేదో ముందు ముందు తెలుస్తుంది. ●

# ఫిఫా ‘శాంతి’ కపోతం!

అమెరికా

**గన్ని మోహన్**

నోబెల్ శాంతిపురస్కారం కోసం తహతహలాడిన అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్‌ట్రంప్ కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రపంచంలో ఎనిమిది యుద్ధాలను నివారించానని, దీనివల్ల కోట్లాదిమంది ప్రాణనష్టం నివారించగలిగినట్లు చెప్పుకున్న ట్రంప్ శాంతి పురస్కారం అంటూ వస్తే తనకే రావాలని పలు పర్యాయాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. కేవలం ఎనిమిది నెలల్లోనే ఎనిమిది యుద్ధాలునివారించానని, భారత్ పాకిస్థాన్‌ల మధ్య జరిగిన యుద్ధం కూడా తానే జోక్యం చేసుకుని నివారించానని ప్రకటించిన సంగతి తెలిసిందే.శాంతి నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టానని అందువల్ల నోబెల్ శాంతిపురస్కారంఅంటూ ఇస్తే తనకే ఇవ్వాల్సి ఉంటుందని కూడా చెప్పుకున్న ట్రంప్ ఆశలు నెరవేరలేదు. అలాగే వైట్ హౌస్ కూడా శాంతిపురస్కారానికి తమ అధ్యక్షుడు ట్రంప్ అన్నివిధాలా అర్హులని ఈసారి శాంతి పురస్కారం అంటూ వస్తే అమెరికా అధ్యక్షుడికే దక్కాలని వైట్‌హౌస్ మీడియా సెక్రటరీ కూడా విన్నవించారు. అన్నింటికీ భిన్నంగా వెనిజులా ప్రతిపక్ష నేత, వెనిజులా ఉక్కుమహిళగా పేరుపొందిన మరియా కొరినా మచాడోకు దక్కింది. ట్రంప్ లాబీయింగ్ ఎక్కడా పనిచేయలేదు. పైగా నార్వేలోని నోబెల్ కమిటీ కూడా తాము లాబీయింగ్‌లను పరిగణనలోనికి తీసుకోబోమని అయితే ప్రతిపాదనలు ఎండార్స్‌మెంట్లు స్వీకరిస్తామని మాత్రమే ప్రకటించింది. ఇందుకు తగినట్లుగానే ట్రంప్‌నకు శాంతిపురస్కారం ఇవ్వాలంటూ పాకిస్థాన్, ఇజ్రాయెల్, ఆఫ్రికా ఖండంలోని మరికొన్ని దేశాలు ఇంచుమించుగా మొత్తం 15కి పైగా దేశాలు ఎండార్స్‌మెంట్ ఇచ్చాయి. ఇవేమీ పనిచేయలేదు సరికదా ట్రంప్ పేరును కనీసం పరిగణనలోనికి కూడా తీసుకోలేదు.అయితేనార్వేలోని నోబెల్‌కమిటీ పురస్కారాన్ని ప్రకటించకపోయినా ఫిఫా వరల్డ్‌కప్ కమిటీ మాత్రం ఈసారి నోబెల్‌కు శాంతిపురస్కారాన్ని ప్రకటించింది.ఫిఫా ప్రపంచ పోటీల సందర్భంగా కమిటీ ఛైర్మన్‌తన నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రపంచదేశాల మధ్య యుద్ధాన్ని నివారించి ఆదేశాల్లో ప్రాణనష్టం జరక్కుండా మధ్యవర్తిత్వం నెరపి ట్రంప్ ఎనలేని కృషిచేసారని అందుకే తాము ఈ ఏడాదినుంచి ప్రవేశపెట్టిన ‘శాంతి’ పురస్కారం మొదటిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కే ప్రధానం చేస్తున్నట్లు ప్రకటించారు. వాషింగ్టన్ డిసిలోని కెన్నడీ సెంటర్‌లో పోటీల డ్రా సందర్భంగాఫిఫా ట్రోఫీని ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్‌ను ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్‌ఫాంటినో శాంతిదూతగా అభివర్ణిస్తూ ఈఏడాదిశాంతి బమహుమతి ఆయనకే ప్రధానంచేస్తున్నట్లు ప్రకటించారు. ప్రపంచ ఫుట్‌బాల్ కమిటీగా ఉన్న ఫిఫా ఈ ఏడాది నుంచే తొలిసారి శాంతిబహుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. ఫుట్‌బాల్ ప్రపంచాన్ని ఏకం చేస్తుందని, ఫిఫాకు ఇదొక గుర్తింపుఅని గియానీ చెపుతూ ప్రపంచ శాంతి కోసం అవిరళకృషి చేసిన వారికి తన చర్యలతోప్రపంచాన్ని ఏకంచేసే వారికి ఈబహుమతి ఇస్తామని వెల్లడించారు. ఫిఫాగౌరవంతోపాటు కోట్లాదిమంది ఫుట్‌బాల్ అభిమానుల తరఫునఈ బహుమతి ప్రధానం జరుగుతుందని ఫిఫాచీఫ్ చెప్పుకొచ్చారు. ఎప్పటిలాగే ట్రంప్‌నకు వ్యతిరేకంగా విమర్శలు వెల్లువెత్తాయి. హ్యూమన్‌రైట్స్ వాచ్ అవార్డు ఎంపికలో పారదర్శకత లేదని, నామినీలు,జ్యూరిసభ్యులు ఎక్కడని ప్రశ్నించింది.యూరోపియన్ యూనియన్‌లోని పలుదేశాల సభ్యత్వం ఉన్న ఫిఫాఫ్రాన్స్ కేంద్రంగా పనిచేస్తుంది. అయితే ప్రస్తుతం స్విట్జర్లాండ్ నగరం జ్యూరిచ్‌ కేంద్రంగా పనిచేస్తూ ప్రతిఏటా ప్రపంచకప్ పోటీలు నిర్వహిస్తుంది.ఇక శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ చెపుతున్న యుద్ధాలను ఒకసారి పరిగణనలోనికి తీసుకుంటే ప్రస్తుతం కొనసాగుతున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధంతోపాటు పాలస్తీనా గాజా ఇజ్రాయెల్ మారణకాండ, కాంగో రువాండాల మధ్య యుద్ధం,థాయిలాండ్ కాంబోడియా, ఆర్మేనియా అజర్ బైజాన్‌ల ఉద్రిక్తతలు, ఈజిప్ట ఇథియోపియాల్లో నెలకొన్న హింస, ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య దాడులు, సెర్బియా కొసావోల మధ్య దౌత్యం వంటివి చెపుతుంటారు. నిజానికి ఉక్రెయిన్ రష్యా,పాలస్తీనా గాజా ఇజ్రాయెల్ మినహా ఇతర వివాదాలన్నీ కూడా ఎక్కువశాతం కొన్ని రోజులకే పరిమితం అయ్యాయి. వీటిలోట్రంప్ జోక్యం నిజమే అయినా ఎక్కువశాతం వాటిపై ఆంక్షలు ఉంటాయని, లేదా సుంకాలు విధిస్తామనో, సైనిక చర్యలు తప్పవన్న హెచ్చరికలతోనే దారికి తెచ్చుకున్నట్లు రాజకీయ పండితులు చెపుతుంటారు. వీటిలో ట్రంప్ చెపుతున్న శాంతి కార్యాచరణ ఎక్కడా ఉండదని నయాన్నో భయాన్నో సర్దిచెప్పడం మాత్రమే ఉందని కూడా వారు విశ్లేషించారు. వారు చెపుతున్నట్లుగానే ట్రంప్ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ట్రెజరీ నింపే పనిలో పడ్డారు. సుంకాలపై సుంకాలు ఎడాపెడా విధిస్తూ ప్రపంచదేశాల్లో ఆర్థిక కల్లోలం సృష్టించారనే చెప్పాలి. యుద్ధాల విరమణకు ఉద్రిక్తతలు చల్లార్చేందుకు ఈ సుంకాలనే అస్త్రంగా ప్రయోగించారు. ట్రంప్ చెపుతున్నట్లు పాక్, భారత్ యుద్ధం ముగించేందుకు 200శాతం సుంకాలు వేస్తామని హెచ్చరించినట్లు తానే స్వయంగా వెల్లడించారు. సుమారు ఒక 20 పర్యాయాలకుపైగా ట్రంప్ భారత్ పాకిస్థాన్ యుద్ధంపై తానే మధ్యవర్తిత్వం చేసానని ప్రకటించుకున్నారు. అయితే భారత్ ట్రంప్ ప్రకటించిన ప్రతిసారి కూడా ఎవ్వరి జోక్యంలేదని, మూడో దేశం జోక్యం అనుమతించబోమని కూడా స్పష్టంచేసింది. అయినా ఫిఫాశాంతి బహుమతి సమయంలో కూడా మళ్లీ ట్రంప్ అదే పాట పాడారు. ఒక విధంగా చూస్తే ట్రంప్ చేసిన యత్నాలు శాంతి కార్యాచరణ కిందకు రావు. పైగా ఇరాన్ పైజరిపిన అణువిధ్వంసం తెరపైకి వస్తున్నారు. అందుకనే నార్వేనోబెల్ కమిటీ ట్రంప్ పేరును కనీసం పరిగణనలోనికి కూడాతీసుకోలేదు. మొత్తం మీద నార్వే కమిటీ ఇవ్వకపోయినాఫిఫా వరల్డ్ కమిటీ మాత్రం ‘ఫిఫా పీస్‌ప్రైజ్’ పేరిట అవార్డునిచ్చి ట్రంప్ మదిలో చిరకాలంగా దాగి ఉన్న శాంతి కలలను సాకారం చేసింది. ●



ట్రంప్

# విధి నిర్వహణ సరేసరి, హక్కుల మాటేమిటి?



**రామ కిష్టయ్య సంగనభట్ల**

పదిహేడు వందల డెబ్బై రెండులో డిసెంబర్ 7వ తేదీన భారత దేశం లో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీప్రవేశ పెట్టింది.1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, 17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది.భారతదేశంలోని పోలీసు సంస్థలగురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటం ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టం 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు,ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్లు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బైఏడు వసంతాలు దాటినా వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్లుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాతకూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే.ఉన్న పోలీసు ఉద్యోగులు,వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు,పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి.అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణ లో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండే ది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘట నలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాల్సి వస్తుందో తెలియని స్థితిలో,ఎక్కడికి వెళ్లా లో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యు లకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు



అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో,అంకితభావంతో విధులను నిర్వ ర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయ నేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో ‘ధర్మవీర కమిషన్’ సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు ‘స్వీయ రక్షణే’ నేటి పరిస్థితుల్లోకరవు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు.

అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈశాఖ ఉద్యోగులకుఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతుల తో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారం లో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్యకృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజులముందే ఆ ప్రాంతానికి వెళ్లి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్లే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. వీటన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో,అంకితభావంతో విధులను నిర్వ ర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయ నేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో ‘ధర్మవీర కమిషన్’ సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు ‘స్వీయ రక్షణే’ నేటి పరిస్థితుల్లోకరవు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషిచేసింది. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్తవాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతిపోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600టాటా సుమోలు,1600 ఇన్నోవా కార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లకు 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్లకు 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేలచొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల‘హోంగార్డు’లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపైదృష్టి సారించలేకపోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ప్రధానంగా ‘మీ వెంటే మేము న్నాం’ అంటూ వారికి అన్ని విధాలా అభయ హస్తం అందిస్తూ,‘మీసంక్షేమమే మాకుముఖ్యం’ అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# దేశ ప్రజలందరూ సమాన హక్కులతో జీవించేలా రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతుడు డాక్టర్ అంబేద్కర్

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 6 , ప్రభాతవార్త :** భారతదేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ పరమైన వాతావరణంలో సమాన హక్కుల కలుగి జీవించే విధంగా భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం



లాడ్జి సెంటర్ లో ఉన్న ఆయన విగ్రహానికి మేయర్ కోవెలమూరి రవీంద్రరావు పాటు జాయింట్ కలెక్టర్ అశుతోస్ శ్రీ వాస్తవ, నగర కమిషనర్ ఫుల్ శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, నగర డిప్యూటీ మేయర్ షజీలా, ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, వాడు అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు అందించాలన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం మనందరి అదృష్టం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారానే దేశంలో అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలన జరిగే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రాజ్యాంగం ద్వారానే అనేక సంస్కరణలు తీసుకొని వస్తూ పేదలకు అనేక విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, నగర కార్పొరేటర్లు, దళిత సంఘాల నాయకులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లు దక్కించుకున్న ఏజెన్సీలకు మాత్రమే చికెన్ వ్యర్థాలు అందించాలి : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : గుంటూరు నగరంలో చికెన్ షాపుల నుంచి వచ్చే వ్యర్థాలు, మాంసం, చేపల నుంచి వచ్చే వ్యర్థాలు టెండర్లు దక్కించుకున్న ఏజెన్సీలకు మాత్రమే అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం తన క్యాంపు



కార్యాలయంలో చికెన్ షాపుల అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజారోగ్య విభాగం అధికారులు, వ్యర్థాలు తరలించేందుకు టెండర్లు దక్కించుకున్న ఏజెన్సీలు తరఫున రఫీ అనే వ్యక్తితో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ వ్యర్థాలను అనధికారక వ్యక్తులకు ఇవ్వటం ఆపేయాలని, టెండర్లు దక్కించుకున్న వారికి మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. ఈ వ్యర్థాలు అనధికారిక వ్యక్తులకు ఇవ్వటం వల్ల తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయని, వ్యర్థాలు తీసుకెళ్లే క్రమంలో జాగ్రత్తలు తీసుకోకుండా వెళ్ళటం వల్ల కిందపడి రోడ్లన్నీ రాతక తయారవుతున్నాయన్నారు. ఆ కింద పడిన వాటిని వీధి కుక్కలు తినడం వల్ల అవి లేని సమయంలో జనాల మీదకు ఏకబడుతున్నాయని వివరించారు. దీంతో చికెన్ స్టాల్ యజమానులు మాట్లాడుతూ స్థలం కేటాయిస్తే వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ కు తెలిపారు. దీంతో స్పందించిన కమిషనర్ వీటికి సంబంధించి ప్రతిపాదన సిద్ధం చేసి ఇవ్వాలని పరిశీలించాక ఒక నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కమిషనర్ ను కలిసిన వారిలో జిల్లా బాయిలర్, చికెన్ స్టాల్స్ ప్రెసిడెంట్ కిషోర్, పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సురేష్, చికెన్ వ్యర్థాలు తరలించడానికి టెండర్లు పొందిన ఏజెన్సీలకు తరపున రఫీ అనే వ్యక్తి పాల్గొన్నారు.

# మహానటి సావిత్రి సేవలు చిరస్మరణీయం

రేపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:సామాన్య పేద కుటుంబంలో జన్మించి అసామాన్య నటనలో మహానటిగా చరిత్రలో నిలిచిన సావిత్రి చిరస్మరణీయురాలని ప్రధానోపాధ్యాయుడు వి.బదరీనాథ్ అన్నారు.మండలంలోని వడ్డివారిపాలెం శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 1962లో పాఠశాల స్థాపనకు ప్రధానదాతగా సేవలు అందించటం ప్రశంసనీయమన్నారు.సర్పంచ్ వడ్డి లక్ష్మీలక్ష్మీజీ



మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో ఉన్నత స్థాయిలో స్థిరపడటం గర్వకారణమన్నారు.ప్రస్తుతం వడ్డివారిపాలెం పరిసర ప్రాంత విద్యార్థులు రవాణా సౌకర్యం లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.బిసి హాస్టల్ ఏర్పాటు చేస్తే విద్యారు ్థలకు సౌకర్యంగా ఉంటుందని లక్ష్మీలక్ష్మీజీ సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వి.హనుమంతరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.విశిష్ట అతిథులు అబ్బు రామనాథం,కె.అనిల్ బెనర్జీలు రూ.1.25 లక్షలతో విద్యార్థులు,ఉపాధ్యాయుల కోసం మేజా బల్లలు ఏర్పాటు చేశారు.మచిలీపట్నం సావిత్రి కళాస్రవంతి అధ్యక్షుడు బి.ప్రభాకర్,కె.ఈశ్వరరావు,శివకుమార్,ఎం.ఉదయభాస్కర్ తదితరులు మహానటి సావిత్రి సేవలను కొనియాడారు.విద్యార్థులచే ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యప్రదర్శన,జానపద నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకర్షించాయి.గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.25 వేలు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టి.రమణ, జి.అంకమ్మ, ఎం.బాబూరావు,ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్,ఎన్.వెంకటేశ్వరరావు,టి.శ్రీనివాసరావు పాల్గొనా న్నరు.

## భారత దేశం గర్వించదగ్గ గొప్పమేధావి అంబేద్కర్



గుంటూరు కల్చరల్,డిసెంబర్ 6,ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒక అణగారిన వర్గాలకి మాత్రమే కాదు,భారతదేశం మొత్తానికి నాయకుడని,దేశం గరి ్వంచదగ్గ గొప్పవ్యక్తుల్లో మొదటివాడని,గొప్పమేధావి,దార్శనికుడని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.విశ్లేషకులు,సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం ,విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య, విశ్రాంత అధికారి మల్లేశ్వరరావు,సంస్థ సీనియర్ సభ్యులు మురళీకృష్ణ,జనార్ధన్‌రావు,పీటర్,తదితరులు నివాళులర్పించారు.



## రూరల్ మండలం వైసిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా తుమ్మల

గుంటూరు, డిసెంబర్ 6, ప్రభాత వార్త : ప్రత్తిపాడు నియోజకవర్గం, వైసీపీ గుంటూరు రూరల్ మండలం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా ఏటుకూరు గ్రామానికి చెందిన యువనేత తుమ్మల రవితేజను నియమించినట్లు వైకాపా నేతలు తెలిపారు. రవితేజ మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భావం నుండి గుంటూరు జిల్లా యువజన విభాగంలో గతంలో పనిచేసినట్లు తెలిపారు. తన సేవలను గుర్తించిన వైసీపీ జిల్లా కమిటీ నేతలు గుంటూరు రూరల్ మండలం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా నియమించినట్లు వివరించారు. పార్టీ పరంగా అధిష్టానం ఏ బాధ్యతలు అప్పజెప్పినా శిరసా వహించి తన విధులను సక్రంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతిపాడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, నరసరావుపేట, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 'అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం'

ప్రత్తిపాడు, డిసెంబర్ 6, ప్రభాత వార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్తిపాడు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం



వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమన్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ నేతలు కారుమూరి బెనార్డు, వీరయ్య మాదిగ, కొమరాల శ్రీనివాస్, ప్రత్తిపాటి దేవరాజు, కారసాల వీరబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓలేటి భూషణం మాదిగ, జిల్లా కార్యదర్శి దేవరకొండ బాబురావు, మండల యువసేన నాయకులు ఈర్నపాటి మోషే, సీనియర్ నాయకులు పాటిబండ్ల ఏసుదాసు, రూరల్ మండలం గౌరవ అధ్యక్షుడు సిద్దిల ఇజ్రాయిల్, బసవరాజు మాల, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త





ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ: టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసి సందర్భంగా ప్రజల నుంచి వినతలు అందుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సిఎం సమావేశమయ్యారు. (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# ఏఎన్‌యు యూత్ ఫెస్టివల్‌కు విస్తృత ఏర్పాట్లు

**- ఈనెల 8 నుంచి మూడు రోజులపాలు**

**- ప్రారంభోత్సవ అతిథిగా మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్.థమన్**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు6, ప్రభాతవార్త: ఏఎన్‌యు యూత్ ఫెస్టివల్ 2025-26కు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓఎస్‌డి (స్టూడెంట్ ఎఫైర్స్) ఆచార్య ఆర్‌వి.ఎస్ఎస్ఎన్.రవికుమార్ పేర్కొన్నారు. శనివారం యూత్ ఫెస్టివల్ నిర్వహణ ఆర్ట్స్ కళాశాల



ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, యూత్ ఫెస్టివల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్‌లతో కలిసి యూత్ ఫెస్టివల్ ఏర్పాట్లపై రెక్టార్ ఛాంబర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఓఎస్‌డి మాట్లాడుతూ 50ఏళ్ళ ఏఎన్‌యు ప్రతిష్టాత్మకంగా యూత్ ఫెస్టివల్ నిర్వహిస్తుందన్నారు. వర్సిటీ కళాశాలలతో పాటు అనుబంద కళాశాలలు కూడా ఇందులో భాగస్వాములుగా ఉంటాయని వివరించారు. ఇప్పటి వరకు 650మంది విద్యార్థులు వివిధ కళాశాలల నుంచి పాల్గొనేందుకు అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ ఎస్.ఎస్.థమన్ వస్తున్నట్లు చెప్పారు. ఏఎన్‌యులో మంచి ప్రదర్శన ఇచ్చి సౌత్‌జోన్, ఆలిండియా స్థాయిలో విద్యార్థి కళాకారులు రాణించి వర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏఎన్‌యు 2024లో సౌత్‌జోన్‌లో రెండు, ఆలిండియా స్థాయిలో ఒక పతకం సాధించినట్లు పేర్కొన్నారు. 3ఏళ్ళ క్రితం వర్సిటీలో ప్రారంభించిన ఫైన్ ఆర్ట్స్, లలిత కళల విభాగాల ఏర్పాటుతో విద్యార్థులు రాణించడం జరుగుతుందన్నారు. ఈసారి కూడా మంచి ప్రదర్శన చేయాలని సూచించారు. యూత్ ఫెస్టివల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ కి అనుబంద కళాశాలల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. వర్సిటీలో ఉన్న అంతర కళాశాలల విద్యార్థులకు కూడా పోటీలు నిర్వహించి టీములుగా విభజించినట్లు పేర్కొన్నారు. పోటీలను పారదర్శకంగా నిర్వహించేందుకు న్యాయ నిర్ణేతలుగా నంది అవార్డు గ్రహీతలను, ప్రభుత్వ సాంస్కృతిక కళాశాలల అధ్యాపకులను తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు.


## నాలుగో తరగతి సిబ్బందికి ప్రమోషన్లు

గుంటూరు-ప్రభాతవార్త: గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఉమ్మడి జిల్లాలలో పనిచేయుచున్న నాలుగో తరగతి సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా



పరిషత్ చైర్ పర్సన్ హెనీక్రిస్టీనా , సీఈవో జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ సిహెచ్ కృష్ణ ఆధ్వర్యంలో 2025 సంవత్సరము కు గాను 18 మందికి ప్రమోషన్లు ఇచ్చి ఉన్నారు. వారిలో 13 మందికి రికార్డు అసిస్టెంట్లుగాను, 4 ల్యాబ్ అసిస్టెంట్లు, 1 లైబ్రేరియన్ పోస్టులను కల్పించినారు. చైర్ పర్సన్ కి,సీఈఓ కి మరియు డిప్యూటీ సీఈఓ కి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘము తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ , ఏపీపీ ఆర్ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ జి రత్న కుమార్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టసభలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు టిడిపి విధానం



గుంటూరు విద్య డిసెంబర్ 5 ప్రభాతవార్త: చట్ట సభలలో ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ విధాన నిర్ణయం అని దాని దృష్టిలో పెట్టుకొని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గల్లా మాధవి పేర్కొన్నారు. అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16వ తేదీల్లో ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని,దీనికోసం ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీలు చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ను గల్లా మాధవి తన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడు తూ టిడిపి ద్వారానే బీసీల సమగ్ర అభ్యున్నతి సాధ్యమవు తుందన్నారు. చట్టసభలల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పి కల్పించాలని దీనికోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు బీసీలు చేస్తున్నటువంటి ఆందోళనకు ఆమె సంఘీభావాన్ని తెలిపారు. అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, ఓబీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర గౌరవ సలహాదారులు రాజపుత్ర సత్యం సింగ్ , ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనిదే గోపికృష్ణ , బిసి నాయకులు పరుచూరి సంజీవరావు,రాచకొండ లక్ష్మయ్య, కే కిరణ్ కుమార్, ఓబీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మన్యం అంకమ్మ, నగర కార్యదర్శి చల్ల శిరీష, ఎం లక్షీ ్మ ప్రసన్న, టిడిపి నాయకులు దోవ లక్ష్మయ్య, బట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్6హోంగార్డు 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోలీసు పెరేడ్ మైదానంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఎస్పీ వకుల్ జిందాల్ సమక్షంలో ఈ కార్యక్రమానికి పోలీసు అధికారులు ఆరోమ్డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.పర్యడ్ కమేడర్






ఆధ్వర్యంలో హోంగార్డు కవత్ చేస్తూ ఎస్పీ కి గౌరవ వందనం చేశారు.గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ తదుపరి హోంగార్డు లకు నిన్న జరిగిన క్రీడలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన జిల్లా లో 520మంది హోంగార్డు లు పనిచేస్తున్నారని, పోలీస్ ఉద్యోగ్ను అంటే ఎంతో క్రమశిక్షణ తో కూడుకున్నది అన్నారు.కరోన సమయంలో కూడా హోంగార్డు లు ఎంతో బాధ్యత పని చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ ఏ హనుమంతు, ఆర్.ఐ సురేష్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలు ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకోవాలి: జీ.వీ



వినుకొండ,డిసెంబర్6,ప్రభాతవార్త: పీఎం ఆవాస్ యోజన-ఎన్టీఆర్ పథకం కింద అర్హులైన ప్రతి పేదవానికి ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుందని దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. దరఖాస్తు గడువు సోమవారంతో ముగియనుందని కూటమి నాయకులు శ్రద్ధ తీసుకొని అర్హులైన పేదల ద్వారా గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేయించాలని కోరారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. దరఖాస్తుదారులకు సచివాలయ సిబ్బందితో ఏమైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వార్డు సచివాలయాల కార్యదర్శులు నిత్యం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉండాలి: కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 6 , ప్రభాతవార్త :** గుంటూరు నగర కార్పొరేషన్ పరిధిలోని వార్డు సచివాలయాలకు చెందిన కార్యదర్శులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉండాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా శనివారం కృష్ణ బాబు కాలనీ, కేవీపీ కాలనీ, నల్లపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానికంగా



ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సరఫరా, పారిశుద్య సమస్య, వీధిలైట్ల సమస్య వంటి వాటిని పరిష్కరించేందుకు ప్రజకు వార్డు సచివాలయాల కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, తక్షణమే ఆ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పుర సేవలు పొందేందుకు పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఎమినిటీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వార్డు సచివాలయం పరిధిలో జరిగే అభివృద్ధి పనులు పర్యవేక్షణ చేయడం ఎమినిటీ కార్యదర్శుల బాధ్యతని తెలిపారు. రోడ్లమీద చెత్త వేయకుండా, పడి పడి చెత్త సేకరణ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ పర్యటనలో అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


## ఆస్తి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి...

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 6 , ప్రభాతవార్త :** నగరంలో ఆసిపన్నుబకాయలను ఈ అర్ధ సంవత్సరానికి సంబంధించి ఎటువంటి వడ్డీ వెంటనే చెల్లించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. పన్ను బకాయలు వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఇప్పటికే నగరపాలక సంస్థకు సంబంధించి రూ.110 కోట్ల వరకు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని తెలిపారు. నిర్దేశించిన టార్గెట్ ప్రకారం పన్ను బకాయిలు వసూలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

## తల్లి, బిడ్డ అనుమానాస్పద మృతి....

నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :: మండలంలోని పాలపాడు వద్ద ఉన్న కాలువలో శనివారం ఉదయం తల్లి కుమారుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతిరాలి తరపు బంధువులు ఈ సంఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. భర్త, వారి తరపు కుటుంబ సభ్యులపై సందేహాలు వ్యక్తం చేశారు. నాదెండ్ల మండలానికి చెందిన 25 సంవత్సరాల త్రివేణి, ఏడు నెలలు వయసు ఉన్న





శరత్ ఆమె కుమారుడు కాలువ వద్ద అనుమానాస్పదంగా కనుమూశారు. త్రివేణి మృతదేహాన్ని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాత్రి పొద్దుపోయే వరకు చిన్నారి శరత్ మృతదేహం కోసం గ్రామీణ పోలీసులు గాలింపు జరిపిన ఫలితం లేకుండా పోయింది. కాగా భర్త శ్రీకాంత్ చనిపోయిన త్రివేణి మధ్య మనస్పర్థలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. త్రివేణి తో పాటు కుమార్ని శ్రీకాంత్ ని హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించారని మృతురాలి బంధువులు ఆరోపించారు. మృతదేహంపై గాయాలు ఉన్నాయని, సమగ్ర విచారణ జరిపి బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ సంఘటనపై శ్రీకాంత్ మాట్లాడుతూ నరసరావుపేట నుండి స్వగ్రామమైన కొత్తపల్లి కి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా తమకు ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఎదురు రావడంతో కాలువలో పడిపోయినట్లు తెలిపారు. తనకు అక్కడి వరకే గుర్తు ఉందని తర్వాత ఏం జరిగిందో తెలియలేదని శ్రీకాంత్ తెలిపారు. కాగా ఈ సంఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆకట్టుకున్న వివా విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్‌పో ..



గుంటూరు విద్య డిసెంబర్ 6 ప్రభాతవార్త: వివా స్కూల్ నందు 6 నుండి 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్ పో విశేషంగా ఆకట్టుకుంది. పేరెంట్స్ టీచర్ మీటింగ్ సందర్భంగా నిర్వహించిన ఈ ఎక్స్ పో లో విద్యార్థులు వారి అభ్యసించిన అంశాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించారు. విభిన్న రీతిలో అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించి వారి తల్లిదండ్రులకు వివరించారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఐఐటి స్థాయి పజిల్స్, ఫిజిక్స్ లో సౌండ్ వేవ్స్, సోషల్ సబ్జెక్ట్ నమూనాలు, తెలుగు భాషలో రామాయణ భాగవత ఇతిహాసాలు, ఇంగ్లీష్ హిందీ తెలుగు లాంగ్వేజ్ లో బ్రెయిన్ మెమొరీ పవర్ గేమ్స్, ఫిజిక్స్ విభాగం లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రాజెక్టు ఎక్స్ పో లో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిని వీక్షి ంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కే శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ సరళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి మెటిల్డా, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సమసమాజ స్థాపనకు అంబేద్కర్ మార్గదర్శి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు6, ప్రభాతవార్త: నేడు ప్రపంచంలో అనేక దేశాలు ఆర్థిక, రాజకీయ, సామాజిక సంక్షోబాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాటికి పరిష్కార మార్గం భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ మార్గం అనుసరణీయంగా ఉంటుందని ఉస్మానియా యూనివర్సిటీ పిఏసిపిఇటి డైరెక్టర్ డాక్టర్ బాలబోయిన సుదర్శన పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, డా.అంబేద్కర్ చైర్‌లు సంయుక్తంగా డా.అంబేద్కర్ 69వ మహాపరినిర్వాణ కార్యక్రమం శనివారం నిర్వహించాయి. బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి డా.అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. డా.సుదర్శన్ మాట్లా డుతూ చదువుతో పాటు జ్ఞానం సముపార్జన చేసిన ప్పుడు అంబేద్కర్ ఆలోచనా విధానాలు అమలుచేసిన వారిగా నిలుస్తారన్నారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ , అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్ వందన సమర్పణ చేశారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజోమూర్తి, మహాత్మా జ్యోతారావ్ పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తిరావు, బాబూ జగ్జీవన్ రామ్ చైర్ డైరెక్టర్ ఆచార్య పి.రత్నాకర్, డిఇఇ కె.సుబ్బారావులు మాట్లాడారు. నూటా అధ్యక్షుడు బ్రహ్మాజీరావు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## ఎదిగిన కొడుకును కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటాం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: చేతికి అందివచ్చిన తన కుమారుడిని కోల్పోయి, కుటుంబపోషణకోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నానని, ప్రభుత్వపరంగా తన కుటుంబాన్ని ఆదుకోవాలని పట్టణంలోని 10 వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ మాజీమంత్రి ప్రత్తిపాటికి మొరపెట్టుకున్నారు. అబ్దుల్ వేదన గ్రహించిన ప్రత్తిపాటి ..తన కుమారుడు ఎలా చనిపోయాడని





అడిగి తెలుసుకొని వెంటనే జిల్లా కలెక్టర్ ను ఫోన్లో సంప్రదించి, ఆమెకు అబ్దుల్ కుటుంబపరిస్థితిని తెలియచేశారు. తన కుటుంబానికి అండగా నిలుస్తాడనుకున్న కుమారుడు. దురదృష్టవశాత్తు కాలువలో పడి చనిపోవడంతో అబ్దుల్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని ప్రత్తిపాటి కలెక్టర్ కు చెప్పారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా సోమవారం గ్రీవెన్స్ నాడు వచ్చి కలిస్తే వారి సమస్యను ప్రభుత్వానికి తెలియచేసి, తగిన విధంగా న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటికి చెప్పారు. 8వ తేదీన జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ జరుగుతుందని అప్పుడు వెళ్లి కలెక్టర్ ను కలవాలని, మీకు పార్టీపరంగా.. ప్రభుత్వపరంగా అండగా ఉంటామని అబ్దుల్ కు ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. శనివారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అర్జీదారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. టిడ్కో గృహాలు ఎట్టిపరిస్థితుల్లో మార్చినాటికి పూర్తి కావాలి సీసీరోడ్లు.. డ్రైన్ల నిర్మాణం.. విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటుపై వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. సీసీ రోడ్లు వేసి, డ్రైనేజ్ ల నిర్మించడంతో మున్సిపల్ సిబ్బంది పని అయిపోదని, వాటి నిర్వహణలో ప్రజల్నికూడా భాగస్వాముల్ని చేసి స్వచ్ఛత శుభ్రతలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రైతు అధ్యక్షులు మద్దిరి వీరారెడ్డి, కందిమల్ల రఘురామారావు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తజయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: దత్త జయంతి సందర్భంగా పురుషోత్తపట్నం నందు వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు శ్రీమాన్ శ్రీ యస్ ఎ టీ శ్రీశైల నాథన్ అయ్యంగార్ల ఆశీస్సులతో శ్రీ షిరిడి సాయిబాబా మందిర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వారి దత్తసాయి జ్యోతి దర్శనం, పాదుక దావాడి సేవ, దత్తసాయి 9కోట్ల వత్తుల పూజ కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి తరగని సంపద : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఉచిత వైద్యసేవలు, ఉచిత పరీక్షల్ని సఖి సురక్ష పథకం కింద అందిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని ఉచిత వైద్య పథకాల్ని కూడా దీనికి అనుసంధానించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. సమాజ ఆర్థిక ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్న ద్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని, వారికోసమే మెప్మా విభాగం ఉచిత వైద్య సేవల..పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.



శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సఖి సురక్ష వైద్యసేవా, పరీక్ష కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి, మెప్మా సిఏయం ఆరిఫా సుల్తానా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగంగా,మాజీ మంత్రి, ప్రస్తుత చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో 38వ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా పట్టణ సిఐ పి.రమేష్ మాట్లాడుతూ ఈ శిబిరం రాబోయే ఆదివారం (నేడు) చిలకలూరిపేట పతీపాటి గార్డెన్స్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడనుంది.ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యం వినికిడి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో ఆడియోమెట్రిక్ టెస్టులు నిర్వహించడంతో పాటు, సమస్య తీవ్రతను బట్టి రూ.5,000 నుండి రూ.20,000 వరకు విలువ చేసే వినికిడి పరికరాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సేవలను పొందదలచిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అలాగే గతంలో చేసిన పరీక్షా రిపోర్టులను తీసుకురావాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఇప్పటికే ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారని, "పేదవారికి ఉచిత వైద్య సేవలు అందించడం నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చే పని" అని ఆయన పేర్కొన్నారు మాటలతో పట్టణ సీఐ పి. రమేష్ ప్రస్తావించారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు ధన్యవాదాలు: మంత్రి లోకేష్

చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట శారదా జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం 3.0కి హాజరైన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేష్ ప్రకటన చేశారు.



శారదా జెడ్పీ హైస్కూలు లైబ్రరీకి పుస్తకాలు, ర్యాక్‌లు, 25 కంప్యూటర్లు అందిస్తామని ప్రకటించిన పవనన్నకు ధన్యవాదాలని,. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా మన విద్యావ్యవస్థను 2029 నాటికి దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ సీఎం అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం ఎనలేనిదని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## విడదల హనుమంతరావు మృతికి 'మర్రి' నివాళి

చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: పురుషోత్తపట్నం వాసి విడదల శ్రీనివాసరావు తండ్రి హనుమంతరావు శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకుని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివదేహానికి నివాళులు అర్పించి,వారి కుమారులు శ్రీనివాసరావునరసయ్య గార్లను మరియు వారి కుటుంబసభ్యులను శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పరామర్శించారు..ఇమ్మడి జానకిపతి ,తోట కిషోర్, తోట రామకోటేశ్వరరావు, తోట వెంకట బ్రహ్మస్వాములు తదితరులు ఉన్నారు .



## ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థికసాయం



చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రీగిలీ ఇంజనీరింగ్ 1ST ఇయర్ చదువుతున్న రాజేశ్వరి కి కాపు వెంకటరావు ఆర్థిక సహకారంతో 10,000 రూపాయలు అందజే యమైనది.. ఈ కార్యక్రమంలో వలివేటి వెంకట సత్యనారాయణ, కనమర్లపూడి రామబ్రహ్మం, దామర్ల రవికుమార్, మున్నలూరి గోపి మరియు రిటైర్డ్ టీచర్ కోటి సుబ్బారావు పాల్గొన్నారు...

## ప్రశాంతి వృద్ధాశ్రయంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ - అన్నదానం

చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ పండరీపురం ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు తోటకూర కోటేశ్వరరావు కుమారుడు అఖిల్,కావ్యల పెళ్లిరోజు సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని ప్రశాంతి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు,పండ్లు మరియు అన్నదాన కార్యక్రమం చేయడమైనది. క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు, కార్యదర్శి మనోజ్,రాజు, అలంగర్ మోహన్, ఆదిరెడ్డి,దాసు నాయన, వెంకటరమణ,చెంచు పున్నయ్య, రాఘవయ్య,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు



# పల్నాడు జిల్లా వార్త



## రూ 74.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :: నరసరావుపేట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో బీపీఎస్ ఎల్ఆర్ఎస్ నిధులు రూ.74.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తం ..రూ.74.50 లక్షల వ్యయంతో నాలుగు వార్డుల్లో సీసీ రోడ్లు, స్టా వాటర్ డ్రైనేజీ వాల్, ఆర్‌సీసీ పైపులు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 1వ వార్డు లో చంద్రబాబు నాయుడు కాలనీలో స్టేడియం కల్వర్టు నుంచి సీబీఎన్ కాలనీ 5వ లైన్ వరకు స్టాం వాటర్ డ్రైన్ కు గోడ నిర్మాణంజరుపుతామన్నారు. అదేవిధంగా 6వ వార్డు లో ఎస్ఆర్కేటీ 1వ లైన్ నుంచి 17వ లైన్ మెయిన్ రోడ్డుకు ఆర్‌సీసీ సాకెట్ స్పిగాట్ పైపులు ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు.11వ వార్డులో బ్యాంక్ కాలనీ 4వ లైన్‌లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.18.50 లక్షలు వ్యయం చేస్తున్నామన్నారు. 33వ వార్డులో హుసన్నా చర్చి నుంచి మూడు బావుల సెంటర్ వరకు సీసీ డ్రైన్ నిర్మాణం - రూ.30.00 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. వేగంగా పనులు పూర్తిచేయాలని సూచించారు. డ్రైన్లు, రోడ్లు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఇటీవల తుఫానులు కారణంగా కురిసిన అకాల వర్షాలు వల్ల మున్సిపాలిటీలో రోడ్లు డ్రైన్లు మరమ్మతులకు గురయ్యాయని వివరించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అవటంవల్ల సిసి రోడ్లు డ్రైన్లు పాడయ్యాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వాటన్నిటినీ నూతనంగా నిర్మించి నరసరావుపేట పట్టణాన్ని ఆదర్శవంత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త : : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ దాదా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గడియారం సెంటర్ లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ గోపిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని సరైన విధంగా అనుసరణ చేసిన ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం



కాకుండా, లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు. పల్నాడు జిల్లాలో సైతం రెడ్ బుక్ ని అమలు చేస్తున్నారని, అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. బలహీన వర్గాలకు వైయస్సార్సీపి ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. బలహీన వర్గాల వారికి వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే మెడికల్ కళాశాల ను ప్రైవేట్ పరం చేసే కుట్రలు కూటమి ప్రభుత్వం చేస్తుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు . వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్‌డే

రొంపిచర్ల,డిసెంబర్ 6 ప్రభాతవార్త :: పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో ఎంహెచ్ పి ఎస్,ఎంఐఎం సంఘాల ఆధ్వర్యంలో శనివారం మోన దీక్షను నిర్వహించారు. బాబ్రీ మసీదు విధ్వంస దినాన్ని బ్లాక్ డే గా ప్రకటించారు. మసీదును విధ్వంసం చేసిన వారికి వ్యతిరేకంగా 33 సంవత్సరాలు గడుస్తున్నా పోరాటం చేస్తున్నామన్నారు. నాయకులు మస్తాన్వలి, కరిముల్లా, ఖాసిం, సుభాని, రసూల్, కాజా, రహీం కార్యక్రమానికి నాయకత్వం వహించి మాట్లాడారు. దేశంలో లౌకికవాదం పెరగాలన్నారు. కులాలు, మతాలకు అతీతంగా సోదర భావంతో నడవాలన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని వారి ఆటలు ఆపి వేయాలన్నారు. కుల,మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని వారి ఆటలు సాగవన్నారు. మత శక్తులకు వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లు కట్టుకొని బ్లాక్ డే పాటించామని తెలిపారు.



## పల్నాడు జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు


నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త ::: పల్నాడు జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల కార్యాక్రమం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమమునకు జిల్లాలోని 10 యునిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, వారి కార్యవర్గ సభ్యులు పాల్గోన్నారు. పట్నంలోని ప్రధాన వీధుల్లో ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఏంజెల్ టాకీస్ నుండి , ఠిదీవీ ఆఫీసు మీదుగా ఎన్జీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు మార్ల పాటి రామకృష్ణ, లీ. ఆనందనాథ్ ల పర్యవేక్షణలో నామినేషన్లు




దాఖలు చేయటం జరిగినది. ఎన్నికల అధికారులు పరిశీలించి నామినేషన్ లు అన్ని సక్రమమేనని, నిర్ధారించారు. ఒక్కొక్క పదవికి ఓ క్కొక్క నామినేషను దాఖలు అయినందున ఫ్యానల్ లో సభ్యులందరిని ఏకగ్రీవముగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఈ ఎన్నికల అధికారులు, షేక్ నాసర్ షరీఫ్, శ్యామ సుందర శ్రీనివాస్, పరిశీలకులు రాంప్రసాదు ఎన్నికైన వారిని ప్రకటించారు .మర్లపాటి రామకృష్ణ జిల్లా అధ్యక్షుని గా,ముత్యాల రామయ్య సహ అధ్యక్షులుగా, బి ఆర్ కె ఉపాధ్యక్షునిగా, అప్పారావు , అంజనేయ ప్రసాద్, పద్మజ ప్రమాణం చేశారు. కార్యదర్శిగా ఆనంద్ నాథ్ కార్యనిర్వహణ కార్యదర్శిగా బ్రహ్మేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి గా హూస్సేన్ నియమితులయ్యారు.సంయుక్త కార్యదర్శిలు గా శ్రీనివాసరావు,సూర్యకుమార్, కోమటి శ్రీనివాసరావు,అలాప్ కుమార్(మహిళ) శ్యామలదేవి, కోశాధికారిగా నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు.గెలిచిన అభ్యర్థులతో ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారము చేయంచడం జరిగినది. పల్నాడు జిల్లాలో ని ఉద్యోస్థులు హాజరై కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియ జేశారు.

## ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్ 2025 పోస్టర్ ఆవిష్కరణ

నరసరావుపేట,డిసెంబర్ 6 ప్రభాతవార్త :: స్థానిక ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లలో పాలిటెక్నిక్ /డిప్లొమా విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో "ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్ 2025" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమములో సాంకేతిక , సాంస్కృతిక, ఆటలు మొదలైన అంశాలపై పోటీ ఉంటుందని యాజమాన్యం తెలిపింది. "ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్ 2025" సంబంధించిన పోస్టర్ ను ఈశ్వర్ కళాశాల కరస్పాండెంట్ .షేక్.కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్.మస్తాన్ షరీఫ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, ప్రిన్సిపాల్ డా జి. నాగమల్లేశ్వర రావులు ఆవిష్కరించారు. కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈశ్వర్ ఫెస్ట్ సాంకేతిక విభాగంలో విద్యార్థులకు జంక్ ఫుడ్ వ్యసనం అనే అంశంపై పోస్టర్ ప్రెజెంటేషన్ ఉంటుందన్నారు. కృత్రిమ మేధస్సు ఒక వరం లేదా శాపం అనే అంశాల పై పేపర్ ప్రెజెంటేషన్ పోటీలు మరియు జనరల్ క్విజ్ ఉంటాయ ని తెలిపారు. సాంస్కృతిక విభాగంలో సోలో డాన్స్ మరియు గ్రూప్ డాన్స్ లు కూడా ఉంటాయన్నా రు. ఆటల విభాగంలో బాలురలకు చెస్ , కా"మ్స్, రన్నింగ్, వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు ఉంటాయన్నారు. బాలికలకు కారమ్స్, టేన్నికాయిట్, రన్నింగ్, ఖోఖో ఉంటాయని వివరించారు. ఈ ప్రతిభ కనబరిచిన విజేతలకు 50,000/(యాభై వేల రూపాయల) వరకు నగదు బహుమతులు పొందడానికి అవకాశం ఉన్నదని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్.మస్తాన్ షరీఫ్ తెలియచేశారు.



## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

చిలకలూరిపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో 52 ఎకరాల్లో టిడ్కో హౌస్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన చిలకలూరిపేట బిజెపి నాయకులుఈ సందర్భంగా బిజెపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా, తెలివితేటలను ఆయుధంగా, న్యాయాన్ని కవచంగా ఎంచుకున్న యోధుడిగా నిలిచారనీ. తెలియజేశారు.పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పల్లపు శివయ్య, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్ , బిజెపి సీనియర్ నాయకులు రాజ్యలక్ష్మి ,బీజేపీ మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు పట్టణ ఉపాధ్యక్షులు నరవర్యా హనుమాన్ సింగ్ , పట్టణ కార్యదర్శి మాచర్ల శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య,పట్టణ మీడియా ఇన్ఛార్జ్ రావికింది రామకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ కార్యదర్శి జోలపురం వెంకటరాయుడు,తదితరులు పాల్గొన్నారు తదుపరి అంబేద్కర్ చిత్ర పటాన్ని 52ఎకరాలు లో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ పోలీస్ వారికీ బీజేపీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు బహుకరించడం జరిగింది



## ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

వినుకొండ,డిసెంబర్6,ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక వెల్లటూరు రోడ్డు నందు గల మాలమహానాడు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశం గర్వించతగ్గ మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దేవానంద్, ఇజ్రాయిల్, కృపయ్య,నాగేశ్వరరావు,రాయని చిన్న,పిడతల అనిల్,వెంకట్రావు ,శ్రీదేవి, రామాంజనేయులు, రాజా,ఏసయ్య,మనోజ్,మల్లికార్జునరావు,రమేష్,బాలస్వామి పాల్గొన్నారు.




## క్యాంపస్ డ్రైవ్ లో 28 మంది కృష్ణవేణి విద్యార్థుల ఎంపిక



నకరికల్లు, డిసెంబర్ 6 ప్రభాతవార్త ::స్థానిక కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో ఈ ఫర్ యూ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉద్యోగాలకు 28 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులకు రాత పరీక్ష, అనంతరం హెచ్.ఆర్ రౌండ్ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు కంపెనీ తరఫున రూ. 2.50 లక్షల వార్షిక వేతనం అందించనున్నట్లు నాతాని వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో కంపెనీ హెచ్.ఆర్ లు ప్రసాద్, సుధాకర్, నందిని, కాలేజీ టీపీవో బాలు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, డిసెంబర్ 06 ప్రభాతవార్త :: శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన "ప్రజా వేదిక" ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను స్వయంగా తమకు అందజేసినట్లు తెలిపారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఆస్పత్రులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా తమ దృష్టికి తెచ్చారన్నారు.అర్జీలు స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే వివరించారు.చాలా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి వేలాది మంది ప్రజల సమస్యలు పరిష్కారమయ్యాన్నా రు. ఇది నియోజకవర్గంలో సరికొత్త ఒరవడిగా మారిందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సందర్భంగా తెలిపారు.



## మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు



సత్తెనపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని ఎన్ టి ఆర్ కళాక్షేత్రం లో శనివారము మహానటి సావిత్రి జయంతి సందర్భంగా సావిత్రి అభిమానులు, కంఠమనేని వెంకట సాంబశివరావు మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలుత సావిత్రి విగ్రహానికి ఉషోదయ అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య పుష్పమాంకృతులున్ని చేశారు.అనంతరం పాములయ్య మాట్లాడుతూ సావిత్రి నటనలో అత్యున్నత శిఖరాలను అధిరోహించారని కొనియాడారు. సత్తెనపల్లి కళాకారులు,సావిత్రి అభిమానులు శ్రీ మాతంగి సాంబశివరావు, బత్తినేని వెంకట లక్ష్మయ్య,జొన్నలగడ్డ రత్నరాజు, యం రాంబాబు,కంబాల శ్రీనివాస్,జవంగుల శ్రీనివాస్,గుర్రం వెంకటేశ్వర్లు,కల్లూరి ఆచారి,అంగర సుబ్బారావు, అంకాళ్ళ రాజు,దస్తగిరి,యెలిసెట్టి వెంకట ప్రసాద్,డా సరికొండ రమాదేవి పాల్గొన్నారు.చివరిగా నటులు యం రాంబాబు వందన సమర్పణ చేశారు.


## అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు ఎల్జేపీ ద్వారా సాధ్యం...

సత్తెనపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త: ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్ ) ద్వారానే సాధ్యం అవుతుందని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడారు.రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లో పేదలకు సమాన హక్కులు కల్పించి ఎంతో మందికి అంబేద్కర్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఓట్ల రాజ్యం కోసం పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వన్, రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ లు పాటుపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. నాయకులు మహంకాళి వెంకట్రావ్, షేక్ ఖాసీం పీరా, యర్రంశెట్టి బద్రి, షేక్. ఆదాం సాహెబ్, షరీఫ్, సుభాని, కొరబండి రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు




## భూసార పరీక్షా కార్యక్రమం

అచ్చంపేట డిసెంబర్ 6 (ప్రభాత వార్త):అచ్చంపేట బాలుర గురుకుల పాఠశాలలోఎస్‌హెచ్‌ఎఫ్ పథకం మరియు ప్రధాని మట్టి ఆరోగ్య కార్డు కార్యక్రమం క్రింద మట్టీ ఆరోగ్యం, భూసార పరీక్ష మరియు సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పల్నాడు జిల్లా భూసార పరీక్ష కేంద్రం సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో 8వ, 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. రసాయనాలు లేకుండా పంటలు సాగు చేయడం వల్ల మానవ ఆరోగ్యం, పర్యావరణం రక్షి ంచబడుతుందని నిపుణులు తెలిపారు. మట్టీలో జీవుల పెరుగుదలతో సహజ పోషకాల పునాది బలపడుతుందని, దీర్ఘకాలంలో రైతులకు లాభదాయకమవుతుందని పేర్కొన్నారు. పిన్సిపాల్ కె. వెంకటేశ్వర్లు, శివరామయ్య, డాక్టర్ సత్యగోపాల్ పి. యాకోబు ఎం. అరుణ స్థానిక మండల వ్యవసాయ అధికారి పి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయకుడు షరీఫ్ పాల్గొన్నారు.




## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళి



క్రోసూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం, క్రోసూరు మండలం క్రోసూరులో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పోలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబ్బుల్ చైర్మన్ "సేవారత్న" గార్లపాటి దాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, దళితులు మరియు బలహీన వర్గాల వికాసానికి జీవితాంతం సేవ చేసిన మహానేత అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తీర్ణ అధికారి శిఖా శ్యాం సన్, ఎమ్మార్పీఎస్ పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు వేమవరపు జీవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందిగాం దేవదాసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేద్కర్



పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తిప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు.స్థానిక ఐలాండ్ సెంటర్‌లో శనివారం అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ నేడు సమాజంలో పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే, వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే, వారికి తగిన రక్షణ, గౌరవం పొందుతున్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లేనన్నారు. నాయకులు జాగర్లమూడి సుధీర్, బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, బొర్రు రామారావు, షేక్ బాజిసాహెబ్, ఎద్దు సోంబాబు, మగ్బుల్‌బేగ్, తోటకూర నరేష్, జైభీం సభ్యులు జంగా రాజేష్, శామ్యూల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయపార్టీల నాయకులు సహకరించాలి

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ఇంటెన్సివ్ రివిజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. బిఎల్వోలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించి చేర్పులు, మార్పులు, తొలగింపులు తదితర విషయాలకు సంబంధించిన వివరాలను పక్కాగా అందజేసి



జాబితా పారదర్శకంగా ఉండేందుకు సహకరించాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందే విధంగా నాయకులు వారిలో చైతన్యం తేవాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్‌లాల్, సిరాజ్, సుబ్రహ్మణ్యం, మాదల వెంకటేశ్వరరావు, కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, గురుబాలు, షేక్ కరీముల్లా, తాళ్ళూరి అప్పారావు, చింతలపూడి మురళీకృష్ణ, గోపిశెట్టి వాసు, నిమ్మకూరి రమేష్‌బాబు, ఆరేటి రామారావు తదితరులున్నారు.

## గ్రామాభివృద్ధిలో దాతల సహకారం ఎనలేనిది



పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: ప్రభుత్వాలతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చినప్పుడే గ్రామాభివృద్ధి పూర్తిస్థాయిలో జరిగేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో గ్రంథాలయం, పంచాయితీ కార్యాలయం భవన నిర్మాణాలకు దాతలు కీ .శే. ఉప్పల వెంకటక్రిష్ణయ్య-మాణిక్యమ్మలు 16సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారన్నారు. నేడు అదే స్థలంలో నూతనంగా గ్రామ సచివాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దాతల కుటుంబీకులు రమ, భువన, వెంకటకృష్ణయ్య మనువడు ప్రశాంత్ పాల్గొన్నారు. వీరిని ఎమ్మెల్యే అభినందించారు. ప్రభుత్వాలు చేస్తున్న మంచి కార్యక్రమాలకు దాతలు, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలన్నారు. అందరూ కలిసి గ్రామాలను అభివృద్ధిచేసుకొనే దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొర్నెపాటి అశోక్‌కుమార్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎపిడిఓ వేముల శ్రీనివాసరావు, మాజీ సర్పంచి రామినేని శ్రీనివాస్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ సమాజానికి చేసిన సేవ,



భారత రాజ్యాంగం రూపొందించిన విధానం, ఆయన సామాజిక న్యాయం తదితర అంశాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి ఎండేటి వెంకట సుబ్బయ్య, నాయకులు గేరా సంజీవ్, పీర్‌సాహెబ్, గోపిశెట్టి వాసు, కాలింత రమేష్, రుద్రపాటి ఆదిశేషు, షేక్ మౌలాలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్‌గా పసుపులేటి



చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 6,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్‌గా చేబ్రోలుకు చెందిన పసుపులేటి శ్రీనివాస్‌ను నియమిస్తూ జేఏసి రాష్ట్ర ఛైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. పసుపులేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత వైకాపా పార్టీల్లో చురుగ్గా పాల్గొనడంతోపాటు కాపు సంఘీయుల అభివృద్ధికి కృషి చేస్తుండడంతో జేఏసీలో స్థానం కల్పించినట్లు తెలిపింది. చేబ్రోలు మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ కాపు సంఘీయుల సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా, ఆయన సేవలను రాష్ట్రస్థాయిలో వినియోగించుకునేందుకే రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ ఛైర్మన్ శ్రీనివాస్‌నాయుడు నిర్ణయం తీసుకున్నారు. పసుపులేటి నియామకం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు, కాపు సంఘీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పసుపులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ కాపు జేఏసీ నిర్దేశించే అన్ని కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తూ కాపు సంఘీయుల సంక్షేమానికి, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. కన్వీనర్‌గా నియమించిన అమ్మ శ్రీనివాస్ నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజక వైకాపా మైనార్టీ సెల్ అధ్యక్షునిగా షేక్ మహమ్మద్(మాము)

పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షుడిగా షేక్ మహమ్మద్(మాము)ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కృషి చేస్తుండడం, అంజుమన్ కమిటి అధ్యక్షుడిగా పనిచేయడం, ప్రస్తుతం అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడిగా ఉండడం వంటి అంశాలు మాము నియామకానికి కారణమయ్యాయి. వివాద రహితుడిగా, సౌమ్యుడిగా పేరు ఉండడం కూడా ఆయన నియామకానికి కారణమై ఉంటాయని పలువురు చెప్తున్నారు. ఈ నియామకం పట్ల మాము మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు కృషి చేస్తానని మాము చెప్పారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: ప్రతి భారతీయ పౌరునికి రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు చెల్లుతుందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో శనివారం జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ వర్ధంతి రోజునే బాబ్రీ మసీదును కూలగొట్టడం విషాదమన్నారు. నిజానికి అంబేద్కర్ ఎవరికీ, ఏదో ఒక అస్తిత్వానికి మాత్రమే చెందిన వ్యక్తి కాదన్నారు. ఆయన అందరి వాడన్నారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు, మానవ హక్కుల వేదిక నాయకుడు జి.ఎస్ రాయల్, కెవిపిఎస్ నాయకుడు శ్రీనివాస్ తోడేటి, అంబేద్కరైట్స్ షేక్ సుభాని, మస్తాన్‌రావు, న్యాయవాదులు శ్యామ్, ప్రకాష్, రమేష్, సామాజిక కార్యకర్తలు సునీల్, అజయ్, మున్నీ పాల్గొన్నారు.



## పిల్లల ఎదుగుదలకు చిరు ధాన్యాలు దోహదం

కొల్లూరు, డిసెంబర్ 6 (ప్రభాతవార్త) : పిల్లల ఎదుగుదలకు చిరు ధాన్యాలు దోహదపడతాయని ఏఎన్ఎం వద్దుక్రియ అన్నారు. శనివారం స్థానిక గౌడపాలెం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు ఎత్తులు, బరువుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎదిగే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎదిగే కార్యక్రమంలో సంపూరణ ఆరోగ్యంగా ఉండాలన్న వయస్సును బట్టి బరువులు పెరగాలన్న వారికి పౌష్టికాహారం ఎంతో అవసరం అన్నారు. పిల్లలు పుట్టిన దగ్గర నుంచి పెరుగుతున్న వయస్సుకు అనుగుణంగా సమపాళ్లలో ఆహారం అందిస్తే పిల్లలు చక్కగా ఆరోగ్యంగా పెరుగుతారన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు బాలింతలకు పిల్లలకు బలమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సుబ్బమ్మ, పార్వతి, భాగ్యలక్ష్మి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## వేమూరులో అంబేద్కర్ వర్ధంతి



వేమూరు డిసెంబర్ 6 (ప్రభాతవార్త) : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం వేమూరులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ దేశాల్లోనే అత్యున్నత రాజ్యాంగాన్ని భారతదేశానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గ్రూప్ అందించారని గుర్తు చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎనలేని కృషి సల్పారన్నారు. అందుచేతనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను నమస్తే అన్నగారిని వర్గాల దేవుడుల పూజిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలపై పోలీసుల నిరంతర నిఘా

వేమూరు డిసెంబర్ 6 (ప్రభాతవార్త) : సమాజంలో జరిగే అసాంఘీక శక్తుల కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని వేమూరు ఎస్సై జి.శ్రీనివాసరావు తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం శక్తియాప్ టీం బృందం డ్రోన్ విజువల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలను డ్రోన్‌మెగా ద్వారా పరిశీలన చేయడం జరుగుతుందని, తప్పు చేసిన వారు తప్పించుకోలేని విధంగా పోలీసు నిఘా నేత్రం ఉంచడం జరుగుతుందన్నారు. శక్తి యాప్ టీం ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్సై శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా శక్తి యాప్ బృందాన్ని ఆయన అభినందించారు.



## ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

కొల్లిపర, డిసెంబర్ 6 (ప్రభాతవార్త) : ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఈవో ఝాన్సీలత అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల మండల స్థాయి త్రోబాల్, క్రికెట్, క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఉపాధ్యాయులు ముఖ్య కారణం అన్నారు. క్రీడా పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం త్రోబాల్, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు ఎంఈవో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సౌజన్య, శ్రీమన్నారాయణ, నాగలక్ష్మి, సిఆర్ఎంటిలు పిడపర్తి రమేష్‌బాబు, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.





## ఐక్యమత్యంగా ఉండండి...సంఘాలను అభివృద్ధి చేసుకోండి


### ---డిఆర్‌డిఎ డిపిఎం శివప్రసాద్‌రెడ్డి

కొల్లిపర, డిసెంబర్ 6 (ప్రభాతవార్త) : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యమత్యంగా ఉండి తమ సంఘాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని డిఆర్‌డిఎ డిపిఎం శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర శ్రీశక్తి భవన్‌లో స్వయం సహాయక సంఘాల అధ్యక్షులతో జరిగిన మాడ్యుల్ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. డిఆర్‌డిఎ ఎపిఎం రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పరచాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే తిరిగి అధికంగా రుణం పొందే అవకాశం ఉందన్నారు. ప్రతి మహిళ ఆర్థికాభివృద్దే చెందాలన్నదే ప్రభుత్వం లక్ష్యం అన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడం వలన డ్వాక్రా మహిళలు ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎపిఎంలు సుబ్బారావు, జగజ్జీవన్‌రావు, జయశ్రీ, సిసిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

కొల్లిపర, డిసెంబర్ 6 (ప్రభాతవార్త) : సచివాలయాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ ఎంపిడీవో దానయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెం, దావులూరు, అత్తోట సచివాయాలను ఆయన తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ సచివాలయంకు వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించాలన్నారు. సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. సచివాలయం సిబ్బంది ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సమయపాలన కూడా తప్పని సరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్6(ప్రభాతవార్త): పురపాలక సంఘ పరిధిలోని రెండు నాలుగు 25వ వార్డుల్లో శనివారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డుల్లో జరుగుతున్న పాఠశాల కమ్యూనిటీ హాళ్లు రోడ్లు డ్రైనేజీలు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు అనంతరం ఇంజనీరింగ్ విభాగం అధికారులకు పలు సూచనలు చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు ప్రణాళిక ప్రకారం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కొత్తపేటలోని మెప్మా కార్యాలయాన్ని సందర్శించి మహిళలకు ఉచితంగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ శిబిరాన్ని సందర్శించారు అక్కడ శిక్షణ పొందుతున్న మహిళలతో కమిషనర్ మాట్లాడి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని కావున మహిళలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## వాడవాడలా అంబేద్కర్ వర్ధంతి

తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్6(ప్రభాతవార్త ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక రజక చెరువు, హయ్యర్ పేటలో నెలకున్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి జరుపుకోవడం దళితుల హక్కు అని హయ్యర్ పేటలో అందె శామ్యూల్ ప్రసంగించారు.సమ సమాజనిర్మాణానికి బాటలు వేసిన బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. స్థానిక రజకచెరువు కూడలివద్ద డాక్టర్ కారుమంచి రవి కుమార్, విద్యుత్ శాఖ ఎఈ మేడిపల్లి సుందర్ రావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించాలని రాజ్యాంగం ద్వారా ప్రజలకు హక్కులు ప్రసాదించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలోఅందె దాసు, అందె సంపత్, కాకి సాంబయ్య , జ్యోతుల ప్రసాద్, న్యాయవాది పిల్లి విద్యా సాగర్, యంత్రపాటి అశోక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డేటి సుందర్ సునీల్ కుమార్, జనకథ పితామహులు మేకతోటి ప్రభాకర్ రావు, బొనిగల ప్రదీన్ తదితరులు పాల్గొన్నారు.





## భట్టిప్రోలు రక్షిత మంచినీటి పథకానికి రూ.75 లక్షల కేటాయింపు



భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 6, ప్రభాతవార్త:భట్టి ప్రోలు పంచాయతీ రక్షిత మంచినీటి పథకం అభివృద్ధికి జల్ జీవన్ మిషన్ నుంచి రూ.75 లక్షల నిధులు మంజూరైనట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ వేమూరు శాసనసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని చెప్పారు.భట్టి ప్రోలు ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందించేందుకు అవకాశం లభిస్తున్నదన్నారు.పెదపులివర్రు రహదారిలోని వేమవరం బ్రాంచ్ కాల్వ పక్కన బోర్లు ఏర్పాటుచేసి రెండు కిలోమీటర్ల దూరం పైపులైన్లు ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు.నీటి సరఫరా,సంపు వద్ద మోటార్లు,సంపు నుండి మార్కెట్,అద్దేపల్లి ట్యాంకులకు కొత్త పైపులైన్ల ఏర్పాటు,విద్యుత్‌శాఖకు చెల్లించాల్సిన డిపాజిట్లు వంటి పనులకు జల్ జీవన్ మిషన్ నిధులను ఖర్చు చేస్తారని ఆయన చెప్పారు.గుంటూరుకు చెందిన కాంట్రాక్టర్ రాంబాబు టెండరు పొందినందున త్వరలో రక్షిత మంచినీటి పథకం అభివృద్ధి పనులను వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు ప్రారంభిస్తారని తూనుగుంట్ల సాయిబాబా తెలియజేశారు.ప్రజల సంక్షేమంలో భాగంగా శాసనసభ్యుడు ఆనందబాబు నిధులను మంజూరు చేయించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భగవద్గీత పోటీలో నాగసైదేశ్వరికి స్వర్ణం



భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 6, ప్రభాతవార్త:భగవద్గీత పోటీ పరీక్షలలో భట్టి ప్రోలుకు చెందిన కూరాళ్ళ నాగసైదేశ్వరి బంగారు పతకం సాధించారు.శ్రీ గణపతి సచ్చిదానంద సద్గురు గ్రూపులో ఆన్లైన్ క్లాసులు వింటూ 700 భగవద్గీత శ్లోకాలు అక్షర దోషం లేకుండా పఠనం చేసి మైసూరులో నిర్వహించిన పోటీలలో పాల్గొన్న నాగసైదేశ్వరి గోల్డ్ మెడల్ సాధించింది. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా బహుమతి అందుకుంది.ఈ సందర్భంగా నాగసైదేశ్వరిని శనివారం తూనుగుంట్ల లక్ష్మీపార్వతి, తూనుగుంట్ల చాముండేశ్వరి,బూర్లె అరుణకుమారి,పులికొండ దేవసేన ఆండాలు,తూనుగుంట్ల నాగసుధారాణి,కూరాళ్ళ రవికుమార్,పలువురు ప్రముఖులు అభినందించారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 6, ప్రభాతవార్త: అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని సమాజంలో అందరూ సమానమనే నినాదంతో ప్రపంచాన్ని మేల్కొల్పిన మహనీయుడని ఎంపిపి వి.వి.లలితకుమారి అన్నారు.శనివారం భట్టి ప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. మల్లేశ్వరరావు,ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ,ఎంఇఓ ఎన్.దేవరాజు,డిప్యూటీ ఎంపిడిఓ విజయబాబు,ఎఓ సిహెచ్.జలజ,ఎఇ పి.ఆర్.సేతు రామచంద్రరావు,సిబ్బంది పాల్గొన్నారు.



**తహశీల్దార్ కార్యాలయంలో..** ప్రపంచ దేశాలలో కెల్లా ఉత్తమ రాజ్యాంగాన్ని అందించిన ఘనత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కే దక్కిందని మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు.స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిలో డిప్యూటీ తహశీల్దార్ అనగాని శాంతలక్ష్మి,మండల పరిషత్ కార్యాలయం అధికారులు,జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి మల్లికార్జునరావు,మండల వ్యవసాయ శాఖ అధికారి బి.బ్రహ్మారెడ్డి,ఎం.జక్రయ్య, బి.శ్రీనివాసరావు, విఆర్‌ఓలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ సేవలు ఆదర్శనీయం

రేపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కొనసాగించిన సేవలు ప్రశంసనీయమంటూ శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నుంచి తాలూకా సెంటరులోని అంబేద్కర్ కాంస్య వి గ్రహం వరకు అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ యువత,యువజన సంఘం నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ దమ్మ నివాళి,బౌద్ధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఐఆర్ఇఎఫ్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రెబ్బా ఇమ్మానియేల్,ఎస్సీ ఎస్టీబిసిమైనార్టీ సమైక్య అధ్యక్షుడు డి.సాంబశివరావు,సిపిఎం రేపల్లె డివిజన్ కార్యదర్శి సిహెచ్.మణిలాల్,దర్శి భాస్కరరావు,దోవా రమేష్ రాంజీ,జి.సురేష్,వి.రమేష్, సిహెచ్.లక్ష్మణరావు, ఎస్.ప్రభుకిరణ్ కె.భాస్కర్,కె.వెంకట్రావు, కరీముల్లాబేగ్,జూలకంటి బుజ్జిబాబు,ఆలూరి బిక్షాలు,మోక్షానందం,ఆవుల సాంబశివరావు,అంబటి జాకోబ్,కె.మోహనరావు,కూచిపూడి రవీంద్ర,ఎస్‌కె.మొహిద్దీన్, డి.అమరనాథ్, ఎస్‌కె సాజిద్‌బాషా, వి.వెంకటేశ్వరరావు,వాగోలు బాబూరావు,ఆర్.కోదండరామ్,సుధీర్,బి.అంక నాగదేవి,కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.






**టిడిపి ఆధ్వర్యంలో..** పట్టణంలోని తాలూకా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అంబేద్కర్ కాంస్య విగ్రహానికి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నేత అనగాని శివప్రసాద్ పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.అంబేద్కర్ సేవలను శివప్రసాద్ కొనియాడారు. అంబేద్కర్ అభిమానులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివరావుకు భజన సామ్రాట్,కళా బ్రహ్మ అవార్డులు

నగరం, డిసెంబరు 6, ప్రభాతవార్త:సాంస్కృతిక సేవలు చేస్తున్న తాతా సాంబశివరావు అభినందనీయుడని భక్తబృందం ప్రశంసించింది.శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సాంబశివరావుకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.హైద్రాబాద్‌కు చెందిన సాంస్కృతిక విభాగం సాంబశివరావుకు కళాబ్రహ్మ,భజన సామ్రాట్ అవార్డులు అందించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు.భజన సమాజం ద్వారా అనేక దేవాలయాలలో భజన కీర్తనతో పాటు ఆధ్యాత్మిక సేవలు చేసినందుకు ఉత్తమ పురస్కారం లభించిందని వక్తలు వివరించారు.తాతా సాంబశివరావు దంపతులను ఘనంగా సత్కరించారు. బడుగు వెంకటనారాయణ,ఎండూరి మధుసూధనరావు, ఎం. కోటేశ్వరరావు,యనమల చెన్న కేశవులు, యల్లాప్రగడ సీతాపతి,పొన్నపల్లి సత్యనారాయణ,జంజనం హేమశంకరరావు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యం మృతి తీరని లోటు




నగరం, డిసెంబరు 6, ప్రభాతవార్త:అనేక ఉద్యమాలలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఏవీపీకే సుబ్రహ్మణ్యం మృతి బాధాకరమని సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యుడు సిహెచ్.మణిలాల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నగరం మండలం రిటైర్డ్ ఉపాధ్యాయుడు,యుటిఎఫ్ నాయకుడు,ప్రజాతంత్ర ఉద్యమ నాయకుడు సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరమన్నారు.నగరం మండలంలోని ధూళిపూడిలో ఆయన విద్యాభ్యాసం చేసారన్నారు.నగరంలో టైప్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తూ ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి యుటిఎఫ్,సిఐటియు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న సుబ్రహ్మణం మృతి తీరని లోటని మణిలాల్ ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ విరమణ అనంతరం నగరం మండల పరిధిలో సిపిఎం,సిఐటియు చేపట్టిన ప్రజాతంత్ర ఉద్యమాలలో సుబ్రహ్మణ్యం క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నగరం మండల సిఐటియు నాయకుడు కె.గోపి,యుటిఎఫ్ కార్యదర్శి ఎం.వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## గ్రామాభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు

### -గ్రామంలో రూ.91.18లక్షల నిధులతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే నరేంద్ర

పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త: గ్రామాభివృద్ధిలో రాజీ పడే ప్రశక్తే లేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో రూ.91.18లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. తాను ఈ నియోజకవర్గంలోని మనిషి నని, ఈ ప్రాంత ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలు పరిష్కరించడమే తన ముందున్న కర్తవ్యమన్నారు. మరీ ముఖ్యంగా గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. అందులో భాగంగానే 15వ ఆర్థికం సంఘం నిధులు రూ.31లక్షలతో సైడు కాలువలు నిర్మాణం, రూ.7.58లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం ప్రారంభించడం జరిగిందన్నారు.



మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ నిధులు రూ.43.60లక్షలతో సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. సర్వశిక్షా అభియాన్ నిధులు రూ.9లక్షలతో ఎస్సీ కాలనీలో పాఠశాలకు కాంపౌండ్‌వాల్ నిర్మాణం చేయడంజరిగిందన్నారు. గ్రామంలోని కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులకు వారి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 4సెంట్ల పంచాయితీ స్థలాన్ని కేటాయిస్తూ తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలోని కన్వర్టడ్ క్రిస్టియన్ ప్రజల స్మశాన వాటిక కోసం 10సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, పంచాయితీ ఎఈ మదన్‌మోహన్, ఎపిఓ సుభాషిణి, ఎంపిఎ జోజిబాబు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, సొపాటి వెంకట్రావు, గణిపిశెట్టి రామకృష్ణ, గ్రామ సర్పంచి కొర్నపాటి అశోక్‌కుమార్, మాజీ సర్పంచి రామినేని శ్రీనివాస్, రావుల మంగపతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ - అరేనా 2025 ఘనంగా ముగింపు

మంగళగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త : మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు అరేనా-2025 విజయవంతంగా ముగిశాయి. వాలెడిక్టరీ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో వైభవంగా జరిగింది...రాష్ట్రంలోని 24 కళాశాలలకు చెందిన 878 మంది విద్యార్థులు మొత్తం 18 క్రీడా విభాగాల్లో పాల్గొనడం విశేషం. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు మరియు నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంగళగిరి ఎస్.ఐ. సిహెచ్. వెంకట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ పేట్రన్ రేవ్. సిస్టర్ డాక్టర్ ఉ. షౌరిలు, పేట్రన్ రేవ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, వైస్ ప్రావెన్సియలేట్ రేవ్. సిస్టర్ అగతా, ప్రిన్సిపల్ డా. బి. పాములా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎం. సూదీర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, మీడియా ప్రతినిధులు, న్యాయనిర్ణేతలు, కళాశాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు మరియు సహకారం అందించిన కన్సల్టెన్సీ సభ్యులను నిర్వాహకులు జ్ఞాపికలతో సన్మానించారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయని, ఈ తరహా పోటీలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని ముఖ్య అతిథులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమ విజయవంతానికి ఉపాధ్యాయులు, నిర్వాహకులు, ఆర్గనైజింగ్ టీమ్ సభ్యులు డా. ఎస్‌కె. ఫైజాన్ అలీ, డా. కె. సౌజన్య, డా. పి. లక్ష్మయ్య, సాయి శ్రీ లక్షి ్మ, జోజి బాబు, డా. మహర్షి తదితరులు శ్రమించారు...దేశభక్తి గీతంతో కార్యక్రమం ముగిసింది.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

మంగళగిరి డిసెంబర్ 6, ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వైకాపా మంగళగిరి సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ్ బుద్ధ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి, పార్టీ కార్యాలయంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈసందర్భంగా సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మీడియాతో మాట్లాడుతూ. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల భారత దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారన్నారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ యాదవ్, తాడేపల్లి మండల అధ్యక్షుడు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



## టర్కీ కి బయలుదేరిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ చంద్రిక



మంగళగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త : టర్కీలో ఈనెల రెండవ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగే ఏషియన్ సీనియర్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ కు భారతదేశం తరపున గుంటూరు జిల్లా మంగళగిరి కి చెందిన సీనియర్ అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ బొలినేని చంద్రిక 84 కేజీల విభాగంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లినట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధానీ లు శుక్రవారం సంయుక్తంగా తెలిపారు. ఈ పోటీల్లో బొలినేని చంద్రిక విజయం సాధించి పతకంతో దేశానికి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, గుంటూరు జిల్లా మంగళగిరి కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్ ఎన్ వంశీకృష్ణ, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి ప్రసాద్, పి భాస్కరరావు, జాయింట్ సెక్రెటరీలు సాయి రేవతి, ఎస్డి మస్తాన్ వలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పవన్ కుమార్, మల్లేశ్వరరావు, సందీప్, మధుబాబు, సుభాని చంద్రికకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, పవర్ ఇండియా ఉపాధ్యక్షులు మద్ది ప్రభాకర్ రావు, సౌత్ ఇండియా సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరావు లుఅంతర్జాతీయ మహిళా పవర్ లిఫ్టర్ చంద్రిక పోటీల్లో విజయం సాధించి పథకంతో తిరిగి రావాలని ఆకాంక్షి ంచినట్లు వారు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు బిసినేతలు ఘన నివాళి

తాడేపల్లి,డిసెంబర్ 06,ప్రభాతవార్త : ఆర్థికశాస్త్రవేత్త,గొప్ప రాజనీతిజ్ఞుడు,సామాజిక న్యాయ రథసారథిగా సంఘసంస్కర్తగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయంగా గొప్ప పేరు ప్రఖ్యాతలు గడించారని ఆంధ్ర ప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కొనియాడారు.మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలువురు బిసి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2సంవత్సరాల 11నెలల,18రోజులపాటు శ్రమించి,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకందించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరామ్ బాబాజీ,రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వర్లు,వాకా వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు జంజనం వరప్రసాద్,రామారావు,నాగేశ్వరరావు,సైదేశ్వరరావు,పవన్ తదితరులు బిసి నాయకులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు.



## వైసిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

తెనాలి టౌన్ డిసెంబర్6(ప్రభాతవార్త): రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు పిల్లి ప్రేమ రాజు ఆధ్వర్యంలో, పట్టణంలోని చినరావూరు లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో,13వ కౌన్సిలర్ కుర్రా సుజాత,బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఎంద్రపాటి అరుణకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేవరపల్లి కిషోర్ కుమార్, పిల్లి వీరయ్య, కుర్రా శ్రీను,దేవరపల్లి భూషణం,గోపతోటి ఎలీషా, బడుగు బుజ్జి,కనపర్తి డేవిడ్, జెన్నీ,విజయ్ చంద్ర, రామకృష్ణ, నరేంద్ర,దీనమ్మ, శోభ, తిరుమలేశ్వరి, బాబురావు, సూరిబాబు, పల్లె సామేలు,సుశీలరావు, దావీదు, మరియు న్యాయవాదులు అమర్లపూడి అశోక్,పిల్లి సతీష్ చంద్ర, కనపర్తి మధుకర్,శ్రీ అంబేద్కర్ మరియు సంఘ పెద్దలు,పెద్ద ఎత్తున అంబేద్కర్ అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీనే: డాక్టర్ చందు సాంబశివుడు

తెనాలి టౌన్ డిసెంబర్6(ప్రభాతవార్త): భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చగలిగే శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, పట్టణంలోని ముత్యం శెట్టి వారి పాలెం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక పరివర్తన చేయడమే మన అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని డాక్టర్ సాంబశివుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శేఖర్,ఉపాధ్యక్షులు గుర్రపు ద్వారక శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా రామకృష్ణ,పెనుగొండ శివకుమార్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్6(ప్రభాతవార్త): పట్టణంలోని హెచ్చివి ఛానల్ అధినేత కరణం వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా శనివారం ఆయన కుటుంబసభ్యులు,ఛానల్ న్యూస్ ఇన్చార్జి చొప్పర సుధాకర్ , సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద వికలాంగులకు,పేదలకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలు, నిరాశ్రయులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వాళ్ల ఆనందంగా ఉంది అన్నారు. అనంతరం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను, సాయి నరసింహ, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## 'భాషను బ్రతికించుకుంటేనే మనిషికి మనుగడ'

### తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవంలో వక్తలు

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్6(ప్రభాతవార్త): భాషను బ్రతికించుకుంటేనే మనిషికి మనుగడ అని, భాషా సంస్కృతాలే జీవన విధానానికి ప్రతిబింబాలని పలువురు సాహితీ వేత్తలు,ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు.బొల్లి ముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం ప్రారంభమయ్యాయి.తెనాలి మండల తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి మహోత్సవాలను ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందు సుబ్బారావు సభాధ్యక్షత వహించారు. తాహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, మానవతా విలువలను పెంచుకునేందుకు గొప్ప వారి జీవిత చరిత్రలను తెలుసుకోవాలన్నారు. శివరామకృష్ణ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యఅతిథి, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు మాట్లాడుతూ, తెలుగు భాష తెలుగు సాహిత్యం ఎందుకు అవసరమని కొందరు ప్రజా ప్రతినిధులు మాట్లాడటం శోచనియమన్నారు. భాష ఎందుకు ప్రాముఖ్యత సంతరించుకుందో తెలిసినవారు విద్యార్థులకు చెప్పాలన్నారు. విద్యార్థులను తప్పుదారి పట్టించవద్దని గురువులను తల్లిదండ్రులను కోరారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్ మాట్లాడుతూ, తెలుగు భాష మాధుర్యం వాటి అచ్చుల్లోనే ఉందని అన్నారు. తమిళులకు మనం గిట్టకపోయినా త్యాగరాజ కీర్తనలు పాడుకుంటున్నారంటే మన తెలుగు భాష గొప్పదనం తెలుస్తుందన్నారు. తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సుందర తెలుగు అని కితాబు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు ఆచార్యులు నారిసెట్టి వెంకట కృష్ణారావు, మొవ్వ సత్యనారాయణ, బొల్లిమంత కృష్ణ, చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మెగా తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. తన్నీరు శివశంకర్ బి వెంకట్, భీమేశ్వర ప్రసాద్, కే రమేష్ పర్యవేక్షి ంచారు.



## వడ్డే ఓబన్న కాంస్యవిగ్రహాన్ని రూపొందించిన సూర్య శిల్పశాల

తెనాలి టౌన్ డిసెంబర్6(ప్రభాతవార్త): పట్టణంలోని సూర్య శిల్ప శాలలో అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయం ప్రక్కన ప్రతిష్టించేందుకు వడ్డే ఓబన్న భారీ కాంస్య విగ్రహం రూపొందించారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సైన్యాధ్యక్షుడిగా ఉండి బ్రిటిష్ వారిని 18 మందిని చంపి బ్రిటిష్ వారి చేతిలో నరసింహారెడ్డితో పాటు అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న కాంస్య విగ్రహం తయారు చేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నామని,శిల్పులు కళా రత్న కాటూరి వెంకటేశ్వరరావు,రవిచంద్ర తెలిపారు. వడ్డే ఓబన్న కాంస్య విగ్రహాన్ని 3దీ టెక్నాలజీతో 6.6 అడుగుల ఎత్తులో సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం గువ్వల గుట్టపల్లి లో ప్రతిష్టించటానికి తయారు చేస్తున్నామని,జనవరి 11న ఓబన్న జయంతి సందర్భంగా ఈ రెండు విగ్రహాలు ఆవిష్కరణ జరుగుతాయని,వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మిత్రులని అందుకే నరసింహారెడ్డి ఆయన్ని సైన్యాధ్యక్షుడిగా నియమించారని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎన్నో భారీ కాంస్య విగ్రహాలు తయారు చేశామని,ఇద్దరు విగ్రహాలు తయారు చేసే అవకాశం తమ సంస్థకు రావడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు, గతంలో తాము పలనాటి వీరులు కన్నమదాసు, నాగమ్మ విగ్రహాలను, మాచర్లను పరిపాలించిన అణుగురాజు విగ్రహాలను తయారుచేసి పల్నాటి వాసుల ప్రశంసలు పొందామని అలాంటి ప్రశంసలు ఈ విగ్రహానికి కూడా వస్తాయని ఆశిస్తున్నామని కళా రత్న కాటూరి చెప్పారు.



## 'బాలికల చదువే భవిష్యత్తుకు దిశ' ..చలికోట్ల పంపిణీ - హెల్ప్ ఫౌండేషన్

క్రోసూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: క్రోసూరు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'బాలికల చదువు – ప్రేరణ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ–నాన్నల్ని కోల్పోయిన అనాధ బాలికలకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దాతల సహకారంతో చలికోట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తులసి మాట్లాడుతూ "నీ లక్ష్యం, నీ ఆశయం ఒక తరానికి ఉపయోగపడాలంటే చదువు ఒక్కటే దారి. ప్రతి విద్యార్థినీ ఉన్నత స్థాయికి చేరేలా చదువులో ముందంజ వేయాలి" అని చెప్పారు. ఆత్మీయ అతిథిగా క్రోసూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ,.ఐసిడిఎస్ సూపర్వైజర్,పాఠశాల ప్రిన్సిపల్ ఇందిరా ప్రియదర్శిని ,హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, సభ్యులు శ్రావణి, రామకృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

అమరావతి, డిసెంబర్ 6 ప్రభాతవార్త. భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశం లో వివిధ మతాలు కులాలు సంస్కృతులు పరిరక్షి స్తూ అందరూ మతసామరస్యం ఉండే విధంగా రాజ్యాంగం నిపుణులతో చర్చించి రాజ్యాంగం నిర్మించిన నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అన్నారు. సూరిబాబు దారా ప్రసాద్ టి లక్ష్మణ్ బూషి మాస్టర్ మాస్టర్ డాక్టర్ షరీఫ్ నాగబాబు శృంగారపట్టి రాజకుమార్ కె ఏషియా పౌలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సేవలు మరువలేనివి



గుంటూరు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త: స్వతంత్ర భారత చరిత్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయనం సువర్ణ అక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించిందని ఆయన జననం నిర్యాణం మరువలేనివని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా నలుమూలల నుంచి స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయటం ఆయన చేసిన అపార కృషికి తార్కానమని అన్నారు.

## 'అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం'


గుంటూరు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త: అంబేద్కర్ రాజ్యాంగమును రక్షి ంచుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ దళిత బహుజన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రదర్శన చేసారు. పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ నేతృత్వం లో పాయకరావుపేట లోని అంబేద్కర్ నగర్ వద్ద గల ఏర్పాటు చేయబడిన అంబేద్కర్ విగ్రహం నకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ,టౌన్ అధ్యక్షులు చిరుకూరి అర్జున్, కార్యదర్శి గంటా.,. లోవరాజు, టౌన్ మహిళ అధ్యక్షురాలు బోడపాటి లక్షీ ్మ, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు,అసెంబ్లీ ఇంచార్జ్ సాక రాధా కృష్ణ, పార్టీ నాయకులు జెక్కల సూరిబాబు, పెనుపోతులు సరస్వతి, వి. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చిప్స్ కళాశాలలో అవగాహన

గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త: నగరంలోని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చిప్స్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ మరియు విమెన్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళల సమగ్ర అభివృద్ధి, భావోద్వేగ సమతుల్యత, వారి భద్రత మరియు పోష్ యాక్ట్ అనుసరణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది అని ప్రిన్సిపాల్ డా. ఎస్ . విద్యాధర తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకోలాజిస్ట్ సీతా మహాలక్షి ్మ జెట్టి, ముఖ్యఅతిధిగా వచ్చారు.=ఈరోజు కాలంలో వచ్చే ఒత్తిడి, సందిగ్ధత, సోషల్ మీడియా ప్రభావం – ఇవన్నింటిని ఎదుర్కోవడానికి భావోద్వేగ అవగాహన, స్వీయ గౌరవం, ధైర్యం వంటి లక్షణాలు ఎంతో ముఖ్యమైనవి. ప్రతి ఉద్యోగిని, ముఖ్యంగా యువతులకూ, సురక్షి తమైన కార్యాలయ వాతావరణం గురించి స్పష్టంగా తెలియజేయాలి.




## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా తురకా రామారావు నియమకం



గుంటూరు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ స్థానిక జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా తురకా రామారావుకి బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు నియామకం పత్రం అందజేయటం జరిగింది. తుళ్లిమిల్లి రామకృష్ణ, నారాయణరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, కోవెలకారు రాకేష్ జీ, భాను కిషోర్ తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన రామారావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మాచర్ల, డిసెంబరు 6 ప్రభాతవార్త: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దివికేగినా నేడు ఆయన లేకున్నా ఆయన ఆలోచనలను అందిపుచ్చుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ పార్కులోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాచర్ల మండల ఇన్‌ఛార్జి మాచర్ల రూబెన్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యపడిందని ఆయన గుర్తు చేశారు. అంతరాలను పక్కనపెట్టి దళితులు బహుజనులు అందరూ ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆయన కోరారు. అంబేద్కర్ జీవితం ఒక తెరచిన పుస్తకమని ఆయన పడ్డ కష్టాలు ఆయనకు పేర్రణనిచ్చాయని మనుషులంతా సమానమేనని, వివక్షపై పూర్తిస్థాయి ధ్వజమెత్తి పీడిత కులాల ఆత్మగౌరవ జెండాగా వారి పక్షాన నిలబడి శాంతియుతంగా పోరాడి సాధించాడని ఆయనే మనకు ఆదర్శమని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం తీసుకువచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల దానియేలు మాదిగ, తీగల శ్రీను మాదిగ, చెరుకూరి కృపారావు, ఎండూరి మార్కు మాదిగ, మాచర్ల పట్టణ అధ్యక్షులు బొల్లెద్దుల మరియబాబు మాదిగ, యువజన నాయకులు మాచర్ల హరీష్ మాది, బొల్లెద్దుల శివ మాదిగ, కొమ్మురాజు మాదిగ, బొల్లెద్దుల సందీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మాచర్ల, డిసెంబరు 6 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ మాట్లాడుతూ దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారన్నారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ ఉద్దేశాలను, లక్ష్యాలను ప్రతిఒక్కరూ చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అనంతలక్ష్మి, నరసరావుపేట రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కృష్ణ, నరసరావుపేట ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాయుడు, రొంపిచర్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు జయరాం, రమేష్, తదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్సీఎం విశ్రాంత విచారణ గురువు శౌర్రెడ్డి కన్నుమూత

మాచర్ల, డిసెంబరు 6 ప్రభాతవార్త: మాచర్లలోని ఆర్సీఎం చర్చిలో 12 సంవత్సరాలు, రాయవరం చర్చిలో మూడు సంవత్సరాలు విచారణ గురువులుగా పనిచేసిన కొమ్మారెడ్డి శౌర్రెడ్డి శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సమితి ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు గాదె కిరీటిరెడ్డి, ప్రముఖ లాయర్ సీహెచ్ నాగిరెడ్డి, అందుగుల చంద్రయ్య, ముత్యాల పాపిరెడ్డి, కసిరెడ్డి శాంతిరెడ్డి, మోర భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఎర్రబోతుల శ్రీనివాసరావు, లాయర్ ఎ.బాలజోజి, జక్కిరెడ్డి మర్రెడ్డి, జక్కిరెడ్డి చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కారంపూడి, డిసెంబరు 6 ప్రభాతవార్త: జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు టి.లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షులు కామేపల్లి ఏడుకొండలు, టి.అంకిరాజు, సాయి, కోటేశ్వరరావు, కాశీ సీతారామయ్య, పెనుగొండ్ల వెంకటేష్, పుట్ట సాయి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయం ఎదుట శవంతో ఆందోళన

కారంపూడి, డిసెంబరు 6 ప్రభాతవార్త: పొలం విషయంలో అధికారులు న్యాయం చేయకపోవడంతో ఉద్రేకానికి లోనై కారంపూడికి చెందిన బత్తుల ముసలయ్య గుండెపోటుతో మృతి చెందారు. దీంతో బంధువులు ఆయన శవాన్ని తహశీల్దారు కార్యాలయం ఎదుట ఉంచి ఆందోళన చేపట్టారు. తమ పొలాన్ని ఆక్రమించుకుని రాళ్లు పాతినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని, దీంతో మనోవేదనకు గురై గుండెపోటుతో ముసలయ్య చనిపోయాడని బంధువులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు.




**అధికారుల హామీతో ఆందోళన విరమణ:** మృతుడు బత్తుల ముసలయ్యకు న్యాయం చేస్తామంటూ రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ఉదయం నుంచి కార్యాలయం ముందు శవంతో ఆందోళన చేస్తున్న వారు అధికారుల మాట విని ఆందోళన విరమించి శవాన్ని అక్కడి నుంచి తీసుకెళ్లారు.

## వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కారంపూడి, డిసెంబరు 6 ప్రభాతవార్త: వైసీపీ ఆధ్వర్యంలో కారంపూడిలోని అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ దళిత నాయకులు కాలే రాంబాబు, వైసీపీ నాయకులు కిలాన్ల కాశీ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

కారంపూడి, డిసెంబరు 6 ప్రభాతవార్త: మృతి చెందిన కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందజేశారు. ఇటీవల వెల్దుర్తిలో ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి వెళ్లి వస్తుండగా కారంపూడికి చెందిన మట్టుపల్లి శ్రీనివాసరావు (45) గుండెపోటుతో అక్కడే మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో మృతి చెందిన కుటుంబానికి శనివారం సాయంత్రం చెక్కును అందజేశారు. మృతి చెందినప్పుడు మట్టి ఖర్చుల కోసం రూ.20 వేలు అందజేసినట్లు నాయకులు తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, ఎస్వీఆర్ కృష్ణ, బాణావత్ బాలునాయక్, జానీబాషా, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలల హక్కులపై అవగాహన...

అమరావతి. డిసెంబర్ 6 ప్రభాతవార్త: దిడుగు గ్రామంలోని ఎం పి యు పి పాఠశాలలో గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు రక్షణ పై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రాజెక్ట్ కోఆర్డినేటరూ విమల వహించారు. రిసోర్స్ పర్సన్ గా సంస్థ సిబ్బంది దిలీప్ కుమారు విచ్చేసి మాట్లాడుతూ బాలల సంపూర్ణ వికాసం కోసం ఉపాధ్యాయులు కుటుంబం సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు . పిల్లల ప్రాథమిక హక్కులను కాపాడుదాం. బాలల రక్షణ సంరక్షణ చట్టాల గురించి వివరించారు.సిస్టర్ డియానా, గిడుగు గ్రామాన్ని డ్రాప్ అవుట్ లేకుండా ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానోపాధ్యాయుల జోస్పిన్ . ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంస్థ సిబ్బంది త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



# ఇండిగో సంక్షోభంతో ప్రత్యేక రైళ్లు

## ఐదో రోజుకు చేరినా పరిష్కారం కాకపోవడంపై కేంద్రం సీరియస్
## రద్దయిన విమానాల సంఖ్యను తగ్గించామంటున్న సంస్థ యాజమాన్యం






### ఇండిగోపై సుప్రీంలో పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోలో తలెత్తిన తీవ్ర సంక్షోభం ఐదో రోజుకు చేరింది. పైలట్ల కొరత, ప్రణాళికా లోపాల కారణంగా వందలాది విమానాలు వరుసగా రద్దు కావడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించిన ఇండిగో, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి హృదయ పూర్వకంగా క్షమాపణలు చెప్పింది. కస్టమర్లకు చెల్లించాల్సిన రిఫండ్ల ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని శనివారం స్పష్టం చేసింది. కార్యకలాపాలను తిరిగి గాడిన పెట్టేందుకు తమ బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయని ఇండిగో తెలిపింది. విమానాల షెడ్యూళ్లను స్థిరీకరించడం, ఆలస్యాన్ని తగ్గించడం, ప్రయాణికులకు పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవడంపై ప్రధానంగా దృష్టి సారించాం. నిన్నటితో పోలిస్తే శనివారం రద్దయిన విమానాల సంఖ్యను 850కి తగ్గించగలిగాం. రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను మరింత తగ్గిస్తామని భరోసా ఇచ్చింది. ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని టెర్మినల్స్, వెబ్‌సైట్, నోటిఫికేషన్ల ద్వారా అందిస్తున్నామని, ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయల్దేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించింది. రిఫండ్లకు సంబంధించిన సహాయం కోసం కస్టమర్ సపోర్ట్‌ను సంప్రదించాలని కోరింది. మరోవైపు, ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇండిగో యాజమాన్యానికి పలు కఠిన ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న రిఫండ్ల మొత్తాన్ని ఆదివారం రాత్రి 8 గంటల లోపు క్లియర్ చేయాలని అల్టిమేటం విధించింది. ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి, వారి నివాసానికి లేదా వారు కోరిన చిరునామాకు చేర్చాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ గడువులోగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్న ప్రయాణికులకు ఉపశమనం కల్పించేందుకు భారతీయ రైల్వే శాఖ ముందుకు వచ్చింది. ఆకస్మిక రద్దీని తట్టుకునేందుకు దేశవ్యాప్తంగా 37 ప్రీమియం రైళ్లకు అదనంగా 116 కోచ్‌లను జత చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా మొత్తం 114 అదనపు ట్రిప్పులు అందుబాటులోకి రానున్నాయి. ఇండిగో విమానాలు రద్దు కావడంతో ఇబ్బందులు పడుతున్న వేలాది మంది ప్రయాణికులకు ఊరట లభించనుంది. మొత్తం గా ఇండిగో సంక్షోభాన్ని పరిష్కరిం చేందుకు అటు సంస్థ, ఇటు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

**ఇండిగోపై సుప్రీంలో పిటిషన్ దాఖలు:** సంక్షోభంలో కూరుకుపోయిన విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్ పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో మానవతా సంక్షోభం తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి ఎఫ్‌డీటీఎల్ నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.



# భారత్ బంధాలను ఎవరూ వీటో చేయలేరు..

విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రపంచంలో ఏ దేశంతోనైనా సంబంధాలు ఏర్పరచుకునే హక్కు, స్వేచ్ఛ భారత్‌కు ఉన్నాయని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఒడుదొడుకులు కొనసాగుతున్నా భారత్, రష్యా సంబంధాలు స్థిరంగా ఉన్నాయన్నారు. శనివారం హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో జైశంకర్ మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రష్యాతో బంధం కారణంగా అమెరికా, భారత్‌ల వాణిజ్య ఒప్పందం మరింత క్లిష్టంగా మారిందా? అని విలేకరి ప్రశ్నించారు. ఇందుకు విదేశాంగ మంత్రి బదులిస్తూ వీలైనంత ఎక్కువ దేశాలతో సహకారాన్ని కొనసాగించడం భారత్‌కు ఎంతో కీలకం. ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలని ఎంపి చేసుకునే స్వేచ్ఛ ఉంది. గత 70.80 ఏళ్లుగా ప్రపంచం చాలా ఎత్తుపల్లాలు చూసింది. కానీ, భారత్, రష్యాల మధ్య బంధం స్థిరంగా కొనసాగుతోంది అని అన్నారు. వౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు అని వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ఓ ఒప్పందం కూడా జరుగుతుందన్నారు. భారత్ ప్రయోజనాలకు అనుగుణంగానే ఇది ఉంటుందన్నారు. తమ ప్రభుత్వానికి కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాకిస్థాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ గురించి ప్రశ్న ఎదురయింది. ఇందుకు జైశంకర్ బదులిస్తూ పాక్ సైన్యంపై విమర్శలు గుప్పించారు. దాని నిజస్వరూపం మనకు తెలుసు. దానివల్లే మన దేశానికి సమస్యలు వచ్చి పడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో శాంతి కోసం భారత్, చైనా సంబంధాలు కీలకమన్నారు. ఇటీవల ఇరుదేశాల సంబంధాలు బలపడిన విషయాన్ని ప్రస్తావించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు స్వదేశంలో మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. హసీనా అప్పగింతపై ఆయన మాట్లాడుతూ భారత్‌లో ఉండటం ఆమె వ్యక్తిగత విషయమన్నారు.

## భారత్‌లో నివాసం హసీనా వ్యక్తిగతం: జైశంకర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో మకాం అనేది ఆమె వ్యక్తిగత నిర్ణయమని, ఆమె దేశానికి రావడానికి దారితీసిన ప్రత్యేక పరిస్థితులే కీలక పాత్ర పోషించాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. శనివారం జరిగిన లీడర్‌షిప్ సదస్సులో ఆయన మాట్లాడుతూ గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో జరిగిన భారీ హింసాత్మక ఘటనల నేపథ్యంలో, 15 ఏళ్ల పాటు సాగిన షేక్ హసీనా పాలన ముగిసింది. ఆ సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు. ఆమె కోరుకున్నంత కాలం ఇక్కడ ఉండవచ్చా అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, ఆమె ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడికి వచ్చారు. ఆమె భవిష్యత్తు విషయంలో ఆ పరిస్థితులే ఒక ముఖ్యమైన అంశం. అంతిమ నిర్ణయం ఆమెనే తీసుకోవాలని వివరించారు.

## పుతిన్ విందుకు శశిథరూర్‌కు ఆహ్వానం: కాంగ్రెస్ మండిపాటు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్ పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో విందు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిపక్షంలోని రాహుల్, మల్లికార్జునఖర్గేను ఆహ్వానిం చకుండా, శశిథరూర్‌ను పిలవడంపై పెద్దఎత్తున చర్చజరుగుతుంది. ఈ విందులో పాల్గొనేందుకు థరూర్ అంగీకరించడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా విమర్శించారు. మా నాయకులను ఆహ్వానించలేదు. వాళ్లు ఎందుకు మాతో ఆటాడుతున్నారని అడగాలనుకుంటున్నా ఎవరో ఆడుతున్న ఆటలో మేము ఎందుకు భాగం కావాలి అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ మనస్సాక్షి ఉంటుం దని వ్యాఖ్యానించారు. ఖేడా వ్యాఖ్యల నేపథ్యంలో ఎంపి మనోజ్ తివారీ మండిపడ్డారు. పుతిన్‌కు ఇచ్చే విందుకు థరూర్‌ను ఆహ్వానిస్తే కాంగ్రెస్‌కు సమస్య ఏంటని ప్రశ్నించారు. ఏ ప్రాతిపదికన ఆహ్వానం అం దిందని తనకు తెలియదని థరూర్ అంతకుముందు అన్నారు. ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిం చకపో వడం సరైనది కాదని, అయితే తాను విందుకు హాజరవుతానని చెప్పారు.

## డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రస్తుత కృత్రిమమేధ యుగంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ కూడా ఒకటి. ఈ డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఇలాంటి కంటెంట్ కట్టడకి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించేలా ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రతిపాదించారు. శివసేన ఎంపి శ్రీకాంత్ షిండే ఈ డీప్‌ఫేక్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇలాంటి కంటెంట్ రూపొందించేందుకు వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి చేయాలన్నారు. వేధింపులు, మోసం, తప్పుడు సమాచారం కోసం డీప్‌ఫేక్‌ను దుర్వినియోగం చేయడం పెరిగిపోయింది.

## లాత్వియాలో గంటల్లెక్కన అద్దెకు భర్తలు..
### పురుష జనాభా తగ్గిపోవడమే కారణమంటున్న నిపుణులు



**లాత్వియా, డిసెంబరు 6:** ప్రపంచంలోని కొన్ని దేశాల్లో నెలకొన్న పరిస్థితులు ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. వ్యసనాలతో పురుషజనాభా వారికి తగ్గిపోతుండటంతో జననాలు కూడా కష్టం అవుతున్నట్లు దేశం గుర్తించింది. అలాగే సంతానోత్పత్తి కూడా సంక్లిష్టం అవుతుండటాన్ని దేశం గుర్తించింది. అంతేకాదు ఈ చిన్న ఐరోపా దేశమైన లాత్వియాలో ఇపుడు కొత్తట్రెండ్ జోరందుకుంది. పురుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో అక్కడి మహిళలు వినూత్న మార్గాలను అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఇంటి పనుల కోసం భర్తలను గంటల లెక్కన అద్దెకు తీసుకోవడం ఇప్పుడు అక్కడ కొత్తట్రెండ్‌గా మారింది. యూరోస్టాట్ గణాంకాల ప్రకారం లాత్వియాలో పురుషుల కంటే మహిళలు 15.5శాతం ఎక్కువగా ఉన్నారు. ఇది యూరోపియన్ యూనియన్‌లోని ఇతర దేశాల సగటు వ్యత్యాసం కంటే మూడు రెట్లు అధికం. ముఖ్యంగా 65 ఏళ్లు పైబడిన వారిలో ప్రతి ఇద్దరు మహిళలకు ఒక పురుషుడు మాత్రమే ఉన్నాడు. ఈ మగవారి కొరత రోజువారీ జీవితంలో, కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోందని స్థానిక మహిళలు చెబుతున్నారు. సరైన భాగస్వామి దొరక్క చాలామంది మహిళలు విదేశాలకు వెళ్తున్నారని మరికొందరు పేర్కొన్నారు. ప్లంబింగ్, కార్పెంటరీ, రిపేర్లు, పెయింటింగ్, కర్టెన్లు బిగించడం వంటి పనుల కోసం మహిళలు ప్రత్యేక ఏజెన్సీలను ఆశ్రయిస్తున్నారు. కొమాండా24, రెమోంట్ డార్బి. ఎల్వి వంటి సంస్థలు హజ్బెండ్ ఫర్ యాన్ అవర్ (గంటకు ఒక భర్త) పేరుతో ఆన్‌లైన్‌లో సేవలు అందిస్తున్నాయి. ఫోన్ చేసిన వెంటనే నిపుణులైన పురుషులు వచ్చి పనులు పూర్తి చేస్తున్నారు. లాత్వియాలో ఈ పరిస్థితికి పురుషుల ఆయుర్దాయం తక్కువగా ఉండటమే ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పురుషుల్లో అధిక ధూమపానం (31 శాతం), అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం వంటి సమస్యలు వారి ఆయుష్షును తగ్గిస్తున్నాయి. ఈ రెంట్ ఏ హజ్బెండ్ ట్రెండ్ కేవలం లాత్వియాకే పరిమితం కాలేదు. గతంలో యూకేలో కూడా ఓ మహిళ తన భర్తను ఇలాంటి పనుల కోసం అద్దెకు ఇస్తూ వార్తల్లో నిలిచింది.

# ట్రంప్‌కు ఫిఫా పీస్ ప్రైజ్



**న్యూజెర్సీ, డిసెంబరు 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన గౌరవం లభించింది. ఫుట్‌బాల్ క్రీడను పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ ఫిఫా కొత్తగా ఏర్పాటు చేసిన శాంతి బహుమతిని (పీస్ ప్రైజ్) తొలిసారి ట్రంప్‌నకు ప్రధానంచేసింది. 2026 వరల్డ్ కప్ డ్రా వేడుకలో ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో ఈ పురస్కారాన్ని ట్రంప్‌నకు ప్రదానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఐక్యతను ప్రోత్సహించేందుకు ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు ఇన్ఫాంటినో తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్‌కు బంగారు పతకం, ఆయన పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన ట్రోఫీని బహూకరించారు. ఒక నాయకుడి నుంచి మనం కోరుకునేది ఇదే. ప్రజల గురించి ఆలోచించే నాయకుడు కావాలి. ఇది మీ బహుమతి, మీ శాంతి బహుమతి అని ఇన్ఫాంటినో ట్రంప్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ పురస్కారం అందుకోవడంపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తన జీవితంలో లభించిన గొప్ప గౌరవాలలో ఒకటని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులతో పాటు, వరల్డ్ కప్ సహఆతిథ్య దేశాలైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గాజాలో కాల్పుల విరమణకు ట్రంప్ చేసిన ప్రయత్నాలకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సి ందని ఇన్ఫాంటినో గతంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు లభించింది. ఆసక్తికరంగా, ఆ పురస్కారాన్ని ఆమె ట్రంప్‌కు పాక్షికంగా అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. కరేబియన్‌లో డ్రగ్స్ పడవలపై దాడులు, వలసదారులపై కఠిన వైఖరి వంటి అంశాలపై ట్రంప్ ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ అవార్డు రావడం గమనార్హం.

## సోషల్ మీడియాలో ఫోటోలు మార్ఫింగ్ చేసిన వ్యక్తి అరెస్ట్

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మహిళ కు చెందిన ఫోటోలను మార్ఫింగ్ చేసి ఫేస్బుక్ లో పెట్టిన వ్యక్తిని పట్టాభిపురం పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు. జె.కె.సి కాలేజ్ రోడ్డులో నివాసం వుండే ఒక మహిళ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఫేస్బుక్ లో పెట్టడంతో ఆ మహిళ పట్టాభిపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. సిఐ గంగా వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగించారు. గిద్దలూరు, కృష్ణమ్మ శెట్టి పాలెం కు చెందిన నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి గా గుర్తించి అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న, తాగుతున్న 8మంది అరెస్ట్



**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** :గంజాయి విక్రయం, వినియోగం మరియు సరఫరా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాల మేరకు, సౌత్ డిఎస్పీ భానోదయ పర్యవేక్షణలో నల్లపాడు సీఐ వంశీధర్ నేతృత్వంలో నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. ఈ క్రమంలో అక్రమంగా గంజాయి అమ్ముతూ, తాగుతున్న 4 మందినీ, గంజాయి తాగుతున్న 4 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి, మొత్తం 3.195 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## వివాహ వయసు రాకున్నా పరస్పర ఆమోదంతో సహజీవనం సబబే..
### రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

**జైపూర్; డిసెంబరు 6:** యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. యువ జంట రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకు డికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.

## పుతిన్‌మోడీల భేటీపైనే అమెరికా మీడియా ఫోకస్



**వాషింగ్టన్, డిసెంబరు 7:** ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఢిల్లీలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై అమెరికాలోని అమెరికా మీడియా ప్రత్యేక ఫోకస్ పెంచింది. రష్యా, పాశ్చాత్య దేశాల మధ్య భారత్ అనుసరిస్తున్న వ్యూహాత్మక సమతుల్యతకు ఈ భేటీ ఒక పరీక్ష అని పేర్కొన్నాయి. ఇంధనం, రక్షణ సంబంధాలు, వాషింగ్టన్ నుంచి వస్తున్న ఒత్తిళ్ల నడుమ ఇరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత బంధం ఈ పర్యటనను ఎలా ప్రభావితం చేసిందో తమ కథనాల్లో వివరించాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రష్యా నుంచి తక్కువ ధరకు ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా ద్వితీయ శ్రేణి ఆంక్షల ఒత్తిడి పెరుగుతున్న సమయంలో ఈ భేటీ జరిగిందని పేర్కొంది. ఇంధన భాగస్వామ్యంపై ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉందని పుతిన్ హామీ ఇచ్చారని, ఇంధన భద్రత ఇరు దేశాల మధ్య బలమైన అంశమంటూ మోదీ అభివర్ణించారని తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం ఈ సమావేశం భారత్ విదేశాంగ విధానంలో ఒక కీలక ఘట్టం. ఉక్రెయిన్ శాంతి చర్చల కోసం వాషింగ్టన్ ఒత్తిడి తెస్తున్నప్పటికీ, మాస్కోతో పాత సంబంధాలను కొనసాగించడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ఇది నిదర్శనమని పేర్కొంది. పుతిన్‌కు మోదీ ఆత్మీయ ఆలింగనంతో స్వాగతం పలకడాన్ని, 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యాన్ని ఈ కథనం హైలైట్ చేసింది. న్యూయార్క్ టైమ్స్ ఇరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాన్ని నొక్కి చెప్పింది. భారత్‌రష్యా మైత్రిని ధ్రువతారతో పోల్చారని గుర్తుచేసింది. చైనాపై అతిగా ఆధారపడ కుండా ఉండేందుకు రష్యాకు భారత్ ఒక ప్రత్యా మ్నాయంగా కనిపిస్తోందని నిపుణుల అభిప్రా యాలను ఉటంకించింది. మొత్తం మీద, అమె రికా మీడియా కథనాలన్నీ ఒకే విషయాన్ని స్పష్టం చేశాయి. భారత్ ఒకే సమయంలో తన ఇంధన ప్రయోజనాలను కాపాడుకుంటూ, వాషిం గ్టన్ ఒత్తిడిని ఎదుర్కొంటూ, మాస్కోతో చారిత్రక సంబంధాలను కొనసాగించడానికి ప్రయత్నిస్తోందని విశ్లేషించాయి.

## హెచ్1బి వీసా దుర్వినియోగంపై కఠిన చర్యలకు డిమాండ్: సెనేటర్ రూబెన్ గాలెగో

**వాషింగ్టన్, డిసెంబరు 6:** అమెరికాలో హెచ్1బీ వీసాల వినియోగంపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అగ్రశ్రేణి టెక్ కంపెనీలు స్థానిక అమెరికన్ ఉద్యోగులను తొలగిస్తూ, వేల సంఖ్యలో విదేశీ నిపుణులను నియమించుకోవడంపై సీనియర్ సెనేటర్ రూబెన్ గాలెగో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలని ఆయన ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామం హెచ్1బీ వీసాలపై ఎక్కువగా ఆధారపడే భారతీయ టెక్ నిపుణులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశంఉంది. యూఎస్‌సీఐఎస్ డైరెక్టర్, అటార్నీ జనరల్‌కు రాసిన లేఖలో గాలెగో పలు అంశాలు ప్రస్తావించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి నైపుణ్యం కలిగిన వలసదారులు అవసరమే. కానీ, ఆ కార్యక్రమాలు అమెరికన్ ఉద్యోగులను తొలగించడానికి లేదా వారి స్థానాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గంగా మారకూడదని ఆయన స్పష్టంచేశారు. కొన్ని పెద్ద టెక్ కంపెనీలు లక్షలాది మంది స్థానిక ఉద్యోగులను తొలగించాయని, అదే సమయంలో 2025 ఆర్థిక సంవత్సరంలో 30,000 మందికి పైగా విదేశీ నిపుణులకు హెచ్1బీ వీసాలు పొందాయని ఆయన ఆరోపించారు.

# త్వరలో భారత్‌కు 40 వేల ‘లైట్ మెషిన్ గన్స్’



**జెరూసలేం, డిసెంబరు 6:** వచ్చే యేడాది ఆరంభంలో దాదాపు 40 వేల లైట్ మెషిన్ గన్స్ (ఎల్ఎంజి)ను భారత్‌కు సరఫరా చేయనున్నట్లు ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యుఐ) వెల్లడించింది. వీటితోపాటు దాదాపు 1.70 లక్షల కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోం శాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పిటిఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యుఐ సిఇఒ షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. ‘గతేడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా.. ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందాం. వచ్చే యేడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నాం. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ ( సిక్యూబి) కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా.. తమ సంస్థ రెండో బిడ్డర్. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నాం. ఈ యేడాది చివరి లేదా వచ్చే యేడాది ప్రారంభం నాటికి ఖరారు అవుతుందని ఆశిస్తున్నాం’ అని ఐడబ్ల్యుఐ సిఇఒ వెల్లడించారు.

కార్బైన్స్‌కు సంబంధించి 60 శాతం ఆయుధాలను భారత్ ఫోర్జ్ నుంచి, మిగతా నలభై శాతం (1.70 లక్షల ఆయుధాలను) అదానీ గ్రూపు అనుబంధ సంస్థ పిఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేయనుంది. ఇక ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ అర్బెల్ టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతున్నామని షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. యుద్ధ భూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంలో చురుగ్గా వ్యవహరించేందుకు ఇదెంతో ఉపకరిస్తుందన్నారు. ఒప్పందం పూర్తికాగానే ఇజ్రాయెల్‌తోపాటు భారత్‌లోనూ వీటి తయారీ చేపడతామన్నారు.

**ఏమిటీ అర్బెల్ టెక్నాలజీ?:** అర్బెల్ (ఎఆర్‌బిఇఎల్) టెక్నాలజీలో అధునాత సెన్సర్లు ఉంటాయి. రియల్ టైమ్ బాలిస్టిక్ కంప్యూటేషన్, లక్ష సముపార్జన సామర్థ్యం ద్వారా సైనికులు లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించగలరు. దానిలో వాడే మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ (ఎంఇఎంఎస్) అల్గారిథం ద్వారా ఆయుధం సరిగా లక్ష్యాన్ని ఛేదించగలదా లేదా? అని మిల్లీసెకన్లలో అంచనా వేస్తుంది. మొదటి షాట్ తర్వాత షూటర్ ట్రిగ్గర్‌పై వేలు అలాగే ఉంచితే షూటర్ ప్రవర్తనను విశ్లేషించి తదుపరి రౌండ్లను కూడా విడుదల చేస్తుంది.

## జిజిహెచ్ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం
### .. తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా

**గుంటూరు మెడికల్ , డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్), గుంటూరులో డాక్టర్ వై. నిర్మల కరణం పేరుతో నిర్మించిన స్మారక ఆల్ డి ఫ్రెస్కో అంపి థియేటర్‌ను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ తమీం అన్సారియా ఐఏఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. డాక్టర్ రాజా కరణం దాతృత్వంతో రూ.30 లక్షల వ్యయంతో ఈ ఆడిటోరియం ఏర్పాటు చేసారు. ప్రారంభోత్సవ వేడుకలో ఎమ్మెల్యే నసీర్






మాట్లాడుతూ, జిజిహెచ్‌ను కార్పొరేట్ ప్రమాణాలకు తీసుకెళ్లే దిశలో దాతలు అందిస్తున్న మౌలిక వసతులు కీలకం. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో, హాస్పిటల్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతోంది అని తెలియజేశారు. దాత డాక్టర్ రాజా కరణం, తన సతీమణి డాక్టర్ నిర్మల కరణం పేరుతో హాస్పిటల్‌కు అవసరమైన సదుపాయాలను నిరంతరం అందించడం హర్షణీయమని అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా దాత రాజా కరణంను సభలో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు పొదిల ప్రసాద్, తాతినేని గోపాలరావు, యడ్లపాటి అశోక్ కుమార్, ఆరోవ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ బొజ్జా వేంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ లు గ్రేడ్-1 గంగమ్మ, మాధురి, ఐసియన్ స్టాఫ్ నర్సులు పొత్తూరి మనీషా, షేక్ షబాన సుల్తానా, నూరి మరియు జిజిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసిమ్ మునీర్‌ను అరెస్టు చేయాల్సింది: మైఖేల్ రూబిన్



**వాషింగ్టన్, డిసెంబరు 6:** పాకిస్థాన్‌తో అమెరికా సంబంధాలపై పెంటగాన్ (అమెరికా రక్షణ వ్యవహారాల కేంద్రం) మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత జులైలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లకు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ అధికారిక నివాసంలో ఆతిథ్యం ఇవ్వడాన్ని రూబిన్ తప్పుబట్టారు. పదే పదే అంతర్జాతీయ నియమాలను ఉల్లం ఘిస్తూ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశంతో అమెరికా వ్యవహరిస్తున్న తీరు సరిగాలేదన్నారు. పాకిస్థాన్‌ను వెంటనే ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసిమ్ మునీర్ కు ఆతిథ్యం ఇవ్వడం కాదు, అరెస్టు చేసి ఉండాల్సిందని రూబిన్ పేర్కొన్నారు.

7-12Pg6exHMNWJQE 10_7-12Pg6exHMNWJQE.qxd 06/Dec/25 10:53 PM Page 1





# ఎపి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలు



మీడియాతో మాట్లాడుతున్న దిలీప్ రాజా తదితరులు

**గుంటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఔత్సాహిక యువతీయువకులకు ప్రోత్సహకరంగా జనవరి 4 న తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఎంతో ప్రతిష్టాత్మగా ఎలాంటి ప్రవేశ రుసుం లేక్కుండా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలను పోటీలను నిర్వహిస్తున్న ఖిమాఏపిఖి సంస్థ విడుదల చేసింది. ఈ మేరకు పోటీల కన్వీనర్,సినీ దర్శకుడు దిలీప్ రాజా స్థానిక మాఏపీఖి కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. నియమ నిబంధనలు తెలియ చేశారు. న్యాయపరమైన వివాదాలు రాకుండా కథ తన స్వీయ రచన అని, ఎక్కడనుండి కాపీ చేయలేదని రచయిత ధృవీకరణ పత్రాన్ని పోటీల్లో పాల్గొనే సంస్థలు పంపిం చాలన్నారు. కాపీ రైట్ ఉన్న మ్యూజిక్ ట్రాక్స్ ని షార్ట్ ఫిల్మ్ లో రీ రికార్డింగ్ కు ఉపయోగించితే తదుపరి పరిణామాలకు ఆయా ప్రొడక్షన్ యూనిట్లే భాద్యత వహించవలసి ఉంటుందని దిలీప్ రాజా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజన్స్ ద్వారా రీ రికార్డింగ్ మ్యూజిక్ పొందవచ్చని ఆయన సలహా ఇచ్చారు.

చట్టపరమైన సమస్యలు తెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు . గతంలో యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ , సోషల్ మీడియాలో ప్రసారం చేసిన షార్ట్ ఫిల్మ్ లు ఈ పోటీలకు అనర్హతగా ప్రకటించడమైనదన్నారు. షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కో కన్వీనర్ దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 15 నిమిషాల నిడివి మించకుండా పెన్ డ్రైవ్ ద్వారా వ్యక్తిగతంగా కానీ రిజిస్టర్ పోస్టులోగానీ మాఏపి కార్యాలయం,ఆలపాటి నగర్, సుల్తానాబాద్ ,

తెనాలి 522 202, గుంటూరు జిల్లా చిరునామాకు ఈనెల 25 లోగా పంపించ వలస్నిదిగా ఆయన తెలిపారు.

## పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని వ్యతిరేకించాం

### - బిజెపి రాష్ట్ర చీఫ్ పివిఎన్ మాధవ్

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:** పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని వ్యతిరేకించినట్లు ఏపీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. దేవుడి సొత్తు విషయంలో రాజీ చేయడం సరికాదని పేర్కొన్నారు. పరకామణి చోరీ కేసు విచారణను జగన్ స్వాగతించాలని కోరారు. ఈ వ్యవహారంలో సీసీ ఫుటేజ్ ఎలా తొలగించారో బయటకు రావాలని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి,పరకామణి ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధర్మం కోసం మాత్రమే తితిదే నిధులు కేటాయించాలని కోరారు.

## విద్యుత్ చార్జీల తగ్గింపునకు సౌరవిద్యుత్ ఉపయోగపడాలి : సిపిఎం బాబురావు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** పెద్ద పెద్ద కంపెనీలు, ఫ్యాక్టరీలకు మేలు చేసి...సామాన్యులపై భారాలు వేసేలా సోలార్, ఇతర సంప్రదాయే తర విద్యుత్తు



విధివిధానలు రూపొందించడం దారుణమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు పేర్కొన్నారు. కాలుష్య నివారణకు విద్యుత్ ఛార్జీల తగ్గింపునకు సౌరవిద్యుత్తు ఉపయోగపడాలన్నారు.అటువంటి ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజలపై భారం పడేలా ఉండకూడదన్నారు. కేంద్రం వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్తును అందించే కుసుమ్ 3 పథకం టారిఫ్‌పై బాబురావు ఒక ప్రకటన విడుదల చేసారు.. సెకీ ద్వారా అదానీ సంస్థ నుంచి 7వేల మెగావాట్ల విద్యుత్తును యూనిట్‌కు రూ.2.49 చొప్పున కొనుగోలు చేయడం భారమని విమర్శలుండగటా, వ్యవసాయ పంపుసెట్లకు వినియోగించే విద్యు త్‌ను రూ.3.18 చొప్పున కొనాలని ప్రభుత్వం ప్రతిపాదించడం దుర్మార్గమన్నారు. పారదర్శకంగా అన్ని సంస్థలూ పోటీలో పాల్గొనే అవకాశం లేకుండా ఎంపిక చేసిన సంస్థలకే టెండర్‌లో పాల్గొనే అవకాశం కల్పించడం తగదన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం 17 నెలల్లోనే రూ.23,884 కోట్ల భారాలు మోపిందని దుయ్యబట్టారు. మిగులు విద్యుత్ పేరుతో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిపివేస్తున్నారని అయినా ఫిక్స్‌డ్ ఛార్జీల పేరుతో ఆ భారం వినియోగదారులపై మోపుతున్నారని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధుల అండ ఉన్న కంపెనీల నుంచి సౌర విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని..కంపెనీలు, ప్రజాప్రతినిధులు,అధికారులు కుమ్మక్కై వినియోగదారులపై సోలార్ భారం పెంచుతున్నారన్నారు.

## పోలీస్ వృత్తి సమాజ రక్షణ

### - తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిపై ఖాకీయూనీఫామ్ ధరించి పోలీస్ వృత్తి సమాజ రక్షణబాధ్యతతో కూడిన పవిత్రసేవగా భావించాలని , ఆవిషయం గుర్తుపెట్టుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ప్రజలకు సేవచేయడం ఒకవరమని, ప్రజలు కూడా మన కుటుంబసభ్యులే అనే భావనతో పనిచేయాలన్నారు. క్రమశిక్షణ పోలీసుశాఖలో ప్రతి అధికారికి ప్రాణం వంటిదన్నారు. అనంతపురం రేంజి పరిధిలో తిరుపతి జిల్లాకు కేటాయించబడిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐలకు పోస్టింగ్‌లిచ్చే కార్యక్రమం శనివారం పోలీస్‌అతిధిగృహంలో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు నూతన ఎస్ఐలకు దిశానిర్ధేశం చేశారు. తిరుపతి పుణ్యక్షేత్రమని,యాత్రాస్థలమని ఇక్కడ విధి నిర్వహణ ఎంతో పుణ్యంగా భావించాలన్నారు. పోలీస్‌శాఖలో కొత్తగా నియమితులైన ఎస్ఐలతో విధి నిర్వహణ పట్ల అనుసరించాల్సి న విధానాన్ని స్పష్టంగా తెలిపారు. విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత, నైతికవిలువలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే సేవలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఎస్ఐ బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు సేవచేయాలన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సహా వైఎస్సార్సీ సభ్యులను కార్యాలయంలో ఉంచి తాళాలు వేసిన కూటమి సభ్యులు

### ప్రధాన సమస్యపై చర్చ లేకుండా వాయిదా వేసినందుకే..

**నరసాపురం ప్రభాతవార్త:** నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం ఆద్యంతం ఉద్రేకంగా సాగింది. సమావేశం ప్రారంభం నుండి పలు గొడవలు బయటాయింపులు చివరకు ఆఫీసుకు తాళాలు వేసేంతవరకు వెళ్ళింది. కమిషనర్ చెబుతున్న సమాధానాలు సరిగా లేవని ఆయన అన్ని అబద్ధాలే చెబుతున్నారని మున్సిపాలిటీ చివరకు ప్రతి వీధి కూడా కంపోస్ట్ యార్డ్ గా మారిపోయాయని చైర్పర్సన్ బి వెంకటరమణ సభ్యులు ఎస్ సురేష్ వి శ్రీనివాస్ కొత్తపల్లినానీ కోటిపల్లి సురేష్ తదితరులు నిరసన వ్యక్తం చేసారు. కమిషనర్ను గవర్నమెంట్ కు సరెండర్ చేయాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి పంపాలని బర్రె జయరాజు సూచించారు. బాక్స్ టెండర్ల రూపంలో కమిషనర్ లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని పలువురు సభ్యులు ఆరోపించారు. ప్రజాధనాన్నిఈ విధంగా ఖర్చు చేసేస్తే ఇక కౌన్సిల్కు ఏమి విలువ ఉంటుందని నిలదీశారు. బాక్స్ టెండర్ల విషయంలో సభ్యులు కేసరి గంగరాజు వన్ ఎం రెడ్డి శ్రీనివాస్ మధ్య తీవ్ర వివాదం జరిగింది. తనను అవమానకరంగా మాట్లాడార ని ఆరోపిస్తూ గంగరాజు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో వైకాపా సభ్యులు పోడియం ముందు బైఠాయించారు. కంపోస్ట్ యార్డ్ సమస్యను దాటవేస్తూ తీర్మానం చేయకపోవడం పట్ల కూటమి సభ్యులు మెయిన్ గేటుకు తాళాలు వేశారు. సభ్యులు లోపల ఇరుక్కుపోయారు. కూటమి సభ్యుల చర్యలను చైర్ పర్సన్ సహా వైకాపా సభ్యులుమీడియా సమావేశంలో ఖండించారు.

## కాలానికనుగుణంగా వ్యాపార ప్రణాళికలు రూపొందించుకోవాలి :ఆచార్య మాధురి పరదేశి



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థినులు కొత్తగా వ్యాపార ప్రణాళికలను రూపొందించుకోవడం ద్వారా వ్యాపారాన్ని ప్రారంభించే అవకాశం కలుగుతుందని పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య మాధురి పరదేశి తెలిపారు. విద్యపరిశోధన వంటి అంశాలకు అన్వయించు కోవచ్చని తెలిపారు. విద్యార్థినులు కొత్త ఆలోచనలతో వినూత్నంగా వ్యాపారంలో రాణించాలన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ,ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం ఇన్నోవేటివ్ ఆలోచనలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఐసి సభ్యులు డాక్టర్ వై.అనిత,డాక్టర్ సువర్ణలత పాల్గొన్నారు.

## ఎపి ఎంపిలంతా ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం పనిచేస్తున్నారు : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు. షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు. విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు."రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే,



ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. పోలవరం జాతీయ హోదా కలిగిన ప్రాజెక్ట్ పోలవరాన్ని ప్రాజెక్ట్ కాస్త రిజర్వాయర్ గా మార్చారు గ్రావిటీ ప్రాజెక్ట్ ను లిఫ్ట్ ఇరిగేషన్ చేశారని ఈ మీడియా సమావేశంలో షర్మిల ఆరోపించారు. 45 మీటర్ల నుంచి 41 తగ్గిస్తే ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదు.

## కాపులకు 12శాతం రిజర్వేషన్లివ్వాలి: కెఆర్‌పిఎస్ డిమాండ్

**విజయవాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** బిసిలకు, ఈడబ్ల్యుసి లోని ఓసిలకు ఇబ్బంది లేకుండా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలవారికి విద్య. ఉపాధి, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టులు, నామినేటెడ్ వర్కుల్లో సత్వరం రిజర్వేషన్లు కల్పించాలని కె.అర్.పి.యస్ రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మాసాబత్తుల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మా జనాభా ప్రకారం వాటా మాకు ఇవ్వాలి. బి.సి.లకు స్థానిక సంస్థలలో 34 రిజర్వేషన్లు కల్పిస్తామంటూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ వెంటనే అమలు చేయాలన్నారు. టి.డి.పి. 2014 మేనిఫెస్టోలో ఒకసారి బి.సి.(ఎఫ్) ద్వారా 5 కాపులకు రిజర్వేషన్లని, మరొక సారి టి.డి.పి.

ప్రభుత్వం వారు మోసం చేయడంతో 2019 ఎన్నికలలో టి.డి.పి. ఓడి పోయిందన్నారు.

## జాతీయ రహదారి-65పైనే రోడ్డు ప్రమాదాలు అధికం

### 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయి : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



రహదారి భద్రత కమిటీ (డి ఆర్ ఎస్ సి) సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ,విజయవాడ పోలీసు కమీషనర్ రాజేంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 6.ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయరహదారి -65పై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఏపీ రాజధాని ప్రాంత హెడ్ క్వార్టర్ డిస్ట్రిక్ ఎన్టీఆర్ జిల్లా రహదారి భద్రత కమిటీ (డి ఆర్ ఎస్ సి) సమావేశం వెల్లడింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్షీ శ మాట్లాడుతూ గతేడాది కంటే ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గిందన్నారు.ఎక్కువగా ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రహదారులపై వేగ పరిమితులు తెలిపే సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం కీలకమన్నారు.ఓవర్ లోడింగ్ వాహనాలపై చర్యలు చేపట్లాన్నారు. 2026 లో రోడ్డు ప్రమాద మరణాలను బాగా తగ్గించాలన్నారు...కొన్ని ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు..ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలోనే అధిక రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులలో శిక్షలు పడేలా చూడాలన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ (డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ) సమావేశంలో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్షీ శ మాట్లాడుతూ..2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1343 ఉండగా, ఈ సంవత్సరంలో 918 కి తగ్గిందని చెప్పారు. మరణాలలోనూ తగ్గుదల కనిపించిందని, 432 నుంచి 317 కి తగ్గాయని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో కలిసి చేపట్టిన చర్యల వల్ల ఈ పురోగతి సాధ్యమైందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మూడోవంతు ప్రమాదాలు, మరణాలు ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ రహదారిలో ఎన్ హెచ్ 65 లో 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రహదారులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలలో బాధితులను రక్షి ంచిన వారిపై (గుడ్ సమారిటన్) ఎలాంటి సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయరని, పోలీసు విచారణ పేరిట ఇబ్బందులు ఉండవని చెప్పారు. అలాంటి ప్రాణదాతలను సత్కరించాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. రహదారి ప్రమాదాల నివారణలో ఎన్జీవోలు భాగస్వాములు కావాలని కోరారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... భవానిపురం, ఇబ్రహీం పట్నం, పటమట, కంచికచర్ల, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. బస్టాండ్, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు మొదలైన ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పౌరులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కొత్త యాప్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బైపాస్ అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారిలో ద్విచక్ర వాహనదారులు 202 మంది ఉన్నారన్నారు.

## అమెరికాలో హెచ్ 1 బి వీసాలపై ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులకు భరోసా కల్పించాలి

### - మంత్రి నారా లోకేష్‌కు సిపిఎం శ్రీనివాసరావు లేఖ

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలో హెచ్ 1 బి వీసాలపై ఉంటున్న ఉద్యోగులు, ఇతర విద్యార్థులకు భరోసా కల్పించేందుకు విద్యా శాఖ మంత్రి లోకేష్ పర్యటన దోహదపడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ మేరకు నారా లోకేష్‌కు వి.శ్రీనివాసరావు బహిరంగ లేఖ రాశారు. నేటి నుండి 10వ తేదీ వరకు మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటించనున్నట్లు మీడియా ద్వారా తెలుసుకున్నానన్నారు. తెలుగువారి నుండి పెట్టుబడులు ఆహ్వానించనున్నట్లు ప్రకటించారు.. మంచిదే.. కానీ అదే అమెరికాలో నేడు లక్షలాది మంది తెలుగు (ప్రత్యేకించి మన రాష్ట్రానికి చెందినవారు) వారు ఐటి తదితర ఉద్యోగాలు చేస్తున్నవారు, చదువు(ఎంఎస్) కుంటున్నవారు అభద్రతా భావంతో జీవిస్తున్నారని లేఖలో వివరించారు. వారికి ఉద్యోగ భద్రత, జీవన భద్రత కోసం అమెరికా ప్రభుత్వంతో కూడా మాట్లాడాలని కోరుతున్నా నన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేసిన సందర్భంలో మొదటగా గళమెత్తినవారు వీరేనని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూడా సెలవులు పెట్టి టిడిపి పార్టీ విజయం కోసం కృషి చేశారని.. అలాంటి వారు నేడు మీ నుండి తగిన భరోసా, స్పందన రాక బాధతో ఉన్నారని తెలిపారు. నిత్యం జెన్‌జెడ్ లేదా యువతరం, ఐటి అంటూ మాట్లాడే ప్రధాని మోడీ ఒక్కసారి కూడా ఈ సమస్యపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడలేదు.. కనీసం అమెరికా ప్రభుత్వంతో సంప్రదించలేదు.. అని చెప్పారు. నేడు అనేక పెద్ద ఐటి కంపెనీలు (గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబియం, మెటా, అమెజాన్ తదితర) వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయన్నారు. టిఎపిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ తదితర భారతీయ కంపెనీలు కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయని, అనేక కంపెనీలు ఆంధ్రాకు వచ్చి కొత్తగా ఉద్యోగాలిస్తామని భ్రమపెడుతున్నాయని.. మీరు అలాంటి కంపెనీలకు పెద్ద ఎత్తున రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నారు. కానీ వారి నుండి మన రాష్ట్రం వారికి ఉద్యోగాలిచ్చేందుకు ఎలాంటి హామీ తీసుకోవడం లేదు అని అన్నారు. పైగా వారిని సులభంగా తొలగించడానికి చట్ట సవరణ (లేబర్ కోడ్స్) చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని సవరించి అదనపు గంటలు పనిచేయాలని నిర్దేశించారు అని చెప్పారు. మధ్యంతర వయస్సులో ఉన్నవారు అప్పులు చేసి ఇల్లు, కార్లు కొనుకున్నారు. పిల్లల చదువులు మధ్యలో ఉన్నాయి. ఇప్పుడు వారికి ఉద్యోగాలు పోతే (లే ఆఫ్, రిక్రూట్‌మెంట్) కనీసం ఇయంఐలు కూడా కట్టుకోలేక కట్టుబట్టలతో వీధిన పడతారు అని వివరించారు. వీరు ఇంత సంక్షోభంలో ఉన్నా మీ (మంత్రి) నుండి స్పందన, సానుభూతి వ్యక్తం కాలేదు అని, ఆపే ప్రయత్నం చేయలేదు అని అన్నారు. అమెరికాలో ఉంటున్నవారు తిరిగి ఇక్కడకు వస్తే వారికి ఉద్యోగాల కల్పన చేయలేకపోతే తీవ్ర నిస్పృహకు గురవుతారని తెలిపారు. కాబట్టి మీరు (మంత్రి) చొరవ తీసుకొని వీరికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు, తొలగింపులు ఆపేందుకు భారత ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు,

వివిధ కంపెనీల అధికారులతో మీకున్న సంబంధ బాంధవ్యాలను ఉపయోగించగలరని కోరుతున్నానన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే ప్రధానం : మంత్రి నారాయణ

### - వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు - 303 మంది కార్యకర్తలకు 76 లక్షల 25 వేల రూపాయలు చెక్కులు పంపిణీ

**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** కార్యకర్తలకు అండగా ఉంటూ పురిటి గడ్డ రుణం తీర్చుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో సిటీ నియోజకవర్గానికి సంబంధించి కార్యకర్తల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ క్యాంపు కార్యాలయం పసుపుమయంగా మారింది. కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏడాదికి 10 కోట్ల సొంత నిధిని కార్యకర్తల సంక్షేమానికి కేటాయించిన ఆయన ఈ విడతలో 303మందికి ఒక్కొక్కరికి 25 వేల వంతున కుమార్తె షరణీతో కలిసి 76,25 లక్షల రూపాయల చెక్కులను కార్యకర్తలకు అందజేశారు. ఇప్పటి వరకు మూడు కోట్ల అరవై లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. తనను గెలిపించిన ప్రజలకు, తనను భుజాలపై మోసే కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న కార్యకర్తలందరూ మంత్రి పొంగూరు నారాయణతో పాటు, షరణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను గుర్తుపెట్టుకుని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక మంత్రి పొంగూరు నారాయణ అంటూ వారు కొనియాడారు. కుటుంబ సభ్యుల సహకారంతో కార్యకర్తలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. అనంతరం మంత్రి కుమార్తె షరణి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు సాయం చేయడం మాత్రమే తన తండ్రికి తెలుసని, పేదరికంలో పుట్టాడు కాబట్టే.. నిరుపేదల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తన తండ్రి తూచా తప్పకుండా నెరవేరుస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్నారని వెల్లడించారు. 2024 ఎన్నికల ప్రచారంలో తన తండ్రిని చాలా మంది చాలా మాటలన్నారని ఆమె గుర్తు చేశారు. మా నాన్న మాటల మనిషి కాదని, చేతల మనిషని ఇప్పుడు అందరికి అర్థం అవుతుందన్నారు. నెల్లూరు నగరాన్ని మెట్రోపాలిటిన్ సిటీ చేసే దిశగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఎన్నికల



ఫలితాలు రాకముందే కార్యకర్తల కోసం ఏడాదికి పది కోట్లు కేటాయించాలని తమ కుటుంబం నిర్ణయించిందన్నారు. ఆ నిధి నుంచి కార్యకర్తలకు విడతల వారీగా సహాయం చేస్తున్నామని అన్నారు. దేశంలో ఏ నేతా చేయని విధంగా కార్యకర్తలకు తన తండ్రి ఆర్థిక సహాయం చేస్తున్నారని అన్నారు. తోపుడు బండ్లు, సహాయనిధి చెక్కులు తీసుకొన్న వారి కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందన్నారు. 63 మందికి తన చేతుల మీదుగా తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి,

7 ట్రై సైకిళ్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్న తనంలో తన తండ్రి ఎన్నో ఇబ్బందులు పడ్డాని, కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చారని అన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని నాయకుడయ్యారని శరణి తెలిపారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్చరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక



స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# హైదరాబాద్‌లో 'ఆపరేషన్ కవచ్'

## నగరంలో శుక్రవారం రాత్రి 150 చోట్ల ముమ్మరంగా సోదాలు

## నాకాబందీలో పాల్గొన్న సిపి సజ్జనార్, ఇతర పోలీసు అధికారులు



నగరంలో శుక్రవారం రాత్రి స్వయంగా వాహనాల తనిఖీలో పాల్గొన్న పోలీసు కమిషన్ సజ్జనార్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జంట నగరాలలో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘీక శక్తులపై నిరంతరం నిఘా వుంచేందుకు పోలీసు కమిషనర్ వి.సి సజ్జన్నార్ ఆపరేషన్ కవచ్ పేరిట శుక్రవారం రాత్రి నాకా బందీ నిర్వహించారు. నగర వ్యాప్తంగా 150 చోట్ల రాత్రి పదిన్నర గంటల నుంచి తెల్లవారుజామున ఒంటి గంట వరకు సాగిన నాకా బందిలో కమిషనర్ సజ్జన్నార్ సహా అందరు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలులేని వాహనాలను జప్తు చేయగా కొందరు అనుమానితులను అదుపు లోకి తీసుకున్నారు. కొన్నిచోట్ల గంజాయి పట్టుబడింది.

జంటనగరాల్లో చాలాకాలం తరువాత రాత్రివేళలో ఆకస్మిక తనిఖీ కార్యక్రమం (నాకాబందీ) జరిగింది. గతంలో ఈ తరహా కార్యక్రమాలను చాలా మంది కమి షనర్లు నిర్వహించారు. కొంతకాలంగా ఈ పథకం అమలవడం లేదు. కొత్త కమిషనర్ సజ్జన్నార్ దీనిని మళ్లీ ప్రారంభించారు. కొని న్న రోజులుగా రౌడీలను, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి భరతం పడుతున్న కమిషనర్ వారి ఇళ్లకు అర్ధరాత్రి వేళ వెళ్లి మరీ వార్నింగ్ ఇవ్వడం తెలిసిందే. దీంతో పాటు 300 మందికి పైగా రౌడీలను తన కార్యాలయంలో కోర్టు నిర్వహించి మరీ బైండోవర్ చేయడం విదితమే. దీనికి భి న్నంగా శనివారం నాటి బ్లాక్ డేకు ఒక్కరోజు ముందు నగర వ్యాప్తంగా ఎంపిక చేసిన 150 చోట్ల ఆపరేషన్ కవచ్ పేరిట నాకా బందీ నిర్వహించారు.

పాతబస్తీతో పాటు పశ్చిమ, దక్షిణ, పశ్చిమ, తూర్పు మండలాలలోని సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో ఈ నాకా బందీ జరిగింది. ఐదు వేల మంది పోలీసు సిబ్బంది ఈ నాకా బందీలో పాల్గొనగా కొత్వాల్ సజ్జన్నార్ టోలిచౌకితో పాటు పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ సహా మరికొన్నిచోట్ల పాల్గొన్ని వాహన దారుల తనిఖీలో పాలుపంచుకున్నారు.

ఆయనతోపాటు శాంతి భద్రతల జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ ఇతర ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాలలో నాకా బందీలో పాల్గొన్నారు. నాకా బందీలో శాంతి భద్రతలతో పాటు సాయుధ బలగం, టాస్క్‌ఫోర్స్, ట్రాఫిక్ విభాగాల సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల 15 వేల వాహనాలను తనిఖీ చేయగా పరైన పత్రా లు లేని 1600 వాహనాలను జప్తు చేశారు. ఎనిమిది మంది అనుమానితులను అదుపులోకి తీసుకు న్నారు. అరకిలో గంజాయిని జప్తు చేశారు. 105 పెట్టి కేసులను నమోదు చేశారు.

### ఎంట్రీలు, ఎగ్జిట్ పాయింట్లు టార్గెట్‌గా సాగిన నాకాబందీ

ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి నగర వ్యాప్తంగా సాగిన నాకా బందీ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు లక్ష్యంగా జరిగింది. ప్రవేశ ప్రాంతాలు, నిష్క్ర మణ ప్రాంతాలను ముందుగానే ఎంపిక చేసుకుని అక్కడ నాకా బందీ నిర్వహించారు.

బ్లాక్ డే వుండడంతో పాతబస్తీతో పాటు పశ్చిమ, దక్షిణ ప శ్చిమ మండలాలను ఇందుకు ఎంచుకున్నారు.

నాకా బందీని కమిషనర్ కమాండ్ కంట్రోల్‌లోని సిసి కెమెరాల కేంద్రలో పరిశీలించారు.

# హైకోర్టు న్యాయసేవల కమిటీ చైర్మన్‌గా జస్టిస్ రవినాథ్

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి** :హైకోర్టు న్యాయసేవల కమిటీ చైర్మన్‌గా న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి నియమితులయ్యారు. హైకోర్టు సిజె ఏపీ న్యాయసేవాధికార సంస్థ పాట్రన్ ఇన్ ఛీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నియమానికి సంబంధించి ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది.

# వైద్య విద్యలో విద్యార్థినులదే హవా

## ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 6.ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య విద్య(ఎంబిబిఎస్) ప్రవేశాల్లో విద్యార్థినీలే ఎక్కువగా చేరారని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆమె వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అందించిన నివేదికలో వెల్లడించారు. ఈ వివరాలను అనుసరించి ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యకళాశాలల్లో ఈ ఏడాది ఎంబిబిఎస్ ప్రవేశాల వివరాలను అనుసరించి గత రెండేళ్లతో పోల్చితే 202526 విద్యాసంవతంలో 3.66శాతం అమ్మాయిల ప్రవేశాలు పెరిగాయని తెలిపారు. 2024- 25తో పోల్చితే విద్యార్థుల ప్రవేశాలు 3.66శాతం తగ్గాయని వివరించారు. 2023-24లో 57.06శాతం, 2024-25లో 57.96శాతం, 202526లో 60.72శాతం చొప్పున విద్యార్థినీలు ఎంబిబిఎస్‌లో చేరినట్లు వెల్లడించారు. ఈ పరిణామం పట్ల అమ్మాయిల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రుల్లో వస్తున్న మార్పుకు సంకేతమని మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్య నుంచే అమ్మాయిలు నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పుస్తకాలతో మమేకమవుతున్నారని తెలిపారు. అందువల్లే వారికి నీట్‌లో ఉత్తమ ర్యాంకులు వస్తున్నాయని తెలిపారు. కన్వీనర్, యాజమాన్య కోటాలోనూ బాలికల ప్రవేశాలు అధికంగా ఉండడం గమనార్హమని పేర్కొన్నారు. ఈ ఏడాది మొత్తం 6430 సీట్లలో కన్వీనర్ కోటా కింద అమ్మాయిలు 2617 సీట్లు, అబ్బాయిలు 1638 చొప్పున సీట్లు దక్కించుకున్నారని వెల్లడించారు. యాజమాన్య కోటాలో 1287 సీట్లు అమ్మాయిలు, 888 సీట్లు అబ్బాయిలు పొందారని వివరించారు.

# లోక్ అదాలత్‌లతో కోర్టులపై భారం తగ్గుతుంది: జస్టిస్ పి.శ్యామ్‌కోషి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు 6:** లోక్ అదాలత్‌లతో కోర్టులపై భారం తగ్గుతుందని రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.శ్యామ్‌కోషి అన్నారు. శనివారం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయంలో ఈ నెల 21న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై డిజిపి శివధర్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), ఎక్సైజ్ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్, ఎక్సైజ్, ఆర్టీసి, చెక్ బౌన్స్, ఇతర కేసులతో సహా వివిధ వర్గాల కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలన్నారు. ఈ నెల 21వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించడానికి మరిన్ని కేసులను గుర్తించాలని ఎక్సైజ్ కమిషనర్‌ను ఆదేశించారు. త్రిపుర, జార్ఖండ్‌లలో అనుసరించిన విధానంలో బాగంగా కాంపౌండింగ్ ఫీజును తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కాగా, రాష్ట్ర కోర్టులలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను తగ్గించడంలో తమ పూర్తి మద్దతు, సహకారాన్ని అందిస్తామని డిజిపి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని పోలీసు అధికారులకు అవసరమయిన అన్ని సూచనలను జారీ చేస్తామని డిజిపి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎల్ఎస్ఏ సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, అడిషనల్ డిజిపిలు మహేష్ భగవత్, చారు సిన్హా , అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మే 17న జెఇఇ అడ్వాన్స్‌డ్-2026

## తేదీని ప్రకటించిన ఐఐటీ రూర్కీ

## మొదటి విడతకు 14.50 లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జెఈఈ) అడ్వాన్స్‌డ్-2026 పరీక్షను వచ్చే ఏడాది మే 17న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పరీక్ష తేదిని ఐఐటీ రూర్కీ ప్రకటించింది. జెఈఈ మెయిన్ రెండు విడతల్లో అర్హత పొందిన 2.50 లక్షల మంది విద్యార్థులకు దేశవ్యాప్తంగా మే 17న జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నట్లు ఐఐటీ రూర్కీ ప్రకటించింది. పేపర్-1ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించ నున్నారు. 2025లో జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 18న ఐఐటీ కాన్పూర్ నిర్వహించింది. జెఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షను ఐఐటీ రూర్కీ నిర్వహించనుంది. జెఈఈ మెయిన్ మొదటి విడత దరఖాస్తు గడువు నవంబర్ 27తో ముగిసింది. దేశ వ్యాప్తంగా 14.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. గత ఏడాదిలో నిర్వహించిన జెఈఈ మెయిన్ మొదటి విడత కంటే ఈ ఏడాది ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది 13.11 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. ఈ ఏడాది అదికాస్త 14.50 లక్షలకు చేరింది. ఈ ఏడాది తెలంగాణలో కొత్తగా ఆదిలాబాద్, పెద్దపల్లి, కోదాడలో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసినట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రకటించింది. జెఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించ నున్నారు. జెఈఈ మెయిన్ రెండు విడతల్లో అర్హత సాధించిన 2.50 లక్షల మందికి మే 17న జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఐఐటీ రూర్కీ ప్రకటించింది. దరఖాస్తు తేదిలతోపాటు హాల్ టికెట్ డౌన్‌లోడ్, పరీక్ష కేంద్రాల వివరాలను త్వరలో ప్రకటించనుంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో.. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా హాజరుకానున్నారని ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పంజాబ్ ఆర్థిక శాఖ మంత్రి హర్పాల్ సింగ్ కూడా హాజరవుతున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025" కు ఆహ్వానాల కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను సందర్శించారు. సమ్మిట్ ప్రాముఖ్యత, తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి పథం, పెట్టుబడుల అవకాశాలు, రాష్ట్రాల మధ్య సహకార వేదిక వంటి కీలక అంశాలపై ఇరురాష్ట్రాల నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందించారు. రాష్ట్ర పెట్టుబడుల వాతావరణం, టిస్- ఐపాస్ ద్వారా లభిస్తున్న వేగవంతమైన అనుమతులు, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్న విధానం, ఐటీ-ఫార్మా-ఎలక్ట్రానిక్స్ రంగాల్లో తెలంగాణ సాధిస్తున్న పురోగతిపై ఆయన హర్యానా సీఎం సైనీకి వివరించారు. తెలంగాణ అభివృద్ధి వేగం, పెట్టుబడులను ఆకర్షించే దూరదృష్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కొత్త అవకాశాలను హర్యానా సీఎం ప్రశంసించారు. దేశంలోని రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని కూడా ఇరువురు నాయకులు చర్చించుకున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విదేశీ పర్యటనలో ఉండటంతో ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హర్పాల్ సింగ్‌ని కలిసి సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానం అందించారు. పంజాబ్-తెలంగాణ రాష్ట్రాల మధ్య వ్యవసాయ ప్రాసెసింగ్, అగ్రిటెక్, ఎంఎస్ఎంఈ, స్టార్టప్ సహకారాలు, పర్యాటక- సాంస్కృతిక మార్పిడి, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో భాగస్వామ్యం కల్పించే అవకాశాలపై విస్తృతంగా చర్చించినట్టు మంత్రి తెలిపారు. పంజాబ్ తరఫున తెలంగాణతో కలిసి పనిచేయాలనే ఆసక్తి వ్యక్తం చేసినట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 దార్శనిక పత్రాన్ని ఈ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే.

# గ్రేటర్‌పరిధిలో హారన్ల మోతకు చెక్

## ముంబయి తరహాలో హాంక్ మోర్.. వెయిట్ మోర్ ఫార్ములా అమలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో సిగ్నళ్ల వద్ద అదేపనిగా పెరిగిపోతున్న శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు పోలీ సు శాఖ సరికొత్త ప్రయత్నాలు చేబట్టింది. శబ్ద కాలుష్యం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుండడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతు ండంతో అదేపనిగా హారన్ మోగించే వారిపై కొరడా ఝుళిపించేందుకు ముంబాయి తరహాలో హాంక్ హారన్... వెయిట్ మోర్ అనే పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాలలో పగటిపూట 55 డెసిబుల్స్, రాత్రి వేళల్లో 45 డెసిబుల్స్ వరకు ధ్వని వెలువరించే వీలుంది. అంతకు మించితే కాలుష్యం కింద పరిగణిస్తారు. ఇదే సున్నిత ప్రాంతాలలో అయితే పగటిపూట 50 డెసిబుల్స్, రాత్రి వేళల్లో 40 డెసిబుల్స్‌కు మించకూడదు. కానీ గ్రేటర్ పరిధిలో చాలాచోట్ల ఇది పగటిపూట 80 డెసిబుల్స్, రాత్రి వేళల్లో 70 డెసిబుల్స్ వరకు వుంటోంది. కొన్నిసార్లు ఇది 110 డెసిబుల్స్ అంతకు మించి వుంటోంది. దీనివల్ల ఆసుపత్రులు, నివాస సముదాయాల ప్రాంతాలలో ఇది తీవ్ర ఇబ్బందికరంగా వుంటోంది. ఇదే సమయంలో కుర్రకారు మోటారు సైకిళ్లను ఇష్టానుసారంగా నడుపుతుండడం కూడా శబ్ద కాలుష్యం పెరిగేందుకు దోహదం చేస్తోంది. మరికొన్ని ఘటనల్లో యువకులు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తీసివేస్తూ విపరీతమైన ధ్వనితో వేగంగా వెళుతు న్నారు. ఈ సందర్భంగా శబ్ద కాలుష్యం తీవ్రతకు అంతే లేకుండా పోతోంది. పోలీసులు వచ్చేలోపు వీరంతా సందుల్లో దూరి పారిపోతున్నారు.

### ముంబయి తరహాలో హాంక్ మోర్.. వెయిట్ మోర్ పథకం అమలుకు నిర్ణయం

ఇదిలా ఉండగా ముంబాయిలో శబ్ద కాలుష్యం నివారించేందుకు అమల్లో వున్న హాంక్ మోర్.. వెయిట్ మోర్ పథకం గ్రేటర్ పరిధిలో అమలు చే యాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ముఖ్యంగా చౌరస్తాల వద్ద హాంక్ మోర్...వెయిట్ మోర్ పథకం ముంబాయిలో మంచి ఫలితాలను ఇస్తుండడ ంతో ఇక్కడ దీనిని ప్రయోగాత్మకంగా కొన్నిచోట్ల అమలు చేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఆ తరువాత అన్ని ప్రాంతాలలో అమలు చేయా లని యోచిస్తోంది. చౌరస్తాల వద్ద రెడ్ సిగ్నల్ పడిన సమయంలో ఇష్టానుసారం హారన్ మోగిస్తే సిగ్నల్స్‌లో వున్న ప్రత్యేక వ్యవస్థ దీనిని గమనించి రెడ్ సిగ్నల్ గడువును ఆటోమెటిక్‌గా మరికొన్ని సెకన్ల పాటు పెంచుతుంది. హారన్ మోగించడం ఆగిన తరువాతే సిగ్నల్ మామూలు స్థితికి చేరుకుం టుంది. ముంబాయిలో 2020 నుంచి అమల్లో వున్న ఈ పథకం మంచి ఫలితాలను ఇస్తోంది. ఇందుకోసం అక్కడి పోలీసులు ప్రత్యేక సౌండ్ సెనా ్సర్‌లను ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత ముంబాయిలో చౌరస్తాలతో పాటు ఇతరచోట్ల అనసవ రంగా హారన్లు మో గించడం 70 శాతం తగ్గినట్లు పోలీసుల పరిశీలనలో వెల్లడయ్యింది.

# ఐదేళ్లలో 100మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

## 2047 నాటికి 15 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్

## గ్లోబల్ సింగరేణి లిమిటెడ్‌గా ఏర్పాటు

## సింగరేణి విజన్ డాక్యుమెంట్ విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** వచ్చే ఐదేళ్ల నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో సింగరేణి ఉంది. అలాగే మొత్తం 5,850 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు, 2047 నాటికి 15 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 25 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విజన్ 2047 కు అనుబంధంగా సింగరేణి కూడా తన విజన్ 2030-2047 డాక్యుమెంట్‌ను ప్రకటించింది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సంస్థ సిఎండి ఎన్. బలరామ్ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్తుతోపాటు రాష్ట్ర, దేశ అవస రాలకు అనుగుణంగా కంపెనీని బొగ్గు, తదితర రంగాల్లోకి పెద్దఎత్తున విస్తరింపజేయాలని ప్రణాళికలు రూపొం దించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి భారీ ఎత్తున ప్రణాళికలు తయారు చేశామని, దేశవిదేశాల్లో కీలక ఖనిజ రంగంలో ప్రవేశించడానికి సింగరేణికి అనుబంధం గా గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ ను ఏర్పాటు చేయ నున్నట్లు ప్రకటించారు. విజన్ డాక్యుమెంట్ లోని స్వల్ప, మధ్యకాలిక ప్రణాళికలో సింగరేణి 100 మిలి యన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం కోసం ప్రస్తుత లీజు ప్రాంతంలోనే కాక, వెలుపల ఉన్న కొత్త బ్లాకులను, వివిధ రాష్ట్రాలలోని కొత్త బ్లాకులను కూడా చేపట్టాలని నిర్ణయించింది. అలాగే ప్రస్తుత 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పాదనను 4,400 మెగావాట్లకు పెంచనుంది. ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న సింగరేణి 2030 నాటికి 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు రాజస్థాన్ లో త్వరలో 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతుంది. అంతేకాకుండా రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నది. ఎత్తైన ఓపెన్ కాస్ట్ డంపుల పైన 100 మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తి కోసం ప్లాంట్లను ఏర్పాటు చేయబోతోంది. 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా తొలి దశలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 250 మెగావాట్ల ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పగిడేరు వద్ద 200 మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇది కాక ఎఫ్.డి.ఆర్.ఈ హైబ్రిడ్ ఆర్టీసి విభాగాలలో కలిపి మరో 1,500 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలని, 700 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టంలను వివిధ సోలార్ ప్లాంట్ల వద్ద ఏర్పాటు చేయా లని కూడా ప్రణాళికలు రూపొందించింది. దీనితో మొత్తం మీద 2029 30 నాటికి సింగరేణి 5.85 గిగా వాట్ల (5,850 మెగావాట్ల) పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాలని విజన్ డాక్యుమెంట్ లో స్పష్టం చేసింది. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు, థర్మల్ విద్యుత్, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ రంగాలలోనే కాకుండా రాగి, బంగారం అన్వేషణలో ముందుకు పోనున్నట్లు చెప్పారు. మహిళా ఉద్యోగుల సేవలను ఓపెన్‌కాస్ట్, భూగర్భ గనుల్లోని కీలక విభాగాల్లో వినియోగించడం వం టి చర్యలను విజన్ డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు.

# గుమ్మడి నర్సయ్య పై బయోపిక్ ప్రారంభం

## ఆదర్శప్రాయుడైన ఎమ్మెల్యేపై చిత్రం

## సాహసోపేత నిర్ణయం : మంత్రి కోమటిరెడ్డి

## వ్యవస్థలో మార్పునకు ఇలాంటి సినిమాలు రావాలి: హీరో శివరాజ్‌కుమార్, ఎమ్మెల్సీ కవిత



**కొత్తగూడెం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నిస్వార్థ సేవకు నిలువెత్తు నిర్వర్శంగా నిలి చిన మహోన్నత వ్యక్తి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి... తన స్వలాభం కాకుండా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా నడుంబిగించి.. ఎలాంటి సుఖ వైభోగా లకు లొంగకుండా సాధారణ జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచిన మాజీఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.. జీవిత చరిత్రను అందరికీ తెలిసేలా చిత్రాన్ని రూపొందించడం సాహసోపేతమైన నిర్ణయం. ఈ మహో న్నతమైన ఘట్టాన్ని ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించడం పాల్వంచకే కొత్త వైభవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదగా తొలి షూటింగ్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవం గా జరిగింది. భద్రాద్రి త్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పెద్దమ్మగుడిలో ముందుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం హెచ్‌కన్వెన్షన్హాల్లో తొలిషూటింగ్న రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమా ఫోటోగ్రాఫి శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సినీ నిర్మాణ నల్లా సురేష్ రెడ్డి సతీమణి నల్లా పవల్లిక, నందిని మల్లు, కన్నడ సూపర్ స్టార్ హీరో శివరాజ్కుమార్, సతీమణి గీత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పాల్గొని ప్రారంభించారు. తొలి సన్ని వేశాన్ని కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ సతీమణి గీత, సినీ నిర్మాత సురేష్‌రెడ్డి సతీమణి ప్రవల్లిక క్లాప్ కొట్టగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. చిత్ర కథానాయకుడు కన్నడస్టార్ శివరాజ్‌కుమార్, గుమ్మడి నరసయ్య చేతుల మీదగా అంబేద్కర్‌కు పూలమాల వేశారు. అనంతరం పట్టణ ప్రజల మధ్యలో భారీ ర్యాలీతో పెద్దమ్మతల్లి గుడికి చేరారు. నల్ల సురేష్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. మంత్రి మాట్లా డుతూ... ఐదుసార్లు ఎమ్మె ల్యేగా గెలిచినా సాధారణ జీవితం గడుపుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితం ఆధారంగా సినిమా ప్రారంభం అభినందనీయమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో ఘనంగా ప్రారంభోత్సవం చేయ డం సంతోషంగా ఉందని చెప్పారు. గుమ్మడి నర్సయ్య 'ప్రజల మనిషి', 'పేదవారి దేవుడు'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే జీతం, ఆస్తులను దానం చేయ డం, సైకిల్‌ను వాహనంగా ఉపయోగించడం వంటి నర్సయ్య నిరాడంబరతను కోమటిరెడ్డి ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు నర్సయ్య జీవిత చరిత్రను చూడాలని మంత్రి కోరారు. ఈ సినిమా ద్వారా ప్రజా ప్రతినిధులలో మార్పు వచ్చి, అవినీతి తగ్గుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమాకు సబ్సిడీ ఇప్పించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లా డుతూ.. అవినీతిరహిత, మానవత విలువలను కాపాడుతూ ప్రజలకు ఎలా సేవలు చేయాలో ఎప్పుడు మాట్లాడినా సరే.. మనం గుమ్మడి నర్స య్యనే ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సినిమాలో గుమ్మడి నరసయ్య పాత్రకు హీరో శివరాజ్‌కుమార్ ప్రాణం పోశారని అన్నారు.

# రవిని ఏడు రోజుల కస్టడీకి ఇవ్వండి

## కోర్టులో పోలీసుల పిటిషన్


**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి వ్యవహారంలో ట్విస్ట్ నెలకొంది. రవిని మూడు కేసుల్లో మూడు రోజుల పాటు కస్టడీ విచారణకు కోర్టు అనుమతించడం తెలిసిందే. కోర్టు అనుమతితో శనివారం నుంచి మూడు రోజుల పాటు రవిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవాల్సి వుంది. అయితే పోలీసులు అనూహ్యంగా రవిని కస్టడీలోకి తీసుకోకుండా అతన్ని వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని శనివారం మధ్యాహ్న ం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రవి చేసిన నేరం చిన్నది కాదని, దేశ వ్యాప్తగా అనేక భాషల సినిమాలను పైరసీ చేసి తన వెబ్‌సైట్ల లో ఉచితంగా ప్రదర్శించాడని. ఇందుకుగానూ అతనిపై ఐదు కేసులు నమోదయ్యాయని, ఒక్క కేసులోనే ఇప్పటి వరకు విచారించామని, మిగతా నాలుగు కేసుల్లో విచారించాల్సి వుందన్నారు.

# హన్మకొండ అడిషనల్ కలెక్టర్ ఇంట్లో నోట్ల కట్టలు

**హన్మకొండ బ్యూరో, డిసెంబరు 6:** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిన్న రూ.60 వేలు లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కాగా, శని వారం ఉదయం నుంచి హనుమకొండలోని వెం కట్ రెడ్డి నివాసంలో సోదాలు జరిపి రూ.30 లక్షల నగదు, పెద్ద ఎత్తున ల్యాండ్ డాక్యు మెంట్లు, లాకర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో వైపు వెంకట్ రెడ్డి బాధితులు ఏకంగా హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం ముందే టపాసులు పేల్చి సంబరాలు జరుపు కున్నారు. వెంకటరెడ్డి బాధితులు మా పాపం పండింది అని వాపోతున్నారు. అదే సమయంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సీఐలు శనివారం, తనిఖీలు నిర్వహించారు. నగదు భారీ మొత్తం అయన ఇంట్ల దొరకడం అయన లంచ గొండి తనానికి నిదర్శనం అయ్యింది అని నగర వాసులు అనుకుంటున్నారు.

07-12pg10exBWKL 12 GNT_07-12pg10exBWKL.qxd 07/Dec/25 12:45 AM Page 1





# బెడిసికొట్టిన ఆసీస్ వ్యూహం

## డబ్ల్యూటిసి పాయింట్స్‌లో కోత

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా వ్యూహం బెడిసి కొట్టింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ పింక్ బాల్ డే/నైట్ మ్యాచ్‌లో స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగిన ఆసీస్ భారీ మూల్యం చెల్లించుకుంది. స్పిన్నర్ నాథన్ లయన్‌పై వేటు వేసిన ఆసీస్ ఐదుగురు పేసర్లతో బరిలోకి దిగింది. స్పిన్నర్ లేకపోవడంతో ఆసీస్ నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్‌రేట్‌కు కారణమైంది. తొలి ఇన్నింగ్స్‌లో నిర్ణీత సమయం కంటే 8 ఓవర్లు తక్కువగా వేసింది. స్లో ఓవర్ రేట్‌కు కారణమైన ఆసీస్‌పై ఐసీసీ చర్యలు తీసుకోనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్‌లో కోత పడనుంది. ఓవర్‌కు ఒక పాయింట్ చొప్పున కోత విధించనున్నారు. ఈ లెక్కన ఆసీస్ డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో 8 పాయింట్ల కోతకు గురవ్వనున్నాయి. ఆసీస్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో కూడా కోత పడనుంది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా స్లో ఓవర్ రేట్ కారణమైతే మరికొన్ని పాయింట్లకు కోతకు గురవుతాయి. ఈ జరిమానా ఆసీస్ ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేయనుంది. స్పిన్నర్ లేకపోవడంతోనే ఆసీస్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐదుగురు పేసర్లు బౌలింగ్ చేయడంతో ఆలస్యమైంది. అంతేకాకుండా ఇంగ్లండ్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(206 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) అజేయ శతకంతో రాణించాడు. జాక్ క్రాలీ(76) హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/75) ఆరు వికెట్లు తీయగా, మిచెల్ నెజర్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డగ్గొట్ తలో వికెట్ తీసారు. స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2011 తర్వాత నాథన్ లయన్ సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడకపోవడం ఇది రెండోసారి మాత్రమే. మ్యాచ్ ప్రారంభానికి గంట ముందే అతనికి ఈ విషయం తెలిసిందని, టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయంపై చాలా కోపంగా ఉన్నాడని వార్తలు వస్తున్నాయి.

# ఆస్ట్రేలియా భారీ స్కోర్

## ఇంగ్లండ్‌పై 177 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోర్ సాధించింది. ఇంగ్లండ్‌ను 334 పరుగులకు పరిమితం చేసిన ఆస్ట్రేలియా ఆ తర్వాత బ్యాటింగ్‌లో సత్తా చాటి 511 పరుగులు సాధించింది. తద్వారా 177 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. బ్రిస్బేన్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో బంతితో రాణించిన స్టార్క్ (141 బంతుల్లో 77, 13 ఫోర్లు) ఆసిస్‌కు భారీ స్కోర్ అందించాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టార్క్ స్కోరే అత్యధికం. మరో నలుగురు కూడా అర్థ సెంచరీలు చేశారు. జేక్ వెదరాల్డ్ 72, లబూషేన్ 65, స్టీవ్ స్మిత్ 61, అలెక్స్ క్యారీ 63 పరుగులు చేశారు. ట్రవిస్ హెడ్



(33), గ్రీన్ (45) కూడా ఫర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లలో ఇంగ్లీస్ 23, నెసర్ 16, బోలాండ్ 21 (నాటౌట్), డాగెట్ 13 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 4 వికెట్లతో సత్తా చాటగా, స్టోక్స్ 3, ఆర్చర్, ఆట్కిన్సన్, జాక్స్ తలో వికెట్ తీశారు. అంతకు ముందు ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జో రూట్ (138) అద్భుతమైన సెంచరీతో చెలరేగగా, జాక్ క్రాలీ (76), ఆర్చర్ (38) రాణించారు. మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో సత్తా చాటాడు. కాగా ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి టెస్టులో ఇంగ్లండ్‌న్ ఆస్ట్రేలియా చిత్తు చేసింది.



# ఇండియన్ స్క్వాష్ టూర్‌లో అనాహత్, వెలవన్‌లకు టైటిల్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ స్క్వాష్ టూర్ 4లో అనాహత్ సింగ్, వెలవన్ సెంథిల్ కుమార్ టైటిల్స్ సాధించారు. అనహత్ వరుసగా రెండో టోర్నమెంట్‌లో ఫైనల్‌లో అనుభవజ్ఞురాలు జోష్నా చిన్నప్పను ఓడించింది. మహిళల సింగిల్స్‌లో, అనాహత్ జోష్నతో జరిగిన మరో ఐదు గేమ్‌ల పోటీని ఎదుర్కొంది, అక్కడ ఆమె జోష్నను 11-8, 11-13, 11-13, 11-6, 11-8తో వెనుకబడి ఓడించింది. కెనడియన్ ఓపెన్ సెమీఫైనల్స్, డాలీ కాలేజ్ ఇండియన్ ఓపెన్‌లో టైటిల్ విజయం తర్వాత పిఎస్ఎ టూర్‌లో అనాహత్ వరుసగా మూడో టాప్4 ముగింపును సాధించింది. అదే సమయంలో, వేలవన్ ఈజిప్టుకు చెందిన ఆడమ్ హవాల్‌ను ఓడించి 2025లో తన తొలి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. టాప్ సీడ్ వేలవన్ టోర్నమెంట్ మొత్తంలో కేవలం 2 ఆటలను మాత్రమే కోల్పోయి విజయాన్ని నమోదు చేశాడు, అతని 10వ పిఎస్ఎ ఛాలెంజర్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. మరోవైపు, రెండో సీడ్ వీర్ చోత్రానీ నిరాశపరిచే క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించాడు. ఫైనలిస్ట్ హవాల్ చేతిలో వరుస గేమ్ మ్యాచ్‌లో ఓడిపోయాడు.

## మహిళల ప్రపంచ కప్:

# భారత్ విజయం

## 4-0తో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో తమ చివరి పూల్ సి మ్యాచ్‌లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు ఐర్లాండ్‌పై 4-0 తేడాతో ఆధిపత్యం చెలాయించింది. పూర్ణిమ యాదవ్ (42వ నిముషం, 58), కనికా సివాచ్ (12), సాక్షి రాణా (57) భారత్ తరఫున గోల్స్ చేశారు. శాంటియాగోలో జరిగిన తొలి క్వార్టర్‌లో భారత్ అద్భుతమైన ఆరంభం చేసింది. మ్యాచ్ మొదటి 12 సెకన్లలోనే పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. పదవ నిమిషంలో వారి రెండవ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. అయితే సాక్షిరాణా కనికా సివాచ్ (12)కి సరైన పాస్ ఇచ్చింది. 17వ, 23వ నిమిషాల్లో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుని భారత్ ఆధిపత్య ఫామ్‌ను పెంచుకుంది. కానీ ఐర్లాండ్ గోల్ కీపర్ లూసీ మెక్‌గోల్డ్రిక్ తన గోల్‌ను కాపాడుకోవడానికి రెండు బలమైన సేవ్‌లు చేసింది. ఐర్లాండ్ గోల్ కోసం మొదటి ప్రయత్నం మ్యాచ్ 24వ నిమిషంలో జరిగింది. దాన్ని భారత గోల్ కీపర్ ఎదుర్కొంది. మొదటి అర్ధభాగాన్ని ఒక గోల్ ఆధిక్యంతో ముగించారు. మూడవ క్వార్టర్‌లో భారత్ ఐరిష్‌ను నియంత్రించడం కొనసాగించింది. 42వ నిమిషంలో, భారత్ మరో పెనాల్టీ కార్నర్ ను గెలుచుకుంది, ఈసారి సాక్షిశుక్లా పూర్ణిమ యాదవ్ (42) కు బలమైన పాస్ ఇచ్చి బంతిని నెట్ లోకి మళ్లించి భారత్



ఆధిక్యాన్ని పెంచింది. నాల్గవ క్వార్టర్‌లో ఐర్లాండ్ తిరిగి పోరాడింది. ఈభా కుర్రాన్ గోల్ సాధించి షాట్ తీసినా నందిని బ్లాక్ చేయడం ద్వారా నిలువరింప చేసింది. 57వ మరియు 58వ నిమిషాల్లో, భారత్ వరుసగా గోల్స్ చేసి తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. సఖి రాణా (57), పూర్ణిమ యాదవ్ (58) మ్యాచ్‌లో రెండవ గోల్స్ చేశారు.

# టైక్వాండో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అంకిత్, నితేష్‌కు కాంస్య, రజతం





**న్యూఢిల్లీ:** భారత్ తొలిసారిగా టైక్వాండోలో రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాలను గెలుచుకుంది. అండర్ 21 టైక్వాండో వరల్డ్ ఛాంపియన్‌షిప్‌ల ప్రారంభ ఎడిషన్‌లో నితేష్ సింగ్, అంకిత్ మెర్ వరుసగా కాంస్య, రజత పతకాలను గెలుచుకున్నారు. నితేష్ తన వెయిట్ కేటగిరీలో పోలాండ్‌కు చెందిన అథ్లెట్‌ను ఓడించి సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించడం ద్వారా ప్రపంచ పోటీలో పతకం సాధించిన తొలి భారతీయుడిగా ఘనత సాధించాడు. బల్గేరియా చేతిలో సెమీఫైనల్‌లో ఓడిపోయినప్పటికీ, కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, 54 కిలోల విభాగంలో రజత పతకం సాధించే క్రమంలో దక్షిణ కొరియాకు చెందిన ప్రస్తుత సీనియర్ ప్రపంచ ఛాంపియన్ సియో యున్ సును ఓడించి అంకిత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. 16వ రౌండ్‌లో సియోతో జరిగిన మ్యాచ్‌లో, అంకిత్ దక్షిణ కొరియాపై త్వరగా విజయం సాధించి ప్రపంచం తన ప్రతిభను గుర్తించేలా చేశాడు. సెమీఫైనల్లో సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ క్వార్టర్‌ఫైనలిస్ట్ బల్గేరియాకు చెందిన క్రిస్టియన్ జార్జివ్‌ను ఓడించి బంగారు పతక పోరులోకి అడుగుపెట్టాడు. ఫైనల్లో అంకిత్ 02 తేడాతో ఈజిప్టుకు చెందిన మోటాజ్ బెల్లా అసెం చేతిలో ఓడిపోయాడు.

# వాణిజ్యం



# 10 నుంచి ఇండోయుఎస్ వాణిజ్య చర్చలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం శనివారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు ఈనెల 10న ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఢిల్లీలో జరగబోయే ఈ చర్చలకు అమెరికా తరఫున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విజ్జర్ పాల్గొంటున్నారు. భారత్ ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అమెరికా ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. ఆ తర్వాత సెప్టెంబర్ 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బృందం చర్చల కోసం అమెరికాకు వెళ్లింది. అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఇటీవల తెలిపారు. భారత ఎగుమతిదారులకు లబ్ధి చేకూరేలా సుంకాలను ప్రస్తావిస్తామని ఆయన వెల్లడించారు. టారిఫ్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఒకసారి, పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు ఉంటాయని తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి వాణిజ్య చర్చలు పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.



## రూపాయి పతనం ఆర్థికవ్యవస్థకు

# ప్రతికూలం కానేకాదు..

## -కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. ఆంగ్లపత్రిక లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

# సోషల్‌మీడియా 'ఎక్స్'కు ఇయు భారీ జరిమానా!

**బ్రస్సెల్స్, డిసెంబరు 6:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అధీనంలోని సోషల్‌మీడియా సంస్థ 'ఎక్స్'కు యూరోపియన్ యూనియన్ షాక్ ఇచ్చింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై 120 మిలియన్ యూరోల జరిమానా విధించింది. డిజిటల్ సర్వీసెస్ చట్టం నియమాలను ఉల్లంఘించిందని విచారణలో



తేలడంతో జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. 27 దేశాల యూరోపియన్ యూనియన్‌లో డిజిటల్ సర్వీసెస్ చట్టం కింద ఒక ప్లాట్‌ఫామ్‌పై నిబంధనలు పాటించడం లేదంటూ చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి. డీఎస్ఏ సోషల్ మీడియా కంపెనీలను యూజర్ల సెక్యూరిటీని నిర్ధారించాలని.. తప్పుడు సమాచారం, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్లాట్‌ఫామ్ నుంచి తొలగించాలని నిబంధనలు చెబుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే గణనీయమైన జరిమానాలు విధిస్తారు. గతంలో ఎక్స్ బ్లూ టిక్‌ను రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, వెరిఫైడ్ అకౌంట్స్‌కు మాత్రమే ఇచ్చింది. కానీ, ప్రస్తుతం ఎనిమిది డాలర్లు చెల్లించి ఎవరైనా ఈ బ్యాడ్స్‌ను ఇస్తుందని ఆరోపిస్తున్నది. ఈ వ్యవస్థ ఫేక్ అకౌంట్స్‌ను గుర్తించడం కష్టతరం చేస్తుందని కమిషన్ తెలిపింది. డేటాబేస్ తగినంత సమాచారాన్ని అందించడం లేదని ఈయూ వాదిస్తోంది. సాంకేతిక అడ్డంకులు పరిశోధకులు డేటాను యాక్సెస్ చేయకుండా చేస్తున్నాయని.. నకిలీ ప్రకటనలు, తప్పుడు సమాచార ప్రచారాలను గుర్తించడం కష్టతరం చేస్తుందని ఈయూ చెబుతున్నది. దాంతో డేటాను యాక్సెస్ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషన్ పేర్కొంది. ఈయూ వైస్ ప్రెసిడెంట్ హెన్నా విర్కునెన్ మాట్లాడుతూ బ్లూ టిక్‌లతో వినియోగదారులను తప్పుదారి పట్టించడం, ప్రకటన సమాచారాన్ని దాచడం, రీసెర్చర్స్‌ను అడ్డుకోవడం యూనియన్‌లో ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది.



# కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ ఎన్డీయే కొత్త అజెండా

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జీఎస్టీతో పరోక్షపన్నుల వ్యవస్థనుప్రక్షాళన చేసి హేతుబద్ధీకరించిన ఎన్డీయే సర్కారు ఇపుడు మరో అతిపెద్ద సరళీకరణను చేపడుతోంది. కస్టమ్స్‌ను మరింతగా సరళీకరించడమే ప్రధాన అజెండాగా ముందుకు వస్తోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఆదాయపు పన్నురేట్ల రూపంలోఒ ఐరట, జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ నిర్ణయాలతో కొంత ఊరటనిచ్చింది. ఈసారి కస్టమ్స్ రూపంలో కీలక మార్పులు చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కస్టమ్స్ నిబంధనలు పాటించడం కష్టంకాదని ప్రజలు భావించేలా సరళీకరణచేయాల్సి ఉందన్నారు. మరింత పారదర్శకంగా వీటిని చేస్తామని ఆమె వివరించారు. కస్టమ్స్‌లో ప్రతిపాదిత సంస్కరణలు సమగ్రంగా ఉంటాయని, కస్టమ్స్ సుంకాల రేట్ల హేతుబద్ధీకరణ కూడా ఉంటుందన్నారు. వచ్చే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఈ అంశం ప్రతిపాదించవచ్చున్నారు. కస్టమ్స్ సుంకాలను రెండేళ్లుగా తగ్గిస్తూ వచ్చామని ఇంకా కొన్నిరేట్లు పైపైకి ఉన్నాయన్నారు. వాటిని తగ్గించాలని అదే తమ కొత్త లక్ష్యమన్నారు. బడ్జెట్‌లో ఏడు కస్టమ్స్ సుంకం రేట్లను ప్రభుత్వం హేతుబద్ధీకరించింది. సుంకాల సంఖ్యను 15నుంచి 8కి తగ్గించింది. ప్రస్తుత ఏడాదిలో ఏడుశాతానికిపైగానే జిడిపి వృద్ధిరేటు ఉందన్న అంచనాలను వ్యక్తంచేసిన ఆర్థికమంత్రి కస్టమ్స్ హేతుబద్ధీకరణ, సరళీకరణ చేపడతామని వెల్లడించారు.

# బ్యాంకుల్లో కస్టమర్లందరికీ సమానసేవలు

## ఏప్రిల్ 1నుంచి ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు

**ముంబయి, డిసెంబరు 6:** బ్యాంకుల్లో ఖాతాలున్న కస్టమర్లు అందరికీ సమాన తరహా సేవలందించేవిధంగా ఆర్బీఐ మార్గదర్శకాలు సిద్ధంచేసింది. బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్ (బిఎస్‌బిడి)కి సంబంధించి కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఈ రూల్స్ ప్రకారం బేసిక్ సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న ఖాతాదారులకు నెలలో అన్‌లిమిటెడ్ డిపాజిట్స్, ఉచిత ఏటీఎం లేదా డెబిట్ కార్డ్ వినియోగానికి అవకాశం కల్పించాలి. ఫ్రీ ఏటీఎం కార్డు జారీ, చెక్ బుక్ (ఏడాదికి 25 లీఫ్స్) ఉండేలా చూసుకోవాలి. అలాగే ఈ ఖాతాలకు సైతం ఎలాంటి అంతరాయం లేకుండా ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు అందించాల్సి ఉంటుంది. బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లకు



సంబంధించిన కొత్త రూల్స్ వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. బీఎస్‌బీడీ ఖాతాల్లో క్యాష్ డిపాజిట్ ఛార్జీలు విధించకూడదు. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ ట్రాన్సాక్షన్లపై ఛార్జీలు ఉండవు. ఇకపై ఆదాయం ఆధారంగా ఎంపిక ఉండదు. బ్యాంకులు ఆదాయం, ప్రొఫైల్ ఆధారంగా సేవింగ్స్ ఖాతా ఇచ్చేందుకు నిరాకరించకూడదు. సాధారణ సేవింగ్స్ అకౌంట్ల మాదిరిగానే పూర్తి బ్యాంకింగ్ సర్వీసులు అందించాల్సిందే. కేవైసీ, ఏఎంఎల్, రిస్క్ నిబంధనలు అందరికీ సమానంగా ఉండాలి. అన్ని బ్యాంకుల్లో ఒక వ్యక్తికి ఒకే బీఎస్‌బీడీ అకౌంట్ ఉండాలి. ఒక వ్యక్తి రెగ్యులర్ సేవింగ్స్ అకౌంట్, బీఎస్‌బీడీ అకౌంట్ తీసుకోవడానికి లేదు. నిబంధనలు అమలు చేసేందుకు బ్యాంకులు కస్టమర్ల అనుమతి తీసుకోవాలి. ప్రతి నెలా 7, 14, 21 సహా నెలాఖరున అంటే వారానికోసారి కచ్చితంగా ఖాతాదారుల లావాదేవీల వివరాలను క్రెడిట్ బ్యూరోలకు అందించాలి.

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి ఐపిఒ

# రూ.10 వేల కోట్ల సమీకరణ లక్ష్యం

**ముంబయి, డిసెంబరు 6:** ఐసిఐసిఐబ్యాంకు అనుబంధ సంస్థ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎఎంసి తొలి ఐపిఒకు వస్తోంది. ఈనెల 12న ప్రారంభించి 16న ముగిస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 11న కొనుగోలు గవాక్షం తెరుస్తుంది. ఐపిఒలో భాగంగా ధరలు రూ.2061నుంచి రూ.2165గా నిర్ణయించారు. మార్కెట్ అంచనాలప్రకారం సుమారు రూ.10వేల కోట్లను కంపెనీ ఈ ఇష్యూద్వారా సమీకరిస్తోంది. రూ.1 లక్షకోట్ల మార్కెట్ విలువలతో ఐపిఒకు వస్తోంది. ఈనెల 19న కంపెనీ షేర్లు స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్ట్ కానున్నాయి. పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్‌ఫర్‌సేల్ ద్వారా జరుగుతుంది. ప్రమోటర్ అయినయుకెకు చెందిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్ 4.89 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒలోభాగంగా విక్రయిస్తుంది. తాజా షేర్లు జారీచేయక పోవడంవల్ల కంపెనీకి ఎలాంటి రాబడి ఉండదు. అసెట్‌మేనేజ్‌మెంట్ కంపెనీలో




ఐసిఐసిఐబ్యాంక్‌కు 51శాతం వాటా ఉంది. మిగిలిన 49 శాతం తన జాయింట్ వెంచర్ భాగస్వామి అయిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్‌వద్ద ఉంది. ఎఎంసిలో ప్రుడెన్షియల్‌కార్పొరేషన్ తన వాటాలను తగ్గించుకోబోతోందని మెజార్టీ వాటాను దక్కించుకోనున్నట్లు ఐసిఐసిఐ ఈ ఏడాది ప్రకటించిందికూడా. హెచ్‌డిఎఫ్‌సిఎఎంసి, యుటిఐ ఎఎంసి, ఆదిత్యబిర్లాసన్‌లైఫ్ ఎఎంసి, శ్రీరామ్ ఎఎంసి, నిప్పన్‌లైఫ్ ఇండియా ఏఎఎంసిలు ఇప్పటికే ఎక్స్ఛేంజిల్లో లిస్టయ్యాయి. ఇపుడు ఐసిఐసిఐ ఎఎంసి రూపంలో అతిపెదనద సంస్థ లిస్టింగ్‌కు వస్తోంది. ఇప్పటికే గ్రూపుసంస్థలన్నీ స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్ట్ అయ్యాయి. ఇపుడు ఎఎంసి కంపెనీ గ్రూప్‌లోని ఐదో సంస్థగా నిలిచింది.

q Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14